RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :135 || హైదరాబాద్ || సోమవారం,జూన్ 23, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రముఖ ఆంకాలజిస్ట్ పద్మశ్రీ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు విద్య, వైద్య రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ కృషిని అభినందించిన డా., నోరి దత్తాత్రేయుడు. రాష్ట్రంలో క్యాన్సర్ కేర్ సిస్టం అభివృద్ధికి ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎంకు తెలిపిన నోరి దత్తాత్రేయుడు.

# నాన్ టాక్స్ రెవెన్యూపై దృష్టి సారించండి

- సచివాలయంలో ఇన్ ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ సమావేశం
- సబ్ కమిటీ ఛైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ : నాన్ టాక్స్ రెవెన్యూ రాబడులను పెంచడంపై అధికారులు సీరియస్ గా దృష్టి సారించాలని ఇన్ ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటెల్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన అసెట్స్ సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమవేశం నిర్వహించారు. నాన్ టాక్స్ రెవెన్యూ తో పాటుగా కేంద్ర నిధులను కూడా సాధించుకోవలని చెప్పారు. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా 33,600 కోట్ల రూపాయల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయని ఆయన చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ కానుక, మహాలక్ష్మి, ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇండ్లు సహా పలు కొత్త పథకాలను ప్రజలకు ఇస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. బడ్జెట్ నిధులు కొన్ని శాఖలు అధికంగా, మరికొన్ని శాఖలకు అతి తక్కువగా అందుతున్నాయి. బడ్జెట్ ని అన్ని శాఖల, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచాలి. డిపార్ట్మెంట్ల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటిని ఒకే స్థాయిలోకి తీసుకురావాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులను అన్ని శాఖలు, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచబడాలి. అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పెండింగ్ లో ఉన్న మేజర్ ప్రాజెక్టులను ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాల ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్రం అవసరాలను, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులను ఖర్చు చేయాలి. డిపార్ట్స్ ఖర్చులను కూడా రేషనలైజేషన్ చేసుకుని ప్రయారిటీల అధారంగా ముందుకు వెళ్లాలి. రెవెన్యూ తీసుకువచ్చే శాకలు, డిపార్ట్ మెంట్లపై సీరియస్ గా దృష్టి సారించాలి. అవసరాల మేరకు ఖర్చును చేయాలని సూచించాను. స్టేట్ రియలిస్టిక్ గా, లాజికల్ గా ఖర్చులను చేయాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. రెవెన్యూను పెంచడం, నాన్ టాక్స్ రెవెన్యూపై అధికారులంతా సీరియస్ గా దృష్టి సారించాలన్నారు. పబ్లిక్ ఇంట్రస్ట్, అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజా ప్రభుత్వం ఆలోచనల మేరకు అందరూ పని చేయాలని అన్నారు. రేషనలైజేషన్ మేరకు పనులను పూర్తి చేయాలి. స్పిల్ ఓవర్ వర్క్స్ కూడా ప్రయారిటీల మేరకు పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖలు సమానంగా అభివృద్ధి చెందితేనే.. రాష్ట్రం సంపూర్ణ స్థాయిలో ముందకు



వెళుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాక రాబోయే పది రోజుల్లో రేషనలైజేషన్ పూర్తి చేసి సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు.

ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

# తెలంగాణ జాగృతిలో 'యూనిటీ ఆటో యూనియన్ విలీనం'

- ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఆటోలకు ప్రభుత్వమే థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ చెల్లించాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : తెలంగాణ జాగృతిలో 'యూనిటీ' తెలంగాణ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విలీనమయ్యింది. ఆదివారం బంజారాహిల్స్ లోని నివాసంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమక్షంలో జాగృతిలో చేరారు. యూనిటీ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ సలీం, ప్రధాన కార్యదర్శి సయీద్ రహ్మత్ అలీ హష్మీ సహా యూనియన్ నాయకులందరూ తెలంగాణ జాగృతిలో చేరారు. హైదరాబాద్ లోనే అతిపెద్ద ఆటో యూనియన్ తెలంగాణ జాగృతిలో విలీనం కావడం సంతోషకరమని.. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కవిత అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్టుగా ఆటోడ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఆటోలకు థర్డ్ పాటీ ఇన్సూరెన్స్ చెల్లించడానికి ఒక్కో డ్రైవర్ పై రూ.8 వేల ఆర్థిక భారం పడుతోందని, దానిని రద్దు చేసి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ మొత్తం చెల్లించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త మోటర్ వెహికిల్ యాక్ట్ వల్ల ఆటోడ్రైవర్లపై భారం పడకుండా చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. మహిళలకు



ఉచిత బస్సు కారణంగా ఉపాధి కోల్పోతున్న ఆటోడ్రైవర్లకు ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలన్నారు. యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ను రూ.10 లక్షలకు పెంచాలని, ఈఎస్ఐ హాస్పిటళ్లలో ఆటోడ్రైవర్లకు వైద్య సేవలు అందించాలని కోరారు. ట్యాక్సీ ప్లేట్ వెహికిల్స్ ను మాత్రమే ఓలా, ఉబర్, ర్యాపిడో ద్వారా అనుమతించాలని సూచించారు. ఆటోడ్రైవర్లందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు సహా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. కార్మిక విభాగం నాయకుడు రూప్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ నాయకులు అమ్జద్, అస్లాం, అజీం, బాబు, ఖాలిద్, నవీన్, శివ, బషీర్, అజీం, భగవాన్, మహబూబ్, రవి, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.జాగృతి విద్యార్థి విభాగంలో ఎన్ఎస్ యూఐ నాయకుల చేరికతెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ లో కూకట్ పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాలకు చెందిన ఎన్ఎస్ యూఐ నాయకులు సహా పలువురు విద్యార్థులు చేరారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వారికి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు ఎమ్మెల్సీ కవితకు ఖడ్గం బహూకరించారు. కార్యక్రమంలో రాముయాదవ్, అభి గౌడ్, అఖిల్ స్వామి, అనికేత్ సాయి, అనిల్, చెన్న కేశవ, సాయి, సాయి కుమార్ నాయి, లడ్డు, లక్కీ రుద్ర, మహేశ్, మణికంఠ, నాగబాబు, ప్రణయ్, ప్రశాంత్, రుద్ర అభి, షేక్ ఆరిఫ్, సుదీప్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కుంటుపడిన పారిశుద్ధ్యం

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు మాజీ మంత్రి హరీష్ రావు లేఖ**

హైదరాబాద్ : గ్రామాల సమగ్ర అభివృద్ధిలో భాగంగా 2019లో శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం 9,350 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించింది. ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం వారు ఎంతో శ్రమించారు. గ్రామ పంచాయతీలకు సకాలంలో నిధులు మంజూరు చేయడం, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారుల కృషి వల్ల తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారాయి. నిధులు విడుదల లేకపోవడంతో గ్రామ పంచాయతీల అభివృద్ధి ఎక్కడిక్కడే నిలిచిపోయింది. పారిశుద్ధ్యం పడకేసింది. వీధి దీపాల నిర్వహణ లేక పల్లెలు అంధకారంలో ఉంటున్నాయి. చివరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేక, ఆర్టీఏ టాక్స్ కట్టలేక అధికారులకు తాళాలు అప్పగిస్తున్న దుస్థితి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినప్పటికీ, పంచాయతీ అధికారులు అప్పులు తెచ్చి మరీ నిర్వహణ కొనసాగించే ప్రయత్నం చేసారు. ఒకవైపు రోజురోజుకీ అప్పులు పెరగటం, మరోవైపు ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడం వల్ల పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం మరింత పెరిగింది. దీంతో వారు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తే నిధులు విడుదల మరింత కష్టతరం అవుతుందని బాధపడుతున్నారు. ఇదే విధంగా మాజీ సర్పంచులు సైతం చేసిన పనులకు బిల్లులు రాక తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కాబట్టి ఈ కింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.

1, గ్రామ పంచాయతీలకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలి.

2, చేసిన పనులకు గాను మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి. 3, "అభయహస్తం" మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించాలి. 4, వానాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో స్పెషల్ డ్రైవులు నిర్వహించి, పారిశుద్ధ్యం పెంపొందించాలి.

5, గత మూడు నెలలుగా పారిశుధ్య కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే వారికి వేతనాలు చెల్లించాలి.

6, గతేడాది నవంబర్ లో నిర్వహించిన ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇప్పటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయం. వెంటనే వారి వేతనాలు విడుదల చేయాలి.



## సంపాదకీయం

### ఆటిజంపై జన్యువుల ప్రభావం

ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది మెదడు అభివృద్ధిలో తేడాల వల్ల కలిగే ఒక రుగ్మత. దీనిని సాధారణంగా మందబుద్ధి అని అంటారు. ఈ రుగ్మత ఉన్న వ్యక్తులు తోటివారితో కలసిమెలసి ఉండకుండా ఒంటరిగా ఉంటుంటారు. తల్లి కడుపులో బిడ్డ ఉన్నప్పటి దశలోనే ఈ ఆటిజం లక్షణాలు సంక్రమిస్తుంటాయి. శిశువు మెదడులో నాడీ కణాల ఉత్పత్తి, వీటి మధ్య సమాచార ప్రసారంలో లోపాలు ఆటిజంకు కారణమవుతున్నాయి. ఆటిజం బారిన పడినవారు సామాజిక సంబంధాలు, ప్రవర్తన, కమ్యూనికేషన్‌లో సమస్యలను ఎదుర్కొంటుంటారు. సామాజిక సూచనలను అర్థం చేసుకోలేరు. ఒకే పనిని పదేపదే చేయడం, కొన్ని వస్తువుల పైనే ఎక్కువ ఆసక్తి చూపడం, కదలికల్లో ఇబ్బంది ఇవన్నీ ఆటిజం లక్షణాలు. శబ్దాలు, వెలుతురు, తాకిడికి భరించలేని సున్నితత్వం. మాట్లాడడం, నడవడం లేదా ఇతర ముఖ్యమైన నైపుణ్యాలు నేర్చుకోవడంలో ఆలస్యం చేస్తుంటారు. ఇటీవల పరిశోధనలో జన్యుపరమైన అంశాలు, పర్యావరణ అంశాలు సంయుక్తంగా ఆటిజంపై ప్రభావం (%×ఎజుఝఘ్ూబ్అంఎ%) చూపిస్తుంటాయని వెల్లడైంది. ఈ లక్షణాలకు మూలకారణమైన జన్యువులు ఏమిటో తెలుసుకోడానికి పరిశోధనలు చేపట్టగా వాయు కాలుష్యం వంటి పర్యావరణ అంశాలు, తల్లి ఆరోగ్యం ఇవన్నీ జన్యువులతో అనుసంధానమవుతాయని తేలింది. ఆటిస్టిక్ లక్షణాలున్న వారికి, ఆ లక్షణాలు లేనివారికి మెదడు అభివృద్ధిలో తేడాలు కనిపిస్తున్నట్టు పరిశోధకులు తెలుసుకున్నారు. కొన్ని అధ్యయనాలు ఆటిజం బాధితుల్లో మెదడు విపరీతంగా పెరగడం, కార్టికల్ వ్యత్యాసాలను కనుగొన్నాయి. కార్టికల్ వ్యత్యాసాలు అంటే పట్టకట్టు వ్యత్యాసాలు లేదా వల్కల వ్యత్యాసాలు అని చెప్పవచ్చు. ఇది మెదడు బయటిపొర (కార్టెక్స్)లోని నిర్మాణంలో లేదా మందంలో ఉండే తేడాలను సూచిస్తుంది. ఈ వ్యత్యాసాలు, ప్రవర్తన, అభిజ్ఞ సామర్థ్యాలలో తేడాలకు దారితీస్తుంది. కొత్త జన్యువులు, జన్యువుల్లో భేదాలు, అరుదైన ఉత్పరివర్తనాలు, సాధారణ మార్పులు ఆటిజం లక్షణాలతో అనుసంధానమవుతాయని పరిశోధకులు గుర్తించారు. అలాగే నిర్దిష్టమైన ప్రొటీన్లు ఆటిజంతో కలిసి మెదడులోని ఇతర మాలిక్యూల్స్‌తో అనుసంధానమవుతాయని తెలుసుకున్నారు. ఉదాహరణకు జన్యుమార్పు వల్ల సంక్రమించే మైయోటోనిక్ డిస్ట్రోఫీ (డిఎం1)కూడా మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపించి ఆటిజం వంటి లక్షణాలకు దారితీస్తుంది. మయోటోనిక్ డిస్ట్రోఫీ అంటే వారసత్వంగా వచ్చే రుగ్మత. ఇది కండరాల క్షీణత, బలహీనతకు కారణమవుతుంది. దీనినే కండరాల క్షీణత వ్యాధి అని అంటారు. ఆటిజంపై వాయు కాలుష్యం వంటి పర్యావరణ ప్రభావాలపై, గర్భస్రావ సమయంలో తల్లి ఆరోగ్యం ప్రభావంపై కూడా పరిశోధనలు జరిగాయి. దీనివల్ల ఆటిజం రిస్కు ఎక్కువవుతుందని తేలింది. గర్భిణిపై అత్యధిక స్థాయిల వాయు కాలుష్యం ప్రభావం చూపిస్తుందని తేలింది. ముఖ్యంగా మూడో నెల గర్భిణిపై వాయుకాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంటే పుట్టిన బిడ్డకు ఆ తరువాత ఆటిజం లక్షణాలు బయటపడతాయని పరిశోధకులు చెబుతున్నారు. ఆటిజం ఉన్న వ్యక్తుల్లో మెదడు అభివృద్ధిలో కార్టికల్ దళసరి, విపరీతంగా పెరగడం, మెదడు నెట్‌వర్క్‌లో తేడాలు కనిపించాయి. ఆటిజం లేని వారితో పోలిస్తే ఆటిజం ఉన్న బాలికల్లో మూడేళ్ల వయసులో మెదడులోని కార్టెక్స్ చాలా దళసరిగా ఉండడం కనిపించింది. ఆటిజం ఉన్న మహిళల్లో వారి బాల్యంలోనే కార్టికల్ సన్నబడడం వేగంగా ఉంటోందని పరిశోధకులు గుర్తించారు. శస్త్ర చికిత్సల అవసరం లేకుండా మెదడును చైతన్యపర్చడం, ప్రెజర్ చాంబర్ థెరపీ అంటే హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ (శుద్ధియైన ఆక్సిజన్‌ను ఒత్తిడిగదిలో పీలుస్తుండడంతో రక్తంలో ఆక్సిజన్ శాతాన్ని పెంపొందించడం) వంటి నూతన చికిత్సలను, ఆవిష్కరణ పద్ధతులను పరిశోధకులు ఇప్పుడు ముందుకు తెస్తున్నారు. బిడ్డ దశలోనే ఆటిజం లక్షణాలను కనుగొనడానికి ఎం చాట్ ఆర్/ఎఫ్ వంటి సమర్థవంతమైన స్క్రీనింగ్ పరికరాలను అధ్యయనంలో ప్రవేశపెట్టారు. ఆటిజం పెరగడానికి జన్యువులు, పర్యావరణ అంశాల మధ్య సమస్యలతో కూడిన పరస్పర చర్యలు ముడిపడి ఉన్నాయని పరిశోధన వెల్లడించింది. ఆటిజం పూర్తిగా నయమయ్యేది కాకపోయినా, తగిన సమయంలో చికిత్స అందిస్తే ఆటిజం పిల్లలు మామూలుగా ఎదిగే అవకాశం కలుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 42 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం సంక్రమిస్తోందని సర్వేలు చెబుతుండగా మన దేశంలో ప్రతి 68 మంది పిల్లల్లో ఒకరు దీని బారినపడుతున్నారని ఇండియన్ జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్ పత్రికలో అధ్యయనం వెలువడింది. ఆటిజం ఎందుకు వస్తుందో ఏయే అంశాలు దోహదం చేస్తున్నాయో ప్రపంచ వ్యాప్తంగా అధ్యయనాలు సాగుతున్నాయి. పుట్టిన తర్వాత రెండేళ్ల వయసులో పాత నాడీ కణాలకు బదులుగా కొత్త కణాలు వచ్చి చేరేటప్పుడు క్రమపద్ధతి లేకపోవడం కూడా కారణం కావచ్చునని భావిస్తున్నారు. అయితే ఆటిజంలో జన్యు, పర్యావరణ అంశాల ప్రభావమే ఎక్కువ అని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. 700 కంటే ఎక్కువ జన్యువులు ఆటిజంతో సంబంధం కలిగి ఉన్నాయి. క్రోమోజోమల్ మైక్రోఅరే, తర్వాతి తరం సీక్వెన్సింగ్ వంటి జన్యు పరీక్షలను ఉపయోగించి జన్యుపరమైన కారణాలను నిర్ధారించవచ్చు. ఇది ప్రారంభ చికిత్సలోనే వ్యాధి భవిష్యత్‌ను అంచనా వేయడంలో సాయపడుతుంది. ఆటిజం జన్యుపరమైన కారణాలను నిర్ధారించడానికి ప్రస్తుతం ఎన్నో పరీక్షలు అందుబాటులో ఉన్నాయి.

అబ్బాయిలకి ఫ్రెగైల్ అండ్ టెస్టింగ్ సిఫార్సు చేస్తుంటారు. కొంతమంది అమ్మాయిల్లో ఎంఇసిపి2 జన్యువుల్లో మార్పులను ఆ జన్యు పరీక్ష గుర్తించ గలుగుతుంది. ఆటిజంకు కారణమయ్యే జన్యువులను తొలగించడం, నకిలీలను గుర్తించడం వంటి చర్యలను క్రొమోజోమల్ మైక్రోఅరే పరీక్షలు చేపడతాయి. పసిపిల్లల్లో ఆటిజంను ముందుగా గుర్తించడానికి ఎంచాట్, త్రివేండ్రం ఆటిజం బిహేవియరల్ చెక్‌లిస్ట్ (టిఎబిసి), సోషల్ కమ్యూనికేషన్ క్వశ్చనేర్ వంటి స్క్రీనింగ్ సాధనాలను వాడవచ్చు. డిఎస్‌ఎం 5 వంటి మార్గదర్శకాలు, ఆటిజం డయాగ్నోస్టిక్ అబ్జర్వేషన్ షెడ్యూల్, ఇండియన్ స్కేల్ ఫర్ ది అసెస్‌మెంట్ ఆఫ్ ఆటిజం వంటి సాధనాలు ఆటిజం సమస్యను గుర్తించడానికి ఉపయోగపడతాయి.

# వితంతువుల పట్ల వివక్ష తగునా ?



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

అత్యాధునిక ఏఐ యుగంలో కూడా వితంతువుల పట్ల అమానవీయ వివక్ష కొనసాగుతోంది. వితంతువులు కూడా సాధారణ మానవులే అని, విధి విధించిన శాపంగా వారు తమ భర్తను కోల్పోయి, దుఃఖసాగరం మునిగినప్పటికీ, వారు చేసిన తప్పు ఏమీ లేదని తెలిసినా, ఈ పౌర సమాజం వితంతువును రెండవ శ్రేణి మహిళగా చూడడం, అడుగడుగునా ఆమెను అవమానపరచడం చూస్తున్నాం, నిశ్శబ్దంగా మన పని మనం చేస్తూ పోతున్నాం. మన ఇంట్లో వితంతువు ఉన్నట్లయితే, దురదృష్టవశాత్తు మన అమ్మే అయినా, మనం తనకు తగు ప్రాధాన్యం ఇవ్వకుండా, సంఘ బహిష్కరణ చేసినట్లుగా, పలు శుభకార్యాల్లో తెర వెనుక ఉండమని అవమానపరుస్తూ, నిత్యం తమను సాంప్రదాయాలు లేదా మూఢ విశ్వాసాల పేరున వెధిస్తూనే ఉన్నాం. తన అర్థ భాగమైన జీవిత భాగస్వామిని కోల్పోయి అనంత దుఃఖంలో ఉన్న మహిళను మన ఆచార సాంప్రదాయాలు మరింత వేధించడం, అమానవీయంగా చూడడం జరుగుతుంది. వితంతువుల పట్ల ప్రపంచ స్థాయిలో వివక్ష : ప్రపంచవ్యాప్తంగా దాదాపు 285 మిలియన్ల వితంతువులు ఉండగా అందులో 1.36 మిలియన్ల బాల్య వితంతువులు ఉన్నారు. నాడు సతీసహగమనం ఓ భయంకర దురాచారం. వైధవ్యం పొందిన దురదృష్టవంతుల్లో అధిక శాతం పేదలు ఉన్నట్లు అంచనా. అధిక సంఖ్యలో వితంతువులు ఆర్థిక సమస్యలు, సామాజిన నిరాదరణలు, అర్థరహిత వివక్షలు, విద్యకు దూరం చేయడం, ఆస్తి హక్కును కల్పించకపోవడం, ఆరోగ్య భద్రత లేకపోవడం, భూమిలో హక్కును లాగేసుకోవడం, శుభకార్యాల్లో నిషేధించడం, తెల్ల చీరలు మాత్రమే కట్టమని నిబంధనలు పెట్టడం, బొట్టు కాటును లాక్కోవడం, చేతి గాజులను నిషేధించడం, దుర్వినియోగాలు ఎదుర్కోవడం, అనువంశిక హక్కులను కల్పించకపోవడం, ఎవరినీ దీవించే హక్కును హరించివేయడం లాంటి అమానవీయ దురాచారాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. భారతంలో వితంతువుల పట్ల తీవ్ర వివక్ష: నాడు చిన్నతనంలోనే పెళ్ళి పీలెక్కించి, ముక్కుపచ్చలారని వయసులోనే వితంతువులుగా మిగిలిన కథల వెతలు ఎన్నో. మూఢాచార విషవలయంలో చిక్కి విలవిల్లాడుతున్న వితంతువులది ఒడువని దుఃఖం, తీరని వైధవ్య భారం. భారత్‌లో అత్యధికంగా పాండిచ్చేరీ, పశ్చిమ బెంగాల్, ఏపీ రాష్ట్రాల్లో ఉండగా అత్యల్పంగా నాగాలాండ్, సిక్కింలలో ఉన్నారు. భారత వితంతువుల పట్ల సాంఘీక, ఆర్థిక, మానసిక వివక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. వితంతువుల పట్ల కొన్ని కఠిన నియమనిబంధనలు విధిస్తూ, వితంతువుల జీవితాల్లో కారు చీకట్లు కమ్మడం జరుగుతోంది. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడానికే కాకుండా పునర్వివాహం చేసుకోవడానికి సమాజం ఒప్పుకోవడం లేదు. వితంతువులు అపవిత్రులు, పౌర సమాజంలో అవమానాలు ఎదుర్కోవడం, దురదృష్టవంతులని ముద్ర వేసింది. వారసత్వ హక్కులను కాలరాస్తూ, తెర వెనుక నిలబడమని శాసిస్తున్నది నేటి అమానవీయ ఆధునిక సమాజం. బొట్టును చెరిపేయడం, తాళిని తెంపేయడం, తాళి మట్టెలను త్యాగం చేయడం, సిగలో పూదండలను నిషేధించడం, నలుగురితో తిరగకుండా నిర్భంధించడం, అందంగా కనబడాన్ని ఓర్వకపోవడం, పసుపును నిషేధించడం, కొత్త దుస్తులు ధరించనివ్వకపోవడం, పండుగలకు దూరంగా పెట్టడం, ఆహార ఆంక్షలు విధించడం, చీదరించుకోవడం, వేట్టిచాకిరీ చేయించుకోవడం, కొన్ని వేళల్లో కోశాలను తొలగించడం, చీకటి గదిలో మగ్గిపోమ్మనడం, చేతి గాజుల్ని పగులగొట్టడం, దీవెనలు ఇవ్వవద్దంటూ శాసించడం లాంటి పలు అశాస్త్రీయ కట్టుబాట్లు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. రాజారామ్ మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం వారసులం కాలేమా ! వితంతువులకు తమ పిల్లల్ని పెంచే గురుతర బాధ్యతలు ఉంటాయని, కుటుంబానికి పెద్దగా నిలబడి తన సత్తాను చాటుకోవాలని ప్రోత్సహించడం మన కనీస కర్తవ్యం. సామాజిక అవగాహన, ఆర్థిక స్వావలంభన, సామాజిక మద్దత్తులను కల్పిస్తూ వితంతువులను దేశాభివృద్ధిలో భాగం చేద్దాం, ఆమె నుదుట ధైర్యమనే బొట్టుపెట్టి ముందుకు సాగే విధంగా చర్యలు తీసుకుందాం. మనందరం రాజారామ్ మోహన్‌రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కందుకూరి వీరేశలింగం పంతులు లాంటి వారసులమని రుజువు చేసుకోవడానికి వితంతువు పక్షపాతులుగా వారి జీవితాల్లో వెలుగుల్ని నింపుదాం, ఓ మహాద్భుత మహిళులుగా తీర్చిదిద్దుదాం. వైధవ్యం ఓ శాపమని, వితంతువుల జీవితాలు నరక ద్వారాలనే నాటి భావనలను చెరిపేసి, విధవలను కూడా సాటి మహిళలుగా చూసుకుందాం, వారి ముఖాల్లో చిరునవ్వుల సింధూరాన్ని అలంకరిద్దాం. వైవిధ్యం పొందిన మహిళకు మేమున్నామనే భరోసా కల్పించడం మన కర్తవ్యం. వితంతువులు ధైర్యాన్ని కూడగట్టుకొని చాదస్తపు దురాచారాలను దూగడపడుతూ, పురుషాధిక్య సమాజంపై ధిక్కార స్వరం వినిపించాలి, అవసరమైతే అపర భద్రకాళులు కావాలి.


# తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయుడు కొంపెల్ల జనార్ధనరావు

శ్రీ శ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) పేరు ఎరుగని తెలుగువాడు ఉండడంటే అతిశయోక్తి కాదు. పండితుల చర్చాగోష్టుల్లోనూ, ప్రాచీన గ్రంథాలలో, రాజ ఆస్థానాలలో, మాత్రమే ఆదరణకు నోచుకున్న తెలుగు సాహితీ గొప్పతనాన్ని, వైభవాన్ని సామాన్యుడి చెంతకు చేర్చిన ఘనత మహాకవి శ్రీ శ్రీదే.. తెలుగు సాహిత్యంలో సామాన్యుడి కష్టనష్టాల గురించీ, పేదసాదల జీవితాలని ప్రతిబింబించే కవిత్వాన్ని రాసిన మొదటి కవిగా ఆయన చిరస్మరణీయుడు. ఆయన రచనల్లో 1950 లో ప్రచురించ బడిన 'మహాప్రస్థానం' అనే కవితా సంపుటి తెలుగు సాహితీ అభిమానుల మనసుల్లోనే కాకుండా.. సామాన్య ప్రజల గుండెల్లో కూడా చిరస్థాయిగా నిలిచిపోతుంది. అయితే శ్రీశ్రీకి కొత్త మార్గ నిర్దేశనం చేసింది కొంపెల్ల జనార్ధనరావు అనే విషయం చాలా మందికి తెలియదు. ఒక గొప్పస్థాయి పత్రికగా స్వయంగా రూపుదిద్దిన 'ఉదయిని పత్రికలో మహాప్రస్థానగీతాలలోని మొదటిగేయం 'నేను సైతం' (జయభేరి) గీతంను అచ్చువేయడం విశేషం. 1928లో శ్రీశ్రీ రచించిన తొలి కావ్యం 'ప్రభవ' ను కొంపెల్ల సమీక్షిస్తూ తీవ్రంగా వ్యతిరేక విమర్శలు చేశారు. శ్రీశ్రీ ఇంకా సుదీర్ఘ సమాసాలు తగ్గించాలని, సంస్కృతం ఎక్కువైందని, అనుకరణ వద్దని' స్పష్టం చేశాడు కొంపెల్ల. అప్పటికి శ్రీశ్రీ... కృష్ణశాస్త్రి విశ్వనాథల ప్రభావంలో కొట్టుకు పోతున్న వేళలో శ్రీశ్రీలో...సొంతగొంతుక కావాలన్న స్పృహను పటిష్ఠ పరిచింది కొంపెల్ల సద్విమర్శనే. ఆ విమర్శల వల్లనే కలిసి వీరిద్దరు విడిపోని స్నేహితులు అయ్యారు. ఆప్త మిత్రులయ్యారు. అప్పటి నుంచి 1937లో కొంపెల్ల మరణించేవరకూ వారిద్దరి స్నేహం కొనసాగింది. భావ కవితను పల్లెత్తుమాటంటే భరించలేని రోజులలో శ్రీ శ్రీ 'సుప్తాస్థికలు' కవిత రాసారు. దాన్ని 'భారతి'కి పంపిస్తే అది తిరుగు టపాలో ఇంటికి చేరింది. పంపేసింది. కవితాధోరణిని మార్చడానికి తాను సిద్ధంగా ఉన్నా- కొత్త భావాన్ని స్వీకరించడానికి ఎవరూ సిద్ధంగా లేరని శ్రీశ్రీ గ్రహించారు. శ్రీశ్రీకి ఏదో తపన. నవీన రీతితో గీతిక రాయాలని... దానికి వేగాన్నిచ్చింది కొంపెల్ల సాహిత్యం: ఉత్తేజాన్నిచ్చింది ఉదయినిలో జయభేరి ప్రచురణం. కొత్త బాణీలు రాస్తే ఎవరూ అచ్చు వేయరన్న దిగులును శ్రీశ్రీకి పోగొట్టినవారు కొంపెల్ల. శ్రీశ్రీకి, కొంపెల్లకు ఏ రకమైన భావసారూప్యత లేకున్నా వారి మధ్య స్నేహం మాత్రం చాలా చక్కగా కలిసి పోవడం విశేషం. శ్రీశ్రీ మహా ప్రస్థానాన్ని అంకితమిస్తూ ఇతని గురించి కొంపెల్ల జనార్ధనరావు కోసం కవిత రాశారు. కొంపెల్ల జనార్ధనరావు (1907 – 1937) ప్రముఖ భావకవి, నాటక రచయిత. అతడు 1906 ఏప్రిల్ 15న తూర్పు గోదావరి జిల్లా, కపిలేశ్వరపురం మండలం, మోడేకుర్రులో జన్మించారు. సరికొత్త సాహిత్యం సృష్టించాలన్న ఆవేశం ఆయనది. పుటం పెట్టిన బంగారంలాంటి కవితను కాంక్షించే తత్త్వమది. ఇరవై ఏళ్లు నిండకుండానే యూరోపియన్ సాహిత్యాన్ని మధించిన మేధస్సు ఆయనది. నాటి మేటి సాహిత్య పత్రిక 'భారతి'లో రెండు పదుల వయసులోనే ఉపసంపాదకుడిగా చేరి, శ్రీశ్రీని కాబోయే మహాకవిగా గుర్తించ గలిగిన గొప్ప పరిశీలకులు. పదునైన విమర్శలు చేయడంలో ఆయనకు ఆయనే సాటి.

శ్రీశ్రీ, కొంపెల్ల మనసులు కలిసిన ఇద్దరూ కలిసి సాహిత్యమే సమస్తమూ అనుకొని తిండీ నిద్రా వదిలి ఎక్కడ వున్నారో ఎక్కడకు పోతున్నారో... తెలియని ఆవేశంతో మద్రాసంతా తిరిగేవారు. హైకోర్ట్ బీచ్, రామకృష్ణ లంచ్ హోం, అడయార్ కన్నెమురా లైబ్రరీ, పరశువాకం ఎగ్మూర్ వీధుల్లో సంచరించే వారు. విశాఖపట్నం లోని 'కవితా సమితి' ద్వారా పురిపండా అప్పలస్వామి సాహచర్యంతో మల్లంపల్లి సోమశేఖర శర్మ ప్రేరణతో భారతి పత్రికలో చేరాడు. భారతి, ఆంధ్రపత్రిక, సుభాషిణి మొదలైన పత్రికలలో దాదాపు 25 కవితా ఖండికలను భావ కవితారీతిలో ప్రచురించాడు. బసవరాజు అప్పారావు 'ఆంధ్ర కవిత్వ చరిత్ర కృష్ణశాస్త్రి 'ప్రవాసం, ఊర్వశి' తల్లావఝుల 'అవేదన' లాంటి గ్రంధాల్ని చీల్చి చెండాడే వాడు కొంపెల్ల. స్థానం నరసింహా రావంతటి గొప్ప నటుడి సత్యభామ నటన తేలిపోయిందని ధైర్యంగా ప్రకటించినవాడు కొంపెల్ల.

1934 డిసెంబరులో ఉదయిని అనే ద్వైమాసిక సాహిత్య పత్రికను వెలువరించడం ప్రారంభించాడు. ఇతడు 'తాన్ సేన్', 'తెలుగు' అనే నాటికలు రచించాడు. ఒక గొప్పస్థాయి పత్రికగా 'ఉదయిని' ఉదయించింది. 1934 డిసెంబర్ తొలి సంచిక కొంగొత్త 'కిరణాలు' ప్రసరించింది.' నేను సైతం ప్రపంచాగ్నికి' అంటూ విప్లవాత్మక పంథాలో రాసిన శ్రీశ్రీ కవితను ముద్రించాడు. ఇది నిజంగా శ్రీశ్రీకి కొండంత అండగా నిలిచి, ధైర్యాన్నిచ్చిన నేపథ్యం. ఉదయిని అనే సాహితీ పత్రికకు సంపాదకత్వం వహించిన కొంపెల్ల... దేవులపల్లి కృష్ణశాస్త్రి, రాయప్రోలు సుబ్బారావు, నోరి నరసింహశాస్త్రి, దామెర రాజగోపాలరావు, ముద్దుకృష్ణ, చింతా దీక్షితులు, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, చలం, నేలటూరి వెంకట రమణయ్య, శ్రీరంగం శ్రీనివాసరావు, కొండేపూడి సుబ్బారావు, అడివి బాపిరాజు, తెలికిచెర్ల కృష్ణమూర్తి, కవికొండల వెంకటరావు, కొమఱ్ఱాజు వినాయకరావు, కందుకూరి రామభద్రరావు, దువ్వూరి రామిరెడ్డి, శ్రీపాద గోపాల కృష్ణమూర్తి, పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వెంకటేశ్వరరావు, కొడాలి ఆంజనేయులు, కరుణకుమార, వెంపటి నాగభూషణం, పుట్టపర్తి శ్రీనివాసాచార్యులు, ఆచంట జానకీరాం, కొంపెల్ల జనార్ధనరావు మొదలైనవారి రచనలను ప్రచురించారు. ఉదయిని సాహిత్య పత్రికను ఆయన ద్వై మాసిక పత్రికగా ఆరు సంచికల కన్నా వెలువరించ లేకపోయారు. సాహిత్యానికి ప్రజాభిమానం సంపాదించాలన్న గొప్ప ఆశయంతో అహర్నిశలు పనిచేసి పత్రికను కొనమని వాడవాడలా బిచ్చమెత్తారు. ముద్రణ ఖర్చులు కొంపెల్ల ఇవ్వలేక పోవడంతో ముద్రాపకుడు ఉదయిని ఏడో సంచికను చిత్తు కాగితాలుగా అమ్మేశారు.

ఈ అఘాతం తట్టుకోలేక, అనారోగ్యం తీవ్రమై క్షయ వ్యాధితో దుర్భర దారిద్ర్యంలో దీనస్థితిలో ఆయన జూన్ 23, 1937 సంవత్సరంలో క్షయ వ్యాధితో




కొంపెల్ల మరణించారు. ఈ 'మహా ప్రస్థానం' పుస్తకంలోని చాలా కవితలను శ్రీ శ్రీ 1930–40 మధ్య కాలంలో వ్రాసి, మహాప్రస్థానాన్ని శ్రీ శ్రీ ఆయన మిత్రుడు శ్రీ కొంపెల్ల జనార్ధనరావు గారికి అంకితం చేసారు. ఆ అంకిత వాక్యాలు కూడా కవితా రూపంలోనే స్వయంగా శ్రీ శ్రీ నే వ్రాశారు.

తలవంచుకు వెళ్ళిపోయావా, నేస్తం! సెలవంటూ ఈ లోకాన్ని వదిలి... తలపోసిన వేవీ కొనసాగక పోగా, పరివేదన బరువు బరువు కాగా, అటు చూస్తే, ఇటు చూస్తే ఎవరూ చిరునవ్వు, చేయూతా ఇవ్వక... మురికితనం కరుకుతనం నీ సుకుమారపు హృదయానికి గాయం చేస్తే... అటు పోతే, ఇటు పోతే అంతా అనాదరణతో, అలక్ష్యంతో చూసి, ఒక్కణ్ణి చేసి వేధించారని, బాధించారని వెక్కి వెక్కి ఏడుస్తూ వెళ్ళిపోయావా, నేస్తం! దొంగ లంజకొడుకు లసలే మెసలే ఈ ధూర్తలోకంలో నిలబడ జాలక తలవంచుకునే వెళ్ళిపోయావా, నేస్తం! చిరునవులనే పరిషేచన చేస్తూ... బరంపురంలో మనం ఇంకా నిన్న గాక మొన్న మాట్లాడుతున్నట్టే ఉంది! కాకినాడ నవ్య సాహిత్య పరిషత్తును కలకలలాడించిన నీ నవ్వు కనబడకుండా కరిగిపోయిందా ఇంతట్లోనే! విశాఖ పట్టణం వీధుల్లో మనం "ఉదయిని" సంచికలు పట్టుకు తిరగడం...ఎవరు దుఃఖించారులే నేస్తం! నువ్వు చనిపోతే, ఏదో నేనూ, ఆరుగురు స్నేహితులూ తప్ప... లేదు నేస్తం! లేదు... నీ ప్రాభవం మమ్మల్ని వదలలేదు.. నిరుత్సాహాన్ని జయించడం నీ వల్లనే నేర్చుకుంటున్నాము.. నీ సాహసం ఒక ఉదాహరణ.. నీ జీవితమే ఒరవడి.. నిన్న వదలిన పోరాటం నేడు అందుకొనక తప్పదు.. కావున ఈ నిరాశామయ లోకంలో కదనశంఖం పూరిస్తున్నాను.. ఇక్కడ నిలబడి నిన్ను ఇవాళ ఆవాహనం చేస్తున్నాను.. అందుకో ఈ చాచిన హస్తం.. ఆవేశించు నాలో.. ఇలా చూడు నీ కోసం.. ఇదే నా మహాప్రస్థానం..



రామ కిష్టయ్య సంగన భట్ల...

# తెలుగు భాషకు దివాకర్ల ఎనలేని సేవలు



అభినవ 'నన్నయ'లా భావించబడి, సంప్రదాయ సాహిత్యానికి అండగా నిలిచి, మహామహోపన్యాస కునిగా పేరొంది అధిక శిష్య సంపదను పొందిన సాహితీమూర్తి ఆచార్య దివాకర్ల వెంకటావధాని.

దివాకర్ల వేంకటావధాని (జూన్ 23, 1911 – అక్టోబరు 21, 1986) పరిశోధకుడు, విమర్శకుడు. దివాకర్ల వంశంలో పరీధావి నామ సంవత్సరం, ఆషాఢ పౌర్ణమి నాడు ఆకుతీగపాడు గ్రామంలో అమ్మమ్మ ఇంట్లో జన్మించారు. జన్మనక్షత్రం మూల. హరితస గోత్రుడు. వెలనాటి వైదిక బ్రాహ్మణుడు. కృష్ణ యజుర్వేద శాఖకు చెందినవాడు. ఇతని తండ్రి పేరు సుందర రామయ్య, తల్లి పేరు వేంకమ్మ. పశ్చిమ గోదావరి జిల్లా, ఉండి మండలం యండగండి ఇతని స్వగ్రామం. తిరుపతి వేంకట కవులలో ఒకరైన దివాకర్ల తిరుపతిశాస్త్రి ఆయన పినతండ్రి. దివాకర్ల వేంకటావధానికి ఒక తమ్ముడు, ముగ్గురు చెల్లెళ్లు. ఇతడే ఇంటికి పెద్దకొడుకు. బాల్యంలోనే ఇతని ప్రతిభాపాటవాలు వెలుగు చూశాయి. సహజ ధారణాశక్తితో చిన్నప్పుడే తిరుపతి వేంకటకవుల అవధాన పద్యాలను కంఠస్తం చేశారు. ఎనిమిదవ తరగతి చదివే సమయంలోనే ఆయన పద్యాలు భారతి మాసపత్రికలో ప్రచురితమయ్యాయి. ఇంట్లోనే తన తండ్రి వద్ద సంస్కృతం నేర్చుకున్నారు. రఘువంశం, ఆంధ్రనామ సంగ్రహం చదువుకున్నారు. తన గ్రామం యండగండిలో ఏడవ తరగతి వరకు చదివారు. ఆ తర్వాత ఉండిలో సంస్కృతం ప్రథమ భాషగా, తెలుగు ద్వితీయ భాషగా ఉన్నతపాఠశాల విద్య చదివారు. అనంతరం 1930–31లో బందరు హిందూ కళాశాలలో ఇంటరు చదివారు. ఆ సమయంలో విశ్వనాథ సత్యనారాయణ ఇంట్లో వుంటూ పేదరికం కారణంగా వారాలు చేసి చదువు కున్నారు. విశ్వనాథకు ప్రియశిష్యుడిగా వుండి అతడి ఏకవీర నవలను చెబుతుండగా దివాకర్ల వేంకటావధాని వ్రాసేవారు. విశ్వనాథ, కొడాలి వెంకట సుబ్బారావుల ప్రోద్బలంతో విశాఖ పట్టణం వెళ్లి ఆంధ్ర విశ్వ విద్యాలయంలో బి.ఏ. (ఆనర్సు) చేరారు. అక్కడ పింగళి లక్ష్మీకాంతం, మల్లాది సూర్యనారాయణ శాస్త్రి, గంటి జోగి సోమయాజి ఆయనకు గురువులు. పాటిబండ మాధవశర్మ ఇతని సహాధ్యాయి. బి.ఏ. తరువాత ధర్మవరం రామకృష్ణమా చార్యులు గురించి విమర్శావ్యాసం వ్రాసి ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి మొట్ట మొదటి ఎం.ఏ (ఆనర్సు) పట్టాను పొందారు. తెన్నేటి విశ్వనాథం దగ్గర ఆంగ్లభాషా పరిజ్ఞానం సంపాదించారు. 1942 ప్రాంతాలలో వేదాధ్యయనం మొదలు పెట్టి, మహావ్రత చయనులు వద్ద నమక చమకాలను, దశశాంతులు మొదలైన వాటిని వల్లెవేశారు. 1957లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఖండవల్లి లక్ష్మీరంజనం పర్యవేక్షణలో ఆంధ్ర వాఙ్మయారంభ దశ – నన్నయ భారతము అనే విషయంపై పరిశోధన చేసి పి.హెచ్.డి పట్టాను సాధించారు.

1934లో అప్పటి ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉపకులపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ దివాకర్ల ను విశాఖపట్టణం లోని మిసెస్ ఏ.వి.ఎన్.కళాశాలలో తెలుగు పండితుడిగా నియమించారు. తరువాత పదోన్నతి పొంది అదే కళాశాలలో ఉపన్యాసకులుగా పనిచేశారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం బోర్డ్ ఆఫ్ స్టడీస్‌కు అధ్యక్షుడిగా నియమింప బడ్డారు. 1951లో హైదరాబాదులోని ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆంధ్రోపన్యాసకులుగా చేరారు. 1957లో రీడర్‌గా, 1964లో ప్రొఫెసర్‌గా, తెలుగు శాఖాధ్యక్షుడిగా పదోన్నతి పొందారు. 1974–1975ల మధ్య కాలంలో ఎమినెంట్ ప్రొఫెసర్‌గా, 1975 నుండి 1978 వరకు యు.జి.సి.ప్రొఫెసరుగా పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఇతడి పర్యవేక్షణలో 15మంది పి.హెచ్.డి, ఒకరు ఎం.ఫిల్ పట్టాలను పొందారు. ఇతని శిష్యగణంలో ఎం.కులశేఖరరావు, ఇరివెంటి కృష్ణమూర్తి, పి.యశోదారెడ్డి, సి.నారాయణరెడ్డి, ముద్దసాని రామిరెడ్డి మొదలైన వారు ఉన్నారు. దివాకర్ల నలభైకి మించి గ్రంథాలను రచించారు. వాటిలో పద్యకృతులు, వచన రచనలు, విమర్శలు, వ్యాఖ్యానాలు, అనువాదాలు, టీకాతాత్పర్యాలు ఉన్నాయి. ఖండవల్లి లక్ష్మీరంజనంతో కలిసి ఆంధ్ర మహాభారత సంశోధిత ముద్రణకు విపులమైన పీఠిక వ్రాశారు. తెలంగాణలోని మారుమూల గ్రామాలకు పిలవగానే వెళ్లి ఉపన్యాసాల ద్వారా అక్కడి ప్రజలకు తెలుగు భాషాసాహిత్య చైతన్యాన్ని కలిగించారు. అనేక కవిపండితుల గ్రంథాలకు చక్కని పీఠికలను, సమగ్ర సమీక్షలను అందించి వారిని ప్రోత్సహించారు. ఆయనకు అనేక సాహిత్య సంస్థలతో సంబంధం ఉండేది. వాటిలో ఆంధ్ర సారస్వత పరిషత్తు, యువభారతి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ, సంస్కృత భాషా ప్రచార సమితి, ఆర్ష విజ్ఞాన సమితి, సురభారతి, కళాస్రవంతి అనేవి కొన్ని. ఆయన ఉపన్యాసాలకు జనం వేలకొలది వచ్చేవారు. వసుచరితము గురించి ఇతడు ఉపన్యసిస్తుంటే శ్రోతలు వర్షంలో గొడుగులు పట్టుకుని నిలబడి ఉపన్యాసం విన్నారంటే ఇతని ఉపన్యాస కళ ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చు.

దివాకర్ల సుమారు 15 అవధానములు చేశారు. విద్యార్థిగా ఉన్నపుడు బందరు హిందూ కళాశాలలో మొదటి అవధానం చేశారు. తరువాత ఉండి, మొదటి ప్రపంచ తెలుగు మహా సభలలో (హైదరాబాదు), ఆకాశ వాణిలో, విద్యుత్‌సౌధ (హైదరాబాదు) లో, కాకినాడ తదితర ప్రాంతాలలో అవధానాలు నిర్వహించారు.

కళాప్రపూర్ణ –1977లో విద్యాసనాథ, కవిభూషణ బిరుదములను పొందారు. దివాకర్ల 1986లో భారతీయ విద్యాభవన్ ముంబై వారి చండీ యాగానికి వెళ్ళిన సందర్భంలో. అక్కడ జైన్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించు కున్నారు. ఆ సందర్భంలో ఆయనకు అధిక రక్తస్రావము జరిగి 1986, అక్టోబరు 21 తేదీన మరణించారు.

# రైతులకు కౌలు రైతులకు కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ సొమ్ము మొత్తాన్ని చెల్లించాలి.

**బిఆర్ఎస్ పంట పంటకు మధ్య రైతుబంధు. కాంగ్రెస్ ఓట్ల ఓట్లకు మధ్య రైతు భరోసా.**
**కాంగ్రెస్ 6 గ్యారంటీలు 420 హామీలు ఎక్కడ పోయాయి.**
**ప్రజలు రైతులు కూలీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడికక్కడ నిలదీయాలి.**
**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య.**



ఖానాపురం జూన్ 22 (వృదయం ప్రతినిధి):కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటివరకు రైతులకు బాకీ పడ్డ రైతు భరోసా, కౌలు రైతులకు ఇస్తానన్న భరోసా, కూలీలకు ఇస్తానన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సొమ్మును మొత్తంను వెంటనే చెల్లించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలతో ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలు 420 హామీలు ఎక్కడ పోయాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ఓట్ల కోసం మరల కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలాడుతున్నారని తెలుపుతూ, గత బిఆర్ఎస్ పార్టీ హయంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆధ్వర్యంలో రైతులకు పంట పంటకు మధ్య నాట్ల నాట్లకు మధ్య పెట్టుబడి సహాయం కింద రైతుబంధు సొమ్ము రైతులకు అందేదని తెలుపుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ఓట్ల ఓట్లకు మధ్య రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల పేరు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలాడుతుందని ప్రజలు రైతులు యువకులు నిరుద్యోగులు గ్రహించాలని తెలుపుతూ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటి కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా గుణపాఠం నేర్పాలన్నారు. అలాగే రెండు లక్షలలోపు ఉన్న రైతుల రుణాలను మాఫీ చేస్తామని నేటి వరకు 40 శాతం కూడా రైతులకు మాఫీ పూర్తిస్థాయిలో వర్తించలేదని తెలుపుతూ,సన్న వడ్లకు కింటాకు 500 రూపాయల బోనస్ రైతులకు చెల్లిస్తానని నేటి వరకు బోనస్ బోగస్ గానె మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ మెంబర్లు ఆబోతు అశోక్ యాదవ్, భూషబోయిన రాజు, క్లస్టర్ ఇన్చార్జిలు ఎస్.కె మౌలానా, గుగులోతు బాలునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకూబ్ పాషా నాయకులు పసునూరి నరసయ్య, భూక్య వెంకన్న, జైపాల్ రెడ్డి, ల్యాధినేని ఎల్లయ్య, పసునూరి వెంకటేశ్వర్లు, సుదగాని మురళి, కర్రి కృష్ణారెడ్డి, షేక్ జానీ షరీఫ్, చెదుపాక యాకయ్య, పోతురాజు కరుణాకర్, పసునూరి రాములు, ఇమామ్ సాబ్, ఎస్కే ఆసిఫ్, కుందనపెల్లి ప్రసాద్, తాల్లపెల్లి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

జయశంకర్ భూపాలపల్లి జూన్ 22(వృదయం ప్రతినిధి) ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలుపరచాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు డిమాండ్ చేశారు ఆదివారం మహదేవపూర్ ప్రెస్ క్లబ్ ఆవరణలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు నేడు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ 2023 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలలో మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం తో పాటు ప్రతి ఉద్యమకారునికి 25వేల రూపాయల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు ప్రభుత్వం తరపున కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని అన్నారు ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ను కేటాయించాలని అన్నారు ఉద్యమకారులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ఆరోగ్యశ్రీ కార్డు సౌకర్యం కల్పించాలని తెలిపారు సంక్షేమ పథకాలలో 20% కోటాను కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం అనేక హామీలను నెరవేరుస్తూ ప్రజా



పాలన కొనసాగిస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఇచ్చిన హామీలను అమలుపరచాలని కోరారు ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు అయుబుద్దీన్, కలికోట దేవేందర్, ఆన్కారి ప్రభాకర్, జాడి గట్టయ్య, పోత రమేష్, రామన్ రావు, ఇర్షాద్ భాయ్, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# వడ్లకొండలో మాదిగ కుల పెద్దలు మహిళలు యువకులతో సమావేశం

**జులై 07 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించాలి**
**ఎముఖ్య అతిథి – వరంగల్ జిల్లా ఇన్చార్జి,వంగూరి ఆనంద రావు మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు.**



పర్వతగిరి,జూన్ 22 ( వృదయం ప్రతినిధి) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో వడ్లకొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు పర్వతగిరి మండల ఇన్చార్జి గోలి సుధాకర్ మాదిగ అధ్యక్షతన వల్లపుదాసు చిన్న రంగయ్య మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. సమన్వయం చేశారు.ముఖ్య అతిథి – వరంగల్ జిల్లా ఇన్చార్జి,వంగూరి ఆనంద రావు మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు మాట్లాడుతూ...ఎస్ సి. రిజర్వేషన్ల వర్గీకరణ ఆవశ్యకతను విజయం తీరును దండరో ఉద్యమం సమాజానికి అందించిన సేవలను వివరించి మాదిగలకు ఆత్మగౌరవ ప్రతీక అయిన ఎమ్మార్పీఎస్ జెండాను జులై 07న 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామంలో ఘనంగా వేడుకను నిర్వహించి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.అనంతరం వడ్లకొండ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. వడ్లకొండ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ.గౌరవ అధ్యక్షులు :– వల్లందాసు. చిన్న రంగయ్య అధ్యక్షులు :– నరకుడు విజయ్ ఉపాధ్యక్షులు:– వళ్ళం దాసు రాజేంద్ర ప్రసాద్, నాగరాజు అధికార ప్రతినిధి:– పెద్ద రంగయ్య మాజీ ఎంపీపీ,ప్రధాన కార్యదర్శి:– కందిక సుధాకర్ , నరకుడు సందీప్కోశాధికారి :– వంగాల చింటు,నరకుడు అమర్స హాయ కార్యదర్శి :– దేక్క శ్రీనివాస్,మహిళాఅధ్యక్షులు :–వల్లందాసు.కట్టమళ్ళు,కార్యదర్శి గడ్డం లలిత చిందు,లక్ష్మి యాకలక్ష్మి,సలహాదారులు :వల్లందాస్ రంగయ్య మాజీఎంపీపీ నరుకుడు రవీందర్,ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎమ్మార్పీ ఎస్ పర్వతగిరి మండల అధ్యక్షులు బర్ల యాకయ్య మాదిగ, నరసయ్య నరుకుడు పెద్ద రంగయ్య,యాకయ్య, సాయిలు, నాగరాజు,భాస్కర్, కుమారస్వామి,వెంకన్న, కొమురయ్య,సంపత్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లోబిఆర్ఎస్

**–పార్టీ విజయానికి కృషి చేయాలి..**
**–బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి...**



రాయపర్తి జూన్ 22 (వృదయం ప్రతినిధి ): మండలం ఊకల్ గ్రామంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకొరకుసన్నాహకసమావేశంఏర్పాటుచేసినబీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ఐక్యమత్యంతో అందరూ కలిసి గ్రామానికి చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఇంటింటికి తెలియజేస్తూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాయపర్తి ట్యాక్స్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, గ్రామ పార్టీ ఇంచార్జి ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, ఐత రామ్ చందర్, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, గారే నరేష్,స్థానిక నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం





కోరుట్ల జూన్ 22 (వృదయం ప్రతినిధి) కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నూతన ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అధ్యక్షతన మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ ల నేతృత్వంల సమీక్ష సమావేశం నిర్వహించారు ఇట్టి సమీక్ష సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు యూరియా కొరత ఉందని రైతులకు ఇబ్బంది ఏర్పడుతుందని తగినంత యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు మన ఊరు మన బడి కార్యక్రమంలో మొదలు పెట్టినటువంటి పాఠశాల పనులను వెంటనే పూర్తి అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు కొన్ని రోజుల క్రితం కోరుట్ల పట్టణంలో గణపతి విగ్రహాల తయారీ కేంద్రం వద్ద విద్యుత్ షాక్ తో మరణించిన అల్వాల వినోద్ భార్య శైలజ కి ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరారు మెట్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థలో ఉందని రానున్న వర్షాకాలంలో తీవ్ర వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని జిల్లా ఇన్చార్జ్ మంత్రికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వివరించారు మంత్రి వెంటనే కలెక్టర్ కి తెలియజేస్తూ మెట్పల్లి పాఠశాలలో ఉన్న విద్యార్థులను వేరే ఏదైనా భవనంలోకి మార్చాలని కలెక్టర్ ని ఆదేశించారు మెట్ పల్లి లో మొదలు పెట్టినటువంటి ఉర్దూ మీడియం హై స్కూల్ అసంపూర్తిగా ఉన్నందువల్ల దానికి కావలసినటువంటి తగు నిధులు మంజూరు చేసి వెంటనే ఆ భవనం పూర్తయ్యేలా చూడాలని కోరారు మెట్ పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల్లో అదనపు తరగతి గదులు టాయిలెట్స్ నిర్మాణం చేయించాలని కోరారు ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు కలెక్టర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు.

**–టెస్కేబ్ బ్యాంక్ నిర్వహించిన వేడుకల్లో జెండా ఊపి వాక్ థాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన.**
**–టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు.**
**–సహకారం సమగ్ర గ్రామాభివృద్ధికి పునాది.**
**–సహకార భావనతోనే సమాజ అభివృద్ధి సాధ్యం.**
**–సహకార సంస్థల మధ్య సహకారం అనే నినాదంతో వేడుకలు.**
**–ఉత్సాహంగా పాల్గొన్న టీజీ క్యాబ్ ఉద్యోగస్తులు.**





హైదరాబాద్,జూన్ 22 ( వృదయం ప్రతినిది ): అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జెండా ఊపి వాక్ థాన్ కార్యక్రమాన్ని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ మార్నింగ్ రవీందర్ రావు మాట్లాడుతూ. అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025, ఈవేడుకలను జరుపుకుంటున్నాం ,సహకార సంస్థల పాత్రను వాటి ప్రయోజనాలను సామాజిక ప్రభావాన్ని విశ్వవ్యాప్తంగా తెలియజేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం ,2012 లో మొదటి అంతర్జాతీయ సహకార సంవత్సరం నిర్వహించడం జరిగింది. 13 సంవత్సరాల తర్వాత ఈ వేడుకలు నిర్వహించుకోవడం జరుగుతుంది . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్రం మొత్తం ఈ వేడుకలను నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. నాబార్డ్ మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతినిధులు ఈ అంతర్జాతీయ సహకార వేడుకల్లో పాల్గొంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. జిల్లా సహకార బ్యాంకులో (డీసీసీబీ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు(పాక్స్) రుణ, సరఫరా,మార్కెటింగ్, డైరీ, హౌసింగ్ వంటి అనేక రంగాల్లో సహకార సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయి. తెలంగాణలో మహిళా సహకార సంఘాలు స్వయం సహాయక సమూహాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయి. యువతకు సహకార రంగాల్లో శిక్షణ ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి రైతుబంధు రైతు బీమా వంటి పథకాలు సహకార సంస్థల సహకారంతో సమర్థవంతంగా అమలవుతున్నాయి. అందుకే సహకార భావనతోనే సమాజ అభివృద్ధి సాధ్యం అనే నినాదంతో సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలపాలని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ డైరెక్టర్ మోహనయ్య, టీజీ క్యాబ్ ఎండీ వై కృష్ణా రావు , నాబార్డ్ సిజిఎం ఉదయ్ భాస్కర్ , సిజిఎం జ్యోతి ,బ్యాంకు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్రం భీం విగ్రహం ఏర్పాటుకు విరాళం అందించిన ఎమ్మెల్యే బొజ్జు

ఖానాపూర్, జూన్ 22(వృదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల ఎదురుగా త్వరలో ఏర్పాటు చేయనున్న ఆదివాసీల ఆరాధ్య దైవం కుమ్రం భీం విగ్రహం ఏర్పాటుకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విరాళం అందించారు. ఆదివారం రోజున ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సార్మేడీలు, నిర్వహణ కమిటీ సభ్యులకు, తనవంతు సహాయంగా ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందించారు. విగ్రహం ఏర్పాటు చేసే ఆవరణలో పూల మొక్కలు ఏర్పాటు చేసి సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సార్మేడిలు మెస్రం వెంకటరావు (కేస్లాపూర్), మెస్రం దుర్గు(గిన్నెర),



దేవుషావ్ నర్సాపూర్ (బి),నిర్వహణ కమిటీ అధ్యక్షుడు మెస్రం దేవురావు, కార్యదర్శి కోట్నక్ బారికరావు,సభ్యులు మెస్రం ఆనంద్ రావు, కాత్లే ప్రభాతరావు,కోట్నాక్ కోసేరావు, తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

మెట్ పల్లి జూన్ 22 (వృదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ 11వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయడం జరిగింది అందులో భాగంగా ఆదివారం స్థానిక 11వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారాలు కోల రజిత మోర్తాడ్ లక్ష్మి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇంటి నిర్మాణానికి భూమి



పూజ చేసిన 11వ వార్డుకు చెందిన కమిటీ సభ్యులు కొమిరెడ్డి లింగారెడ్డి ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి లింగారెడ్డి తో పాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడెం హైమ ఏషాల శేఖర్ మున్సిపల్ వార్డు ఆఫీసర్ ప్రేమలత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కూర రజిత మోర్తాడ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# వీకెండ్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు అందజేత



కాసిపేట జూన్ 22 (వృదయం విలేకరి) మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రికెట్ గ్రౌండ్ లో వీకెండ్ టోర్నమెంట్ నిర్వహించగా గెలుపొందిన జట్టు లకు బహుమతులు అందజేయడం జరిగిందని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు

# రచ్చబండ కార్యక్రమం...



కోరుట్ల జూన్ 22 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల అమృత్ కల్ దివస్ సుపరిపాలనలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ కో కన్వీనర్ సుదవేణి మహేష్ సీనియర్ నాయకులు ఇందూరి సత్యం లు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ చేసిన సంక్షేమ పథకాలు రైతుల కోసం ప్రత్యేక సబ్సిడీల వివరాలు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జాతీయ పసుపు బోర్డు నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉండడం నిజామాబాద్ పార్లమెంట్ కు ఎంతో గర్వకారణమని కొనియాడారు ఈకార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్ పట్టణ కన్వీనర్ గిన్నెల శ్రీకాంత్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఉరుమళ్ళ చరణ్ కార్యదర్శి చేట్పల్లి ఓంప్రకాష్ దుర్గా ప్రసాద్ చింతకింది గోపాల్ మామిడి మల్లారెడ్డి కచ్చు రమేష్ జాగిలం శంకర్ సంపత్ మల్లేశం ఉమ్మడి శేఖర్ జాగిలం శేఖర్ శనిగరపు గంగాధర్ ఏల్ల రాజేష్ అరికంటి నర్సయ్య గోపిడి రాజేశ్వర్ రెడ్డి కచ్చు చిన్నమల్లయ్య కచ్చు లింగం రాస సంతోష్ వేముల నరేష్ శ్రీరాముల రాజేందర్ దేశవేణి శ్రీనివాస్ తీగల నర్సారెడ్డి ఎల్లాల రాజారెడ్డి బద్ధి నరేందర్ రైతులు బిజెపి వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వికసిత్ భారత్ లక్ష్యం దిశలో మోదీ సర్కార్...

**11 ఏండ్ల మోదీ పాలనే నిదర్శనం...**
**రచ్చ బండ లో బిజెపి నేతలు..**



జగిత్యాల జూన్ 22 (వుదయం ప్రతినిధి) ప్రపంచ దేశాల సరసన భారత్ వెలిగిపోవడం వెనుక 11 ఏండ్ల మోదీ సర్కార్ చేపట్టిన వికసిత్ భారత్ లక్ష్యం దిశలో భాగమేనని బిజెపి రాష్ట్ర నాయకులు మంచే రాజేష్ అన్నారు ఆదివారం బుగ్గారం మండలంలోని వెల్గొండ గ్రామ శక్తి కేంద్రంగా ఆ మండల బిజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ రచ్చ బండ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు

ఈ సందర్బంగా రాష్ట్ర నాయకులు మంచే రాజేష్ మాట్లాడుతూవికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన దేశ ప్రజలందరికీ అమృత కాలం లాంటిదని మంచే రాజేష్ పేర్కొన్నారు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దశ దిశకు మార్చిందని భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని సేవ సుపరిపాలన పేదల సంక్షేమమే లక్ష్యంగా వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందన్నారు 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వంలో చేసిన వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి సంక్షేమం నుంచి సంరక్షణ ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వ లక్ష్యాలు దేశానికి ప్రపంచానికి చూపించారన్నారు అనంతరం బుగ్గారం మండల బిజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ మాట్లాడుతూ మరుగుదొడ్లు విషయంలో ఎన్ఆర్ఈజిఎస్ నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణంలో విద్యుత్ ఎల్ఈడిఐ మాక్స్ లైట్ లలో కిట్ల కానీ జన్ దన్ ఖాతాలలో ఆరోగ్యశ్రీలో అన్నదాతల సబ్సిడీ విషయంలో నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటేనే మన రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని మెడవేణి శ్రీధర్ గుర్తు చేశారు ఈ రచ్చబండ కార్యక్రమంలో బుగ్గారం మండల కార్యదర్శి పల్లికొండ అనిల్ బుగ్గారం మండల ఉపాధ్యక్షులు పెరిక తిరుపతి బూత్ అధ్యక్షులు దావన పేల్లి పోచరాజు రెంటం శ్రీనివాస్ నాన్నవేణి అంజన్న శనిగరపు గంగన్న గోవిందుల మల్లేష్ బొంగురాల బుచ్చన్న అక్కల శ్రీనివాస్ పోగుల నరేష్ దశర్తి నరేష్ అన్నారపు వెంకటేష్ అక్కల రాజన్న అప్పాల నరేష్ పుట్ట కొక్కుల రమేష్ అక్కల రాజకుమార్ పదాది కారులు బీజెపి కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీ గిరిజనులకు నిత్యవసన సరుకుల పంపిణీ



కాసిపేట, జూన్ 22 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని పాత తిరుమలాపూర్ ఆదివాసీ గిరిజన గ్రామంలో ఆదివాసీ కుటుంబ లకు భూపలపల్లి కి చెందిన గాజుల అర్చిత అనే యువతి జన్మదిన వేడుకల సంధర్భంగా నెలకు అవసరమయ్యే నిత్యవసర సరుకులను అందించారు. దీంతో పాటు ముత్యంపల్లిలో పలువురు వృద్ధులకు నిత్యవసర సరుకులు అందించారు.

మొత్తం 18 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకల కోసం వృధా ఖర్చు చేయకుండా అదే ఖర్చుతో తన వంతుగా పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో నిరుపేదలకు సహాయం అందించినట్లు ఆర్చిత తెలిపారు. ఆనంతరం ఆదివాసీలు అర్చిత కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు పెంద్రం హన్మంతు, గాజుల అరుణ్ కుమార్, పేరాల మహేశ్, గాజుల మహేశ్, పాముల దినేశ్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిందెలతో నిరసన వ్యక్తం చేసిన మహిళలు



కాసిపేట జూన్ 22 (వుదయం విలేకరి)

కాసిపేట మండలం లోని దేవాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ గ్రామపంచాయతీ నీళ్లు రాక గత 15 రోజులుగా మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ నీటి బిందెలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. దేవాపూర్ లోని దళిత వాడల్లో నీళ్లు రాక అవస్థలు పడుతున్నామని స్థానిక ఎమ్మెల్యే స్పందించి కాసిపేట మండలం లో నీరు వచ్చేలా చూడాలని స్థానిక మహిళలు కోరుతూ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రోడ్డుపైన బిందెలతో నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా మండల అధ్యక్షుడు. అటుకాపురం రమేష్. నీలాల జయ. నరసమ్మ. కత్తెరపాక పుష్పలత. స్వప్న.లావణ్య. రజిని. కుంద నాయక్. గోడిసెల నర్సమ్మ. జ్యోతి. రాజమ్మ. మోతే లక్ష్మి. మహిళలు పాల్గొన్నారు

# వందరోజుల ప్రణాళికలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ

**జగిత్యాల మున్సిపల్ ఉద్యోగులు**





జగిత్యాల జూన్ 21 (వుదయం ప్రతినిధి) సంపూర్ణ ఆరోగ్య రక్షణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ను జరుపుకొంటుండగా జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో సంపూర్ణ ఆరోగ్య రక్షణ చర్యలు చేపట్టారు జగిత్యాల మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన 100 రోజుల ప్రణాళిక లో 20 వ రోజు మెప్మా సిబ్బంది స్ట్రీట్ వండర్ ఫుడ్స్ ఫెస్టివల్ ను చేపట్టి పాత బస్టాండ్ లో నాణ్యమైన తినుబంధారాలను ప్రాచీన రుచులను ప్రజలకు పరిచయం చేస్తూ విక్రయిస్తూ నాసిరకానివి తింటే రోగాలపాలవుతారనే సందేశాన్ని ప్రజలకు చేరవేశారు పాత బస్టాండ్ లో మెప్మా ఆధ్వర్యంలో చేపట్టిన ఫుడ్ ఫెస్టివల్ చూపరులను ఆకట్టుకొంది ఇదిలావుంటే జగిత్యాల పట్టణ ప్రజలందరికి సుపరిచితమైన గంజ్ నాలా శుభ్రం చేయడం చూడని వారేందరో ఇలాంటి గంజ్ నాలాను వంద రోజుల ప్రణాళిక లో భాగంగా మున్సిపల్ శానీటేషన్ సిబ్బంది క్లిన్ చేస్తుండడం ఆ ప్రాంత ప్రజలకు ఎంతో సంతోషాన్ని పెంచింది ఓవైపు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కోరడం మరోవైపు మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫుడ్ ఫెస్టివల్ గంజ్ నాలా క్లినింగ్ మరోవైపు సంపూర్ణ ఆరోగ్యాన్ని కోరడమేనని స్థానికులు అంటున్నారు

# నీవు అభివృద్ధిని అడ్డుకున్నావు...



నారాయణపేట టౌన్ జూన్22(వుదయం ప్రతినిధి)నీవు అభివృద్ధిని అడ్డుకున్ననావు...పర్నికమ్మ అభివృద్ధి చేస్తున్నదిబిఎస్ ఆర్ రెడ్డికి మెదడు మోకాలి నుంచి అరికాలికి చేరింది.బిమాట తప్పిన మనిషికి మాట్లాడే అర్హత లేదుపదేళ్లు ఎమ్మెల్యే గా ఉండి నియోజకవర్గంలో ఎస్ ఆర్ రెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటే ఎమ్మెల్యే డాక్టర్ పర్ణికమ్మ 18 నెలల్లోనే ఊహిం చని అభివృద్ధి సాధించారని డిసిసి మాజీ అధ్యక్షుడు నియోజకవర్గ ఇంఛార్జి కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక సివిఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతు మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎస్ రెడ్డిపై తీవ్ర స్థాయిలోమండిపడ్డారు.ఆయన హయాంలో కేవలం జి ఓ లుమాత్రమే వచ్చాయని ఇప్పుడు నిధులు వచ్చాయని అన్నారు. పర్నికమ్మ ఎన్నికల్లో కేవలం.నీళ్ళు,విద్యా,వైద్యం మూడు అంశాలతోనే ఎన్నిక లకు పోయిందని ప్రజలు విశ్వసించి గెలిపించారని అదే విశ్వాసంతో ఎమ్మెల్యే నిధులు తెచ్చారని విద్యా వైద్యం అభి వృద్ధికి సాగునీటి సాధనకు కృషి చేస్తు కార్యరూపం తీసుకువచ్చారని అన్నారు. నాడు 69 జి ఓ ను వ్యతిరే కించిన ఎస్ ఆర్ రెడ్డి నియోజ కవర్గాన్ని ఎడారిగా మార్చార ని అన్నారు.కానీ ఎమ్మెల్యే 69 జి ఓ కు నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారం భం అయ్యాయని తెలిపా రు.నాడు 69 జి ఓను భూములు పోయాయని ఆందోళన చేసి ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారనీ అన్నారు.కృష్ణ నీటిని తీసుకు వచ్చి రైతుల కాళ్ళు కడుగు తానని లేకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించి ఏ మొఖం పెట్టుకుని ఎన్నికల్లో పోటీ చేశారని ప్రశ్నించా రు.మాట తప్పి పోటీ చేసిన ఎస్ ఆత్ రెడ్డి పోటీ చేసిన ప్రజలు మరవకుండా ఓడించి బుద్ది చెప్పారని అన్నారు. మాట తప్పిన మనిషికి మాట్లాడే అర్హత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా ఆస్పత్రి విషయమై మాట్లాడు తూ గత ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ కి ప్రతిపాదన లు పంపిన విషయం నిజమి నప్పటికి అనుమతు లు తీసు కువచ్చి సిబ్బందిని 9కోట్ల నిధులను తీసుకువచ్చింది ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించా రు.ప్రతిపాదన వేరు మంజూ రు వేరని అన్నారు.కాగా జిల్లా ఆస్పత్రి శిథిలం అయినందున ఎవరి ప్రాణాలు పోరాదని మెడికల్ కాలేజీ కి తరలిస్తూ జిల్లా కలెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా సమర్థిస్తు న్నామని అన్నారు.కానీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో 4,5 రోజుల్లో హెల్త్ సెంటర్ ఏర్పా టు చేసి ప్రజలకు వైద్యం అందించేందుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందనీతెలిపారు.అంతేకాకుండా జిల్లా ఆస్పత్రి స్థానం లో కొత్త ఆస్పత్రి భవనం నిర్మించి పూర్తి స్థాయిలో ప్రజలకు వైద్యం అందించేం దుకు చర్యలు తీసుకుంటా మని తెలిపారు.ఆస్పత్రి తరలింపు పట్ల కొన్ని రోజులు ఇబ్బందులు పడాల్సి వస్తు న్నదని అన్నారు.కానీ మాట లేని మనిషి సలహాలు సూచనలు తమకు అవసరం లేదని అన్నారు.ఆయనకు మెదడు మోకాలితో కూడా లేకుండా ఆరికాలికి చేరిందని విమర్శించారు. కాగా ఏ విద్యాసంస్థ తరలి పోలేదని అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కాలేజీ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభి స్తామన్నారు. ఆకలేజికి కేటాయించిన భూమిని అదే బి ఆర్ ఎస్ నాయకులే కబ్జా చేశారని అన్నారు. ఆస్థలాన్ని స్వాధీనం చేసుకుం టున్నామని అన్నారు. వారి పాలనలోనే కబ్జాలు ఇసుక, మట్టి దందా జరిగిందనీ అన్నారు.ఆస్పత్రి కోసం బిజెపి ఇచ్చిన బంద్ పిలుపు పై మాట్లాడుతు స్థానిక ఎన్ని కలు వస్తున్నాయి రాజకీయంగాలబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.ఈ సమావే శంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి,మాజీ చైర్మన్లు బండి వేణు గోపాల్,సరాఫ్ నాగ రాజు,పట్టణ అధ్యక్షుడు ఎం.డి.సలీం,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హరినారా యన భట్టాడ్,వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు...





కోరుట్ల జూన్ 22 (వుదయం ప్రతినిధి) వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో ఆదివార "డాన్ టు డస్క్" లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంచురి శ్రీనివాస్ గట్టు వాణిలు విచ్చేశారు

ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు సేవా కార్యక్రమాలలో భాగంగా చెప్పులు కుట్టే వారికి గొడుగు వితరణ వృద్ధులకు ఆర్థిక సహాయం గోశాలలో ఆవుల కొరకు గరుకు స్తంభం సమర్పణ గ్రామాలకు వెళ్లే వారి కొరకు జాతీయ రహదారి పక్కన వెల్కమ్ బోర్డు స్థాపన పొలం వద్ద రైతుకు శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో క్లబ్ ల పిఎస్టీ లు ఎల్లంకి కృష్ణ గ్యాద నాగరాజు వొజ్జెల వెంకటరమణ నీలి గాయత్రి ముత్యపు మంజుల గుడిసె శివజ్యోతి పడిగేల శ్రీనివాస్ చక్కరి వెంకటేశ్వర్లు కొత్త విద్యాసాగర్ ఆర్ సీ కొత్త సునీల్ జెడ్ సీ శ్రీపతి వాణి రావికంటి పవన్ మానుక ప్రసాద్ మంచాల పద్మ మోటూరి అర్పణ మంచాల రాధ సభ్యులు పాల్గొన్నారు

# నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



పరకాల జూన్ 22 ( వుదయం ప్రతినిధి ): సంగెం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అప్పే నాగార్జున శర్మ తండ్రి సంగమేశ్వర స్వామి ఆలయ అర్చకులు అప్పే నాగేశ్వర ప్రసాద్ శర్మ నిన్న అకాల మరణం చెందడం జరిగింది.విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలో అకాల మరణం చెందిన మేదరి స్వాగత్(సన్నీ) పార్థీవ దేహాన్ని సందర్శించి ఎమ్మెల్యే నివాళు లు అర్పించారు. మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.మృతుల కుటుంబాలను ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమం

మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యం: ఎస్సై పరమేష్



మేళ్లచెరువు /హుజూర్నగర్ జూన్ 22 (వుదయం ప్రతినిధి):మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమైనదని మేల్లచెరువు ఎస్ఐ పరమేష్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ అధ్వర్యంలో మండల పరిధిలోని వేపులమాదారం గ్రామంలో డ్రగ్స్ నివారణ పై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత చాలావరకు గంజాయి, మాదకద్రవ్యాల బారినపడి మత్తుకు బానిసలవుతున్నారని అన్నారు. సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంతో ప్రభుత్వ ఉత్తర్వులు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలకు ప్రభావితమైన యువత వారి బంగారు భవిష్యత్తును నాశన చేసుకుంటున్నారు, యువత ను డ్రగ్స్ బారిన పడకుండా మనం కాపాడుకోవాలని కోరారు. యువకులు ఎవరైనా అలవాటు పడితే దీనిపై సమాచారం ఇవ్వాలని అన్నారు. యువత మాధకద్రవ్యాల బారిన పడకుండా ఉండేలా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల వినియోగం కారణంగా కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు మహాదేవపూర్ మండలంలో శ్రీనుబాబు పర్యటన



జయశంకర్ భూపాలపల్లి జూన్ 22(వుదయం ప్రతినిధి) నేడు మహాదేవపూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు పర్యటిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, యువజన కాంగ్రెస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు పర్శనేని నాగేష్ యాదవ్,లు ఆదివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు నేడు (సోమవారం) మధ్యానం 03:00 గంటలకు,తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరులు, ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దుద్దిళ్ళ శ్రీనుబాబు మహాదేవపూర్ మండలంలో మొట్టమొదటిసారి పర్యటిస్తున్న సందర్భంగా బొమ్మాపూర్ %శ% రోడ్ వద్ద ను%శీ%డీ శ్రీనుబాబు ను ఘన స్వాగతం పలికి అక్కడి నుండి మహాదేవపూర్ చౌకీదార్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమాన్ని మహాదేవపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు బైకులతో పాల్గొని ర్యాలీ ఈ కార్యక్రమంని విజవంతం చేయాలనీ కోరారు.

## చిన్నారులను పుష్ప అక్షింతలతో ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు.



ఖానాపురం జూన్ 22 వుదయం (ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు నేలమారి నాగరాజువిజయ దంపతుల కుమార్తెల వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమనికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్యలు హాజరై చిన్నారులు నేలమర్రి లక్ష్మీవైష్ణవి, తేజస్వినిలపై పుష్ప అక్షంతలు వేసి నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ నెంబర్లు ఆబోతు అశోక్ యాదవ్, బత్తిని భాగ్యమ్మనర్సయ్య, నాయకులు ఎన్.కె మౌలానా, కోడి సోమలింగం, నారగోని రమేష్, సుదగాని మురళి, సింగు సుధాకర్, ఏనుగుతల వెంకట్ నారాయణ, మల్యాల మధుకర్ రావు, జెరిపోతుల వెంకటేశ్వర్లు, పసునూరి వెంకన్న, పట్టపురపు రాజ్ కుమార్, సోమారపు రవి, భాష్కాల సంపత్, గారే రామకృష్ణ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## కొండేటి త్రివేణి, జాగీల్ల నర్సమ్మ మృదేహాలకి నివాళులు అర్పించిన ఎర్రబెల్లి దయాకర్ రావు.

-నర్సమ్మ సమాజ సేవలని కొనియాడిన మాజీ మంత్రి.
-పిన్నవయసులో త్రివేణి ప్రాణం కోల్పోవడం భాధాకరం.
-తెలంగాణ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



వర్ధన్నపేట,జూన్ 22 ( వృదయం ప్రతినిధి) : వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కొండేటి త్రివేణి,జగిల్ల నర్సమ్మ గత కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, త్రివేణి శనివారం, నర్సమ్మ ఆదివారం రోజు తెల్లవారు జామున మరణించగా విషయం తెలుసుకున్న తెలంగాణ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతదేహాలని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా దయాకర్ రావు మాట్లాడుతూ, నేను ఈ వర్ధన్నపేట నియోజకవర్గంకి పలుమార్లు శాసనసభ్యులుగా పనిచేసిన నాటి నుండి పార్టీ కార్యక్రమాలలో కార్యకర్తగా చురుకుగా పనిచేసేదని,నర్సమ్మ సమాజ సేవకురాలిగా ప్రతి ఒక్కరి ని ఆత్మీయంగా పలుకరిస్తూ, కలగొలుపు కలిగిన మనస్తత్వం కల వ్యక్తని కొనియాడారు. ఇంతటి మంచి మనసున్న వ్యక్తిని కోల్పోయిన కుటుంబానికి తన ప్రగాఢ శానుభూతి తెలుపుతున్నానని అన్నారు.కొండేటి త్రివేణి ఉన్నత విద్యనభ్యశించి భావిభవిష్యత్ ని అనుభవించకుండా అనతి కాలంలోనే ప్రాణాలని కోల్పోవడం కుటుంబ సభ్యులకి తీరని లోటని,వారి ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. దయాకర్ రావు వెంట బి ఆర్ యస్ మండల అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు గోధుమల మాదుసూదన్,పట్టణ యస్ సి సెల్ అధ్యక్షులు ఐత ఎల్లయ్య, 10డివిజన్ అధ్యక్షులు కొండేటి సుధాకర్,జిల్లా నాయకులు సిలివేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రజా సేవకుడు అవార్డు స్వీకరించిన ఓఎస్ డీ పాకా రమేష్




హైదరాబాద్ ,జూన్ 22 (వుదయం ప్రతినిధి): ఐకాన్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్స్2025 హైదరాబాదులోని మాదాపూర్ లో ఉన్న దాస్పల్ల హొటల్లో తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సారధి జి వెన్నెల గద్దర్ చేతుల మీదుగా తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ పి రామకృష్ణ గౌడ్ చేతుల మీదుగా తెలంగాణ హెల్త్ మినిస్టర్ ఓఎస్టి పాక రమేష్ ఉత్తమ ప్రజా అధికారి అవార్డును స్వీకరించారు. తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయంలో ఓ ఎస్ డీగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పాకా రమేష్ కి "ఉత్తమ ప్రజా సేవకుడు" అవార్డు వరించింది. తన వృత్తిని దైవంగా భావిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్న రమేష్ సేవలను వక్తలు కొనియాడారు. రమేష్ ను కలవడానికి వచ్చే ప్రతి వ్యక్తిని దేవుడే పంపించారని భావిస్తూ, వారి సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషి, పట్టుదల, సహకారం అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన అందుకున్న "బెస్ట్ హ్యూమనిటేరియన్ పబ్లిక్ సర్వెంట్" అవార్డు నిజమైన సేవ భావనతో, మరింత మందికి ఉపయోగపడే అవకాశాలను దేవుడు రమేష్ కి కల్పించాలని వారు ఆకాక్షించారు. సేవా దృక్పథం ఆయన ఉద్యోగంలో సామాజిక బాధ్యతను ప్రోత్సహిస్తోంది. అధికార నిబద్ధతతో పాటు మానవీయ విలువలకు ప్రాధాన్యతనిచ్చే ఆయన విధానం ప్రజాసేవలో స్ఫూర్తిదాయకం."ఈ పురస్కారం ఆయన ప్రజా ప్రయోజనానికి ఆయన అంకిత భావ సేవలకు గౌరవం దక్కిందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు తెలంగాణ రెవెన్యూ ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు రమేష్ ను అభినందించారు.

## ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ను కలిసిన మంత్రి అడ్లూరి



ధర్మపురి జూన్ 22(వుదయం విలేకరి): రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ఢిల్లీలో ఏఐసిసిఅధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి వెంకటే శ్వర స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.ఖర్గే మంత్రి అడ్లూరికి శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనివాస్ రెడ్డి




రాయపర్తి జూన్ 22 (వుదయంప్రతినిధి):మండలం మైలారం గ్రామంలోమాజీ వార్డ్ నెంబర్ పరుపాటి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్బంగా వారిని పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, ఐత రామ్ చందరు, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, లక్ష్మన్, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



వెల్దండ జూన్ 22 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామం గొల్లోని పల్లి కి చెందిన దుబ్బ రాములు అనారోగ్యంతో మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ మృతుని కుటుంబాని పరామర్శించి 4, 000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు కుటుంబానికి అన్నివేళలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపిటిసి మట్ట బాలకృష్ణ గౌడ్. మాజీ వార్డ్ మెంబర్ కొమ్మగొని వెంకటయ్య గౌడ్, కృష్ణయ్య. నాగయ్య గౌడు. గోరేటి దశరథం, జల్లెల శీను, దుబ్బ దేవయ్య, గెల్వెయ్య, మౌలాలు, హుస్సేన్, బాలురాజ్, అయ్యన్న దుబ్బ నడిపి జంగయ్య, దుబ్బ రాములమ్మ, తదితరులు ఉన్నారు

## రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు జమ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 22(వుదయం ప్రతినిధి) రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు జమ అవుతున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వీరు నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు రైతు భరోసా కింద ఆదివారం వరకు జిల్లాలో 132,52,49,227 రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద జిల్లాలోని 1,14,011 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 1,32,52,49,227 రూపాయలు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, సాగు అవసరాలకు ఈ నిధులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.

## వరంగల్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షురాలు లలితా యాదవ్ ను పరామర్శించిన.

-మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.



పర్వతగిరి జూన్ 22 ( వృదయం ప్రతినిధి ) : మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షురాలు లలితా యాదవ్ ఇటీవల మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని పైడిపల్లి లోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా,డివిజన్ అధ్యక్షులు రాజు, పిఏ సిఎస్ అధ్యక్షులు హరి కృష్ణ, హాసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజని కుమార్, తెలంగాణ ఉద్యమకారుడు. కందకట్ల. ఆరెపల్లి మోహన్, కుమార్ యాదవ్ మండల, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు విడుదల చేయాలి : టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి



మధిర జూన్ 22 (వుదయం ప్రతినిధి) ప్రతి సంవత్సరం బదిలీలు, పదోన్నతులు సకాలంలో నిర్వహిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలుపరచాలని, ఈ కుబేర్ పెండింగ్ బిల్లులను తక్షణమే జమ చేయాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు, మండల ప్రధాన కార్యదర్శి ఈ.వీరయ్య లు డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన ప్రాంతీయ కార్యాలయం మధిర నందు జరిగిన మండల ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వేసవి సెలవుల కాలంలో సామాజిక స్పృహతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ఉద్దేశంతో సంఘ కార్యకర్తలు, నాయకులు అనేక గ్రామాలలో విద్యా యాత్ర (ఎన్రోల్మెంట్ - జీపు జాతా)పేరుతో బడిబాట నిర్వహించటం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సంవత్సరం లక్ష మంది విద్యార్థులు అదనంగా చేరటం సంతోష దాయకమన్నారు.ప్రాంతీయకార్యాలయంమధిర నందు జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యారంగం బలోపేతం దిశగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయ సంకల్పించడం ఆనందకరం అన్నారు. సంఘ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ఈ విషయమై ఇచ్చిన ప్రాతినిధ్యాలను పరిగణలోకి తీసుకోవాలనికోరారు. ఈ కార్యక్రమంలో మధిర మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కాజా సునీత, కోశాధికారి బైర్ల చెన్నయ్య, మండల కార్యదర్శులు యం.డి రఫి, జీబిఎంఎస్ రాణి,డి,కవిత, మల్లా రాజు, షేక్ లాల్ అహ్మద్,వి కొండలరావు, కె.ఆదాము, ఎల్.నాగేశ్వరరావు, పి రాంబాబు, ఎన్ గోపీచంద్, చేదే రాణి, జి భూలక్ష్మి,ఎస్ కృష్ణ ఆంజనే యులు తదితరులున్నారు.

## మలుగుమాడు గ్రామంలో విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం



మధిర జూన్ 22 (వుదయం ప్రతినిధి) ఎర్రుపాలెం మండలం మలుగుమాడు గ్రామంలో ఆదివారం నాడు మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ అల్లు చిన్న పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మలుగుమాడు గ్రామ మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరం నందు ములుగుమాడు పరిసర గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు ప్రముఖ వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి సమస్య ఉన్న వాళ్లకు కొంతమంది రోగులకు ఉచితంగా మందులు అందించడంతోపాటు అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.చర్మ రోగులకు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ అనిత రాణి ద్వారా పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.డాక్టర్ కీర్తి ఆధ్వర్యంలో డెంటల్ సమస్య ఉన్నవారికి పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమం ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లు రాజశేఖర్ తండ్రి అయినా అల్లు పెద్ద పుల్లారావు జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి మండల ప్రముఖ నాయకులు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి తో పాటు వందలాది మంది ప్రజలు వచ్చి ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహించినందుకు గ్రామ పెద్దలు అయిన గంటా శ్రీనివాసరావు, వెల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి బాబురావు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో డాక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎలాంటి సేవలు అయినా పొందటానికి ఖమ్మం లోని గవర్నమెంట్ హాస్పటల్లో పేద ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామని పేద ప్రజలకు సేవ చేయడానికి ముందు ఉండే పని చేస్తామని అల్లు చిన్న పుల్లారావు,అల్లు రాజశేఖర్ తెలియజేయడం జరిగింది.

## ధర్మపురి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

-నూతన అధ్యక్షుడిగా మామిడాల. రవీందర్
-సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం
-సమస్యల పరిష్కారానికి కృషి



ధర్మపురి,జూన్22(వుదయం విలేకరి): ధర్మపురి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ మోర బద్రేశం, రీజియన్ చైర్పర్సన్ కామని. శ్రీనివాస్,డిస్టిక్ పిఆర్ఓ తన్నీరు రాజేందర్,జిఎల్టి డిస్టిక్ కోఆర్డినేటర్ ఇనుగుర్తి రమేష్, జోన్ చైర్పర్సన్ పిన్న శ్రీనివాస్ డిస్టిక్ క్యాబినెట్ మెంబెర్ జక్కు రవీందర్ అధ్యక్షతన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహిం చారు. అధ్యక్షుడిగా మామిడాల రవీందర్, సెక్రటరీగా సర్జారావు, క్యాషియర్ గా పప్పుల శ్రీనివాస్,నూతన కార్యవర్గం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మామిడాల. రవీందర్ మాట్లాడుతూ తమ పై నమ్మకం తో గురుతర బాధ్యత లు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.లయన్స్ క్లబ్ సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తుంది అని, క్లబ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,లయన్స్ క్లబ్ తరపున పల్లె నుండి పట్టణం వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.నూతన కార్యవర్గానికి సభ్యులందరూ అభినందనలు తెలిపారు.

## అమరజీవుల త్యాగాలు ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం

ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు ఉపేందర్ రెడ్డి



వరంగల్ జూన్ 22 (వుదయం ప్రతినిధి ): అమర జీవుల త్యాగాలు ఎంతో స్ఫూర్తిదాయకమని నమసమాజ స్థాపననే అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఎంసిపిఐ(యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎం సి పి ఐ (యు) డివిజన్ కమిటీ సభ్యుడు అమరజీవి కుక్కల యాకయ్య సంతాప సభ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అమరజీవి కుక్కల యాకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వల్లేపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టటం చనిపోవడం సహజమైనప్పటికీ కష్టజీవుల కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి నీతిగా నిజాయితీగా ఎర్ర జెండా పట్టుకుని కృషి చేసి కడవరకు జీవించిన అమరవీరులకు అమర జీవులకు చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ వర్గాల అనుకూల పాలకులు ప్రజల శ్రమను దోచుకోవడమే ఏకైక లక్ష్యంగా అందరికీ చెందాల్సిన సంపదను కొద్దిమందికి కట్టబెడుతూ ప్రజలపై భారాలు వేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని ఈ క్రమంలో శ్రమజీవులు ఎంత కష్టపడినా కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితిలో ఉన్నారని వారికి అండగా కమ్యూనిస్టు కార్యకర్తలు పోరాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న నాగెల్లి కొమురయ్య కుటుంబ బాబురావు వంగల రాగసుధ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా డివిజన్ కమిటీ సభ్యులు దామ సాంబయ్య మోటం సురేష్ బండారి మల్లేష్ మార్త నాగరాజు ఏఐసిటియు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మసూద్ డాక్టర్ కోటేశ్వర్ స్థానిక నాయకులు గడ్డం స్వరూప పుట్టపాక సునీత యాదగిరి స్వామి కసుబాల సతీష్ అచల నీల చంద్రకళ దేవమ్మ తదితరులతో పాటు అమరజీవి క యాకయ్య కుటుంబ సభ్యులు కాలని వాసులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

**-ఉద్యోగ భద్రత కల్పించాలి**

**-ఈ నెల 27 న చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా**




హనుమకొండ, జిల్లా 22(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లాఅధ్యక్షులు పల్లె రామన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంకు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల.రమేష్ లు హాజరై మాట్లాడుతూ. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 40 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పని చేస్తూ గ్రామాలలే నమ్ముకొని కరోనా డెంగ్యూ మలేరియా అలాంటి విపత్కర పరిస్థితిలో సేవలు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పంచాయతీ సిబ్బంది పట్ల గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. 80 శాతం మంది దళితులు వీరిని బానిసలుగా చూడాలని గత ప్రభుత్వం జీవో నెంబర్ 51 ని తీసుకొచ్చి మల్టీపర్పస్ వర్కర్ విధానం ద్వారా అనేక ఇబ్బందుల పాలు చేస్తున్నదని ఈ విధానం వల్ల రాష్ట్రంలో 200 మంది కార్మికులు చనిపోయిన ప్రభుత్వాలు పట్టించుకోకపోగా ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా అనేకసార్లు మంత్రి కి, అధికారులకు విన్నవించినప్పటికీ సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ప్రతినెల వేతనాలు వచ్చే పరిస్థితి లేకుండా చాలా ఇబ్బందుల పడుతూన్న పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి స్వయంగా గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల చెల్లింపులు చేస్తానని ప్రభుత్వ ఉద్యోగుల వాలె వేతనాలు చెల్లిస్తానని చెప్పినప్పటికీ మార్చి పూర్తయిన కూడా అది అమలుకు నోచుకోలేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పంచాయతీ సిబ్బందికి మెడకు ఉరితాడు లాగా బిగించబడ్డ ఈ 51 జీవోను తక్షణమే సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పించాలని కోరుతూ మంత్రిగారికి అనేకసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేదని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ చూపి పరిష్కారం చేయాలని ఈ నెల 27 న చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాకయ్య , నాయకులు భాస్కర్ , రాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యుడు



మహబూబాబాద్, జూన్ 22(వుదయం జిల్లా ప్రతినిధి) : ఇటీవల ఒక సేవా కార్యక్రమానికి చిన్న గూడూరు కు వెళ్తుండగా ఎదురుగా స్పీడుగా వస్తున్న ట్రిపుల్ రైడర్ యూత్ స్పోర్ట్స్ బైక్ ఢీకొట్టగా ఘోర రోడ్డు ప్రమాదానికి గురై హనుమకొండలో చికిత్స పొంది మానుకోటకు చేరుకున్న ప్రముఖ సామాజికవేత్త, హెూమియోపతి వైద్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద్ భాస్కర్ మానుకోటలో పరామర్శి0చి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని అడ్వకేట్స్ కాలనీలో డాక్టర్ అశోక్ ను పరామర్శించిన వారిలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు, అనుమాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రమాణ స్వీకారం



మధిర జూన్ 22 (వుదయం ప్రతినిధి) మధిర మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప శాశ్వత గౌరవ అధ్యక్షులు రంగా వెంకటేశ్వర్లు ఆదివారం నాడు కళ్యాణ మండప2025, 2027 పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి నారు.శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షులు గా కురు వెళ్ళ వెంకట పురుషోత్తమరావు ( కృష్ణ),శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి గా నాళ్ల శ్రీనివాసరావు,శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప కోశాధికారిగా కుంచం మల్లీశ్వరి,నిర్వహణ కార్యదర్శిగా నాళ్ల జీవన కృష్ణ, ప్రచార కార్యదర్శిగా పల్లపోతు ప్రసాదరావు, ఉపాధ్యక్షులుగా గుండెల ముత్తయ్య, చేదే రామకోటేశ్వరరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు (కనుమూరి), నంబూరి మురళీకృష్ణ, మైలవరపు వీరభద్రరావు,మహంకాళి శ్రీనివాసరావు (గోల్డ్), రంగా రాహుల్, దోసపాటి కళ్యాణి, వేములపల్లి విశ్వనాథం, కార్యదర్శులుగా కొత్తమాసు వెంకటేశ్వరరావు, దాచేపల్లి రాము,పబ్బతి రమేష్, మాధవరపు రమేష్ బాబు, కొల్లా ప్రసాదు, పల్లపోతు కృష్ణారావు, నాళ్ళ నారాయణరావు, ఇరుకుల్ల సురేష్, కార్యవర్గ సభ్యులుగా భవిరిశెట్టి సాంబశివరావు, చారు గుండ్ల విజయకుమార్, కోన శ్రీనివాసరావు (కిరాణా),బోనాలనాగేశ్వరరావు, నేరెళ్ల శ్రీనివాసరావు,యాసాల శ్యాము, చల్లా సుధాకర్, గుర్రం వెంకట నరసింహారావు, నాళ్ళ గోపాలకృష్ణ ఆదివారము నాడు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు నూతనంగా ఏర్పడ్డ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ సైకియాట్రి అసోసియేషన్ ట్రెజరర్ గా

**-మానసిక వైద్యులు వర్షి చౌహన్**



కరీంనగర్ జూన్ 22 (వుదయం ప్రతినిధి) ఇండియన్ తెలంగాణ సైకియాట్రీ అసోసియేషన్ ట్రెజరర్ గా ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ఎల్,వర్షి చౌహన్ ఎన్నిక అయ్యారు, వారి ఎన్నిక పట్ల తెలంగాణ గిరిజన నాయకుడు కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా,వర్షి చౌహన్ మారు మూల తండా లో జన్మించి అనతి కాలంలోనే మంచి పేరు ప్రఖ్యాతలను సంపాదించి గొప్ప స్థాయికి ఎదిగారని మానసిక వైద్య నిపుణుడుగా,యువత డ్రగ్స్ బారిన పడకుండా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తు,డీ అడిక్షన్ సెంటర్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారని, రానున్న రోజుల్లో యువతను సన్మార్గం లో నడిచే విధంగా మరింత సేవ చేయాలని, వారి ఎన్నిక పట్ల యావత్తు తెలంగాణ గిరిజన సమాజం హర్షం వ్యక్తం చేశారు అని ఈ సందర్భంగా తెలిపారు.

# మండల సడక్ కమిటీ ఏర్పాటు



జన్నారం, జూన్ 22(వుదయం విలేకరి) జన్నారం మండలం సడక్ నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు.ఆదివారం రోజున స్థానిక రామాలయ దేవాలయంలో ఆలయ వ్యవస్థాపకులు,సడక్ కమిటీ చైర్మన్ అనమాల ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో సడక్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కే.ఏ.నర్సింహులు, అల్లం రవి, కమ్మల విజయ్ ధర్మ, దాసరి తిరుపతి, ఎంబడి సత్యం, అజ్మీరా పున్న నాయక్, కొత్త శ్రీనివాస్,ముడుగు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# పేకాట సవరం పై దాడి 9 మంది అరెస్ట్



నిజాంసాగర్, జూన్ 22 (వుదయం ప్రతినిధి): నిజం సాగర్ ఎస్సై శివకుమార్ నేతృత్వంలో పోలీసులు నిజాంసాగర్ ప్రాజెక్టు 12 గేట్ల వద్ద పేకాట స్థావరంపై దాడి చేసి 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శివకుమార్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కోటగిరి మండలానికి చెందిన పలువురు నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యటనకు వచ్చి 12 గేట్ల సమీపంలో డబ్బులతో పేకాట ఆడుతున్న సమయంలో పక్క సమాచారం మేరకు దాడి చేసి వారి నుండి 40990 రూపాయల నగదు మరియు 7 సెల్ ఫోన్లు, ఏపీ 29 ఏఎ1760 నెంబర్ గల ఒక టవేరా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు. ప్రాజెక్టు పరిసరాలో ఎవరైనా పేకాట ఆడుతున్నట్లు తెలిస్తే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్ఐ పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం




నిజాంసాగర్, జూన్ 22 (వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 2009-2010 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. వారు ముందుగా తమకు విద్యాబోధన చేసినటువంటి ఉపాధ్యాయులు రక్షణకాంత్ ,ఆంజనేయులు, సుభాష్, నశ్రీన్, జ్యోతి, సరిత, నాగరాజు, మాణిక్యా రావు, జ్యోతిరాజ్ లను శాలువా పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగమేశ్వర్ గౌడ్, ప్రశాంత్, రహీం, సాయిరాం మంజుల పుష్పలత స్వర్ణలత స్వరూప, పూర్వ విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్న మేదరులు



జన్నారం, జూన్ 22(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలోని మెదరులు ఆదివారం రోజున నల్ల పోచమ్మకు మొక్కలు చెల్లించుకున్నారు.ఆలయ పూజారి భూమయ్య స్వామి ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మేదరులు ప్రధాన రహదారి మీదుగా శ్రీ కేతేశ్వర కంకలమ్మ శివాలయం వరకు డప్పుల చప్పుల్లతో బోనాలను నెత్తిన పెట్టుకొని వెళ్లారు.బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తమ కుటుంబాలను చల్లగా చూడాలని పాడిపంటలు బాగా పండాలని వేడుకున్నారు.అనంతరం మహేంద్రులంతా సహపంక్తి భోజనాలు చేశారు.ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు ఎంఆర్ నర్సింగ్ రావు,చిలువేరి నర్సయ్య,కోడి జుట్టు రాజన్న, పిల్లి మల్లయ్య, పోతు సురేష్, సంధ కృష్ణ, పిల్లి సుశీల, సంద గోపాల్, సూరినేని కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రాసన కార్యక్రమంలో చిరంజీవి ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



మధిర జూన్ 22 (వుదయం ప్రతినిధి) మధిర మండలం ఇల్లూరు గ్రామానికి చెందిన దామ ఆనంద్ భార్గవ్, కవితల కుమారుడు మన్విత్ సాయి అన్నప్రాసన వేడుక వేమూరి కన్వెన్షన్ హాల్ జొన్నలగడ్డ నందు హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ ఏఎంసీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాజీ సర్పంచ్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, అనుమోలు కృష్ణారావు, ఆవుల కిరణ్ కుమార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్, రావిరాల సత్యనారాయణ, పతేపురపు సంగయ్య, కోట డేవిడ్, కత్తి పుల్లారావు, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందిన ఆర్మీలి లిసైనికునికి ఘన సన్మానం



వెల్దండ జూన్ 22 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రానికి చెందిన గంగపురం భీమయ్య దేశ సైన్యంలో వివిధ హెూదాలలో విధులు నిర్వహించి ఇటీవల పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా స్వగ్రామ వెల్దండ కు రావడంతో తన పదవ తరగతి స్నేహితులు భీమయ్య దంపతులను పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి షీల్డ్ ను అందించారు తమా స్నేహితుడు భీమయ్య 22 సంవత్సరాలుగా దేశ సేవకు అంకితమై మన దేశ భూభాగాన్ని కాపాడడంతోపాటు మన భారతదేశం తరఫునుండి వివిధ దేశాలలో ఆర్మీ తరఫున సేవలందించారు ఆర్మీ సేవలు వెలకట్టలేనివని తన స్నేహితులు అన్నారు సన్మానించిన వారిలో వెల్దండ రవీంద్ర చారి వేణు సురేష్ ఊర్మిళ మంజుల ఆంజనేయులు చారీ వెంకటేశ్వర్లు భరత్ రమేష్ శ్రీనివాస్ శ్రీను వెంకటయ్య మధుకర్ రెడ్డి లింగమయ్య శేఖర్ గోపాల్ లింగమయ్య తో పాటు తదితరులు ఉన్నారు

# విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ మరమ్మతు కోసం ఎల్సీ తీసుకోకుండా ఔట్సోర్సింగ్ ఉద్యోగిని అసవత్ బాలు నాయక్ ను స్తంభం ఎక్కించిన అసిస్టెంట్ లైన్మెన్ నిశాంత్.

**-అవుట్సోర్సింగ్ ఉద్యోగి రెండు కాళ్లు కోల్పోయిన అసవత్.బాలు నాయక్.**

**-విద్యుత్తు అసిస్టెంట్ లైన్మెన్ నిశాంత్ నిర్లక్ష్యం అసిస్టెంట్ లైన్మెన్ నిశాంత్ పై అధికారులు చర్యలు తీసుకోవాలి.**

**-ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కోరిన కుటుంబ సభ్యులు,రైతులు.**






పర్వతగిరి జూన్ 22 ( వృదయం ప్రతినిధి ) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలో ఏనుగల్లు ఎన్ జి తండా వాసి అయిన అసావత్ బాలోజి (32) తండ్రి నరసింహ 2012 సంవత్సరం నుండి ఔట్సోర్సింగ్ హెల్పర్ గా పని చేస్తున్నాడు విద్యుత్ పనులు చేయడానికి పిలిపించి 11కేవీ ఓల్టేజ్ గల విద్యుత్ పోల్స్ పై అన్ మాన్ అయినటువంటి అసవత్ బాలోజి నీ కరెంట్ స్తంభాలపై ఎక్కించి అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ, ఎల్సి తీసుకోకుండా వ్యవసాయ రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు అసిస్టెంట్ లైన్మెన్ నిశాంత్ అవుట్సోర్సింగ్ ఉద్యోగి అయినటువంటి బాలుని చరవాణి ద్వారా పలుమార్లు పిలిస్తే నాపై అధికారి సమాచారం ఇచ్చారని ఉద్దేశంతో సంబంధిత రైతుల ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లారు. దురుద్దేశం లో ఉన్నటువంటి అసిస్టెంట్ లైన్మెన్ నిశాంత్ ఎల్ సి తీసుకోలేదు అని కనీస సమాచారం బాలుకి తెలియకుండా మరమ్మతుల నిమిత్తం ట్రాన్స్ఫార్మర్ ఎక్కించారు. పై అధికారి నిశాంత్ పై నమ్మకంతో మరమ్మత్తుల నిమిత్తం పైకి ఎక్కిన అసావత్ బాలోజి ప్రమాదానికి గురయ్యాడనీ స్థానిక రైతులు ఆరోపించారు. ప్రమాదానికి గురైన వెంటనే బాలోజీ కుటుంబ సభ్యులు చారవాని ద్వారా తెలియజేశారు. స్పందించిన స్థానికులు వెంటనే అసావత్ బాలు నీ వెంటనే 108 వాహనంలో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి కి తీసుకెళ్లారు. తదుపరి వెంటనే గార్డియన్ ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ కి తీసుకువెళ్లారు తదుపరి మెరుగైన చికిత్స నిమిత్తం వైద్యులు తీవ్రంగా గాయపడినందున అతని రెండు కాళ్ళు శాశ్వతంగా తీసివేశారు. కుడి చేతి కి కూడా తీవ్రంగా గాయం అయిందని మెరుగు పడకపోతే ఆ చేతిని కూడా తీసివేయాలనీ యశోద వైద్యులు తెలిపారని వారి కుటుంబ సభ్యుల సమాచారం. ఈ ప్రమాదానికి కారణమైన విద్యుత్ అధికారులు అయినటువంటి ఎఈ విజయ్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు లపై అధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులతో సంబంధిత రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేసారు. ప్రభుత్వం బాలు ఆరోగ్య ఖర్చులు భరించి, ఆయనకు కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ప్రస్తుతం ఆరోగ్య ఖర్చులు నిమిత్తం ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించాలని వేడుకున్నారు. అప్పట్లో జూనియర్ లైన్మెన్.. ఇప్పుడు అసిస్టెంట్ లైన్మెన్ ఒక్కరే. గత సంవత్సరం నవంబర్ 5వ తేదీన చౌటపల్లి సబ్స్టేషన్ పరిధిలో అదే గ్రామానికి చెందిన ఓ రైతు దగ్గర అకాల గాలివానకు చెట్టు విరిగి పడి కూలిన కరెంటు పోలును ప్రభుత్వపరంగా విద్యుత్ అధికారులు ఉచితంగా అందించవలసిన పోలుకు అప్పట్లో జూనియర్ లైన్మెన్ విధులు నిర్వహిస్తున్న నిశాంత్ అక్రమంగా డబ్బులు వాసులు చేశాడు అని ఆరోపించిన విషయమై పలు పత్రికల్లో ప్రచురించిన సందర్భంగా స్పందించిన ఎడి తిరుపతి అధికారులను మెప్పించడమే కాకుండా అక్రమానికి పాల్పడిన జెఎల్ఎం కు ఏఎల్ఎం గా ప్రమోషన్ ఇప్పించి అందరిని మెప్పించారు. గతంలో కూడా పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న నిశాంత్ ప్రస్తుతం మరో ప్రాంతంలో ప్రముఖ పాత్ర వహించిన అవుట్సోర్సింగ్ బేసిక్ చౌటపల్లి సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న బాలు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడానికి ముఖ్య కారణమైన వ్యక్తి నిశాంత్ అని తెలియడంతో అధికారులపై గ్రామస్తులు కుటుంబ సభ్యులు రైతులు మండిపడ్డారు.

# గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం విజయవంత

**-ట్రస్టు అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి**



హుస్నాబాద్ కోహెడ జూన్ 22 (వుదయం ప్రతినిధి) గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు మరియు కెల్విన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కోహెడ మండల కేంద్రంలో కోహెడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి,డాక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ. పేద ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించడము కోసమే ఈ వైద్య శిబిరం నిర్వహించామని ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత వ్యాధి నిపుణులు ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు జనరల్ సర్జన్ దంత వైద్య నిపుణులు తదితరులు. పాల్గొని అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించామని తెలిపారు గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత పదకొండు సంవత్సరాలుగా అనేక రంగాల్లో ప్రత్యేకంగా విద్య వైద్య రంగాలలో సేవలు అందిస్తున్నామని భవిష్యత్తులో మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు హుస్నాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా అందిస్తామని గవ్వ వంశీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు గవ్వ కిషన్ రెడ్డి పలువురు డాక్టర్లు వైద్య సిబ్బంది నాయకులు ముంజ శ్రీనివాస్ గౌడ్ వేముల వీరస్వామి అన్నాడి లక్ష్మారెడ్డి కోనవేనిబాలకిషన్ తిప్పర వేణి భాస్కర్ పోలవేణి కుమారస్వామి ఎండి ఓవైస్ వేల్పుల శంకర్ సైఫోదిన్ చల్ల శ్రీనివాస్ రెడ్డి నాగు ఐలయ్య పిడిశెట్టి రాజు గడిపే సుజిత్ చిగురు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలి...

**రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**జూలై నాటికి అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలి...**
**ఆయిల్ పామ్ పంట విస్తరణ కు కట్టుదిట్టమైన చర్యలు..**
**రాబోయే మూడున్నర సంవత్సరాలలో శాచురేషన్ పద్దతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**
**ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించాలి**
**శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను వెంటనే ఇతర భవనాలకు తరలించాలి...**
**ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ విద్యా శాఖ హౌసింగ్ పంచాయతీ రాజ్ పని తీరు పై సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల**





జగిత్యాల జూన్ 22 (వుదయం ప్రతినిధి) ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలనీ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ విద్యా శాఖ హౌసింగ్ తదితర శాఖల పని తీరు పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ అండ్ పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు పమేలా సత్పతి కోయ శ్రీ హర్ష సందీప్ కుమార్ ఝ బి సత్య ప్రసాద్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెందర్ రెడ్డి ఎమ్మెల్యే లు కల్వకుంట్ల సంజయ్ మేడిపల్లి సత్యం చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ డాక్టర్ యం సంజయ్ కుమార్ కవ్వంపల్లి సత్యనారాయణ గంగుల కమలాకర్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వర్షా భావ పరిస్థితులు క్రాప్ బుకింగ్ సాగు వివరాలు విత్తనాలు ఎరువుల లభ్యత రైతు భరోసా ఆయిల్ పామ్ సాగు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు బడి బాట మధ్యాహ్న భోజనం తదితర అంశాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వారీగా సంబంధిత జిల్లా కలెక్టర్ లు వివరించారు ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంగా గత పాలకుల హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామన్నారు రాష్ట్రంలో ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను సరి చేస్తూ ఆర్థికపరమైన వెసులు బాటు చేసుకొని పాలన సాగిస్తున్నామన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా పని చేయాలన్నారు ప్రజలకు మేలైన పాలన అందించాలని ఎక్కడా ఎటువంటి అవినీతి ఆస్కారం లేకుండా పాలన చేయాలన్నారు జూలై వరకు అవసరమైన విత్తనాలు ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో పెట్టుకోవాలన్నారు యూరియా వాడకం తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తక్కువ సరఫరా చేస్తుందని అవసరమైన మేర మాత్రమే యూరియా వాడాలని అధికంగా వాడటం వల్ల భూ సారం తగ్గిపోతుందని భూమికి నష్టం జరుగుతుందని దీని పై రైతులకు రెగ్యులర్ గా అవగాహన కల్పించాలన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఆయిల్ పామ్ సాగు పై మరింత శ్రద్ధ వహించాలన్నారు ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలకు మించి ఆయిల్ పామ్ విస్తరణ చేపట్టాలన్నారు ఆయిల్ పామ్ పంట చేతికి వచ్చిన రైతుల అనుభవాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేయాలన్నారు హార్టికల్చర్ అధికారులతో పాటు వ్యవసాయ శాఖలోని ఏఈఓ ఏఓ లు కూడా లక్ష్యాలు నిర్దేశించుకోని పని చేయాలని మంత్రి ఆదేశించారు నగరం పరిసర ప్రాంతాల్లో కూరగాయల సాగు పెద్ద ఎత్తున చేయాలని మంత్రి తెలిపారు విద్యా శాఖ పట్ల జిల్లా కలెక్టర్ లు శ్రద్ధ వహించాలని ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్య అందాలని ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు పెంచాలని మన ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మార్కులను ప్రజలకు వివరించాలని మంత్రి ఆదేశించారు జిల్లాలో పంచాయతీరాజ్ ఆర్ అండ్ బీ శాఖ విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని ఎక్కడైనా శిథిలావస్తలో పాఠశాలలు ఉంటే వెంటనే అక్కడి నుంచి తరలించాలని వర్షా కాలంలో ఎట్టి పరిస్థితుల్లో కొనసాగించవద్దని అన్నారు ప్రభుత్వ అధికారులు సిబ్బంది సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటామని గతంలో జరిగిన అస్తవ్యస్థ పాలన ను సరిదిద్దాల్సిన అవసరం ప్రస్తుతం మన పై ఉందన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రివ్యూ లకు జిల్లా అధికారులు మాత్రమే ఆహ్వానించాలని కింది స్థాయిలో ఫీల్డ్ అధికారులను డిస్టర్బ్ చేయవద్దని అన్నారు జిల్లాల పరిధి తగ్గిపోయిందని కలెక్టర్లు మరింత క్షేత్ర స్థాయిలో పని చేసే అవకాశం లభించిందని దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని పాలనపై దృష్టి సారించి మంచి ఫలితాలను సాధించాలన్నారు ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్దతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామన్నారు ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి అర్హులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు వరి కంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలన్నారు కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు విద్యా వైద్యం వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందన్నారు బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు కరీంనగర్ లో ఉన్న జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితుల పై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపారు రైతులు పూర్తి స్థాయిలో కాకపోయినా తమకు ఉన్న పొలంలో కొంతమేర వరి నుంచి ఆయిల్ పామ్ వంటి పంటలకు విస్తరించాలన్నారు మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని పెద్ద రైతులను గుర్తించి వారిచే ముందు కన్వెర్ట్ చేయాలన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక గుంట భూమి కూడా పడావు పడకుండా వ్యవసాయ సాగు జరగాలన్నారు వరి మాత్రమే కాకుండా క్యాష్ క్రాప్స్ హార్టికల్చర్ పంటలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నారు బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలన్నారు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఏక రూప దుస్తుల మొదటి రోజులోనే పంపిణీ చేయాలన్నారు రాజకీయాల కతీతంగా గ్రామం మొత్తం ఐక్యంగా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత పెంచేందుకు కృషి చేయాలన్నారు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని ఎక్కడ అనర్హులకు ఇండ్లు రావద్దని అన్నారు ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని పేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యేలా చూస్తున్నామన్నారు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి ఏడాది 62 వేల కోట్ల రూపాయల రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు ఎరువుల కొరత ఎక్కడా లేదని ప్రతి మండలం వద్ద అవసరమైన స్టాక్ అందుబాటులో పెడ్తున్నామన్నారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేశామని రైతు భరోసా నిధులు కూడా రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయన్నారు వేములవాడ నియోజకవర్గంలో సూరమ్మ ప్రాజెక్టు శ్రీపాద నారాయణ పురం ప్రాజెక్టు అవసరమైన భూ సేకరణ చేసేందుకు నిధులు విడుదల చేయాలన్నారు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ భారత దేశం అవసరాల కోసం పెద్ద ఎత్తున ఎడిబుల్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నామని దీనిని తగ్గించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ ప్రోత్సహించడం చాలా మంచి పరిణామమన్నారు ప్రతి రైతుకు వరి పంట సాగు చేయడం వల్ల సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది ఆయిల్ పామ్ పంటతో ఎంత ఆదాయం వస్తుందో స్పష్టంగా తేడా తెలిసేలా అధికారులు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు తాను వేసిన 48 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట నేడు చాలా బాగా దిగుబడి వస్తుందన్నారు ఆయిల్ పామ్ సాగు కట్టింగ్ కు నైపుణ్య శిక్షణ పెంచాలని ఆయిల్ పామ్ కంపెనీలను స్థానికంగా చిగురు మామిడిలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు కరీంనగర్లో గతంలో సీఎం స్పెషల్ ఫండ్ క్రింద 350 కోట్ల నిధులతో 120 రోడ్ల నిర్మాణ పనులు స్టార్ట్ చేశామని గత ఏడాదిన్నర కాలంగా ఆ పనులు ఆగిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని ఉమ్మడి కరీంనగర్ ఇంచార్జి మంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ రోడ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు కేబుల్ బ్రిడ్జి డైనమిక్ లైటింగ్ వ్యవస్థ పని తీరు పర్యవేక్షించాలన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు జగిత్యాల జిల్లాలో అధిక మొత్తంలో ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని ఆయిల్ ఫామ్ పంటకు ధర పెంచేలా చూడాలన్నారు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను పేదలకు త్వరితగతిన మంజూరు చేయాలన్నారు విద్యార్థుల నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలన్నారు మెట్టపల్లి హై స్కూల్ శిథిలావస్థలో ఉందని,%శ్రీ% పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం 80శాతం పూర్తయిందని దానిని వేగవంతంగా పూర్తి చేసి ఈ పిల్లలను ఆ భవనానికి తరలించాలన్నారు మెట్టపల్లి ప్రాంతంలో ఉర్దూ ప్రభుత్వ పాఠశాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సాగు పై గ్రామాలలో సదస్సులు పెట్టి అవసరమైన సలహాలు సూచనలు ఆదర్శ రైతులు శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించామన్నారు పంట మార్పిడి విధానం పట్ల విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు గత 5 సంవత్సరాల కాలంలో చాలా మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తి పంట తగ్గిపోతుందని వరి సాగు విపరీతంగా పెరుగుతుందన్నారు గ్రామాలలో శాస్త్రవేత్తలను పంపి రైతులను చైతన్యవంతం చేయాలని వివిధ రకాల పంటల సాగు భూ సారం పెంచడం తప్పుడు పద్దతుల వల్ల కలిగే నష్టాల పట్ల రెగ్యులర్ గా అవగాహన కల్పించాలన్నారు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తమ ప్రాంతంలో చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం వల్ల అంతర్గం పాలకుర్తి మండలాలు తొలిసారి సాగునీరు వచ్చిందన్నారు గతం కంటే రైతులకు రెండింతల పంట పండిస్తున్నారని పూర్తి స్థాయిలో గానే మద్దతు ధరతో కొనుగోలు చేశామని రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ జరిగిందన్నారు విద్యా రంగంలో మంచి అభివృద్ధి పెద్దపల్లి జిల్లాలో జరుగుతుందని పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన నూతన ఉపాధ్యాయుల నియామకం జరిగిందన్నారు సింగరేణి ప్రాంతంలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలన్నారు సింగరేణి ఎన్టిపిసి ఆర్ ఎఫ్ సి ఎల్ కేశోరాం సిమెంట్ వంటి సంస్థల డి ఎం ఎఫ్ టి నిధులు జిల్లాకు రావడం లేదన్నారు సింగరేణి ఎన్టిపిసి యాజమాన్యాల ద్వారా రామగుండం మంథని ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు మౌలిక వస్తువుల కల్పన అదనపు ఉపాధ్యాయుల ఏర్పాటు చేయాలన్నారు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు చదవడం రాయడం సామాన్య గణితం వంటి విద్యా ప్రమాణాలు వచ్చే విధంగా చూడాలన్నారు వృత్తి విద్యా కోర్సుల ద్వారా యువతను ప్రయోజకులను చేసేందుకు తమ ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ని స్థాపిస్తున్న విషయం గుర్తు చేశారు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యలో బడి మానేసిన పిల్లలకు దృష్టి పెట్టాలని ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం వల్ల రైతులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు క్రింద నారాయణ పురం రిజర్వాయర్ క్రింద 43 కోట్లు భూ సేకరణ కోసం పెండింగ్ ఉందని వీటిని విడుదల చేస్తే చొప్పదండి వేములవాడ ప్రాంతానికి ఉపయోగపడుతుందన్నారు చొప్పదండి ప్రాంతంలో ఉన్న చేనేత కార్మికుల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకోవాలని గంగాధర మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతనంగా మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. %శ్రీ% నాణ్యతతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలలలో అందేలా చూడాలన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు రెవెన్యూ డివిజన్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు హార్టికల్చర్ అధికారులు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రణాళికాబద్ధంగా డివిజన్ల అభివృద్ధి కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు జూన్ 22(వుదయం ప్రతినిధి): పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రతీ కాలనీని ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, బండ్లగూడ కాలనీలలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువలు, వీధి దీపాలు, పార్కుల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు అఫ్జల్, వెంకటేష్, హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం శివకృష్ణ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో పచ్చదనానికి ప్రారంభమైన వేదిక

**పచ్చని ప్రకృతిని కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి**
**జిల్లా సంక్షేమ అధికారి జయంతి**




హనుమకొండ, జూన్ 21(వుదయం జిల్లా ప్రతినిధి) : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు, హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, టీజీ ఎన్‌బీ శాఖ, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి అధ్యక్షత వహించారు. అధికారి జయంతి మాట్లాడుతూ %–% "పచ్చని ప్రకృతిని కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి. అలాగే యువత చెడు వ్యసనాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి" అని పేర్కొన్నారు. టీజీ ఎన్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, "డ్రగ్స్ పట్ల యువతలో సరైన అవగాహన పెరగాలి. డ్రగ్స్ అనే మహమ్మారిని అంతమొందించేందుకు యువత ముందుండాలి" అని చెప్పారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ మాట్లాడుతూ, "డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయి. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని నిష్టతో ముందుకు సాగాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్‌బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, సిబ్బంది, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ తిరుపతి, ఎన్సీసీ లెఫ్టినెంట్ స్వామి, సిబ్బంది , కళాశాల లెక్చరర్ నహేద, నర్సింగ్ ఆఫీసర్ అరుణ కుమారి, డీసీపీఓ ఇంచార్జ్ ప్రవీణ్, ఎఫ్ఆర్ఓ రవి కృష్ణ, విమెన్ హబ్ కోఆర్డినేటర్ కల్యాణి, సఖి అడ్మిన్ హైమవతి, నషా ముఖ్త్ భారత్ అభియాన్ కోఆర్డినేటర్ తేజస్విని, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది రాజేష్, రజిత, మానస, స్వర్ణలత, కళాశాల ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు డ్రగ్స్ వ్యతిరేకంగా యువతలో చైతన్యం పెంచే ప్రయత్నం చేశారు.

## పీహెచ్‌సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్



అందోల్ ,మెదక్ జిల్లా జూన్ 22(వుదయం ప్రతినిధి): అల్లాదుర్గం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలం కాబట్టి ప్రజలకు సరిపోయే మందులు ఉన్నాయా లేవా అని తనిఖీలు చేశారు. అనంతరం మందులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రికార్డు సైతం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పలకరించారు. తమకు ఏమైంది అని రోగులతో సంభాషించారు. అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతిగృహం , కేజీబీవీ పాఠశాల జరుగుతున్న మరమ్మతు పనులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య , ఏ ఎన్ ఎం షేక్ హసీనా బేగం , సి హెచ్ ఓ సుదర్శన్ తదితరులు ఉన్నారు

# విమానం నుంచి 'మేడే కాల్'.. తప్పిన పెను ప్రమాదం

ఇండిగో విమానం నుంచి 'మేడే కాల్'తో ఒక్కసారిగా కలకలం రేగింది. గువహటి నుంచి చెన్నైకి వెళుతున్న విమానంలో ఈ ఘటన చోటు చేసుకోగా.. పెను ప్రమాదమే తప్పడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అయితే, ఈ ఘటన మూడు రోజుల క్రితమే జరగ్గా.. తాజాగా వెలుగులోకి వచ్చింది. గువహటి నుంచి చెన్నైకి ప్రయాణికులతో గురువారం సాయంత్రం 4:40 గంటలకు బయలుదేరిన ఇండిగో విమానం.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అందులో ఇంధనం చాలా తక్కువగా ఉందని పైలట్ గమనించారు. దీంతో? వెంటనే అప్రమత్తమైన పైలట్ ఏటీసీ(ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్)కి 'మేడే' సందేశం పంపారు. దీంతో బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. వైద్య, అగ్నిమాపక సేవలతో సహా అత్యవసర సేవల బృందాలను మోహరించారు. రాత్రి 8:20 గంటలకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. 168 మంది ప్రయాణికులు విమానంలో ఉండగా.. తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.




**మేడే కాల్ అంటే..**

ఎవరైనా పైలట్ నుంచి ఏటీసీకి మేడే కాల్ వచ్చిందంటే ఆ విమానం కూలిపోయే ప్రమాదంలో ఉందని అర్థం. వెంటనే ఏటీసీ అధికారులు అత్యవసరం కాని సేవలన్నింటినీ నిలిపేసి ఆ విమానాన్ని కాపాడేందుకు ప్రయత్నం మొదలు పెడతారు. సహాయం కోసం మేడే కాల్ ఇచ్చిన పైలట్ తన విమానం ఏ ప్రాంతంలో ఉంది? ఎంత ఎత్తులో ఉంది? ఎలాంటి ప్రమాదంలో ఉంది? విమానంలో ఎంతమంది ప్రయాణిస్తున్నారు అనే విషయాలు కూడా అందించాల్సి ఉంటుంది. దాన్ని బట్టి సహాయ చర్యలు ఎలా చేపట్టాలన్నది ఏటీసీ అధికారులు నిర్ణయిస్తారు. ఈ మేడే సిగ్నల్‌ను సాధారణంగా 121.5 మెగాహెడ్జ్, 243 మెగాహెడ్జ్‌లో పంపుతుంటారు. ఈ ఫ్రీక్వెన్సీలను ఏటీసీ అధికారులు అనుక్షణం పరిశీలిస్తుంటారు.


**ఎప్పటి నుంచి వాడుతున్నారో తెలుసా..?**

విమాన ప్రమాదాలు జరిగిన ప్రతిసారి ఒక పదం ప్రధానంగా వినిపిస్తుంది. అదే 'మేడే'. ఏదైనా పౌర విమానంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఎయిర్‌పోర్టులోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) కేంద్రానికి సహాయం కోసం ఆ విమానం పైలట్ పంపే అభ్యర్థనే ఈ 'మేడే'. పైలట్ మేడే.. మేడే.. మేడే అని మూడుసార్లు పలికి సిగ్నల్ పంపాడంటే విమానం అత్యంత ప్రమాదంలో ఉందని అర్థం. ఈ పదానికి అర్థమేంటి?

సివిల్ ఏవియేషన్ రంగంలో మేడే అనే పదాన్ని మొదట 1920లో వాడారు. లండన్‌లోని క్రోయ్‌డన్ విమానాశ్రయంలో రేడియో ఆఫీసర్‌గా పనిచేసిన ఫ్రెడరిక్ స్టాన్లీ మాక్‌ఫోర్డ్ ఈ పదాన్ని మొదట ఉపయోగించినట్లు రికార్డుల్లో ఉంది. ఇది ఫ్రెంచ్ పదమైన మైడెర్‌కు సమానార్థకం. ఫ్రెంచ్‌లో మైడెర్ అంటే సహాయం చేయండి (హెల్ప్ మీ) అని అర్థం. 1923 నుంచి అంతర్జాతీయ రేడియో కమ్యూనికేషన్ వాడే పైలట్లు, సముద్రయానం చేసే మెరైన్ సిబ్బంది ఈ మేడే పదాన్ని వాడటం మొదలుపెట్టారు. అధికారికంగా మాత్రం సివిల్ ఏవియేషన్ రంగం 1927 నుంచి ఈ పదాన్ని స్వీకరించింది. అత్యవసర సమయాల్లో మేడేతోపాటు ఎస్ఓఎస్ పదాన్ని కూడా వాడుతుంటారు. కానీ, మేడే పదమే బాగా ప్రాచుర్యంలో ఉంది.

# పాక్ గొంతు ఎండాల్సిందే

**ఇంటర్నెట్ డెస్క్:** సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. ఈ ఒప్పందం నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని ఆయన మండిపడ్డారు. ఇన్నాళ్లూ దాయాది అన్యాయంగా నీళ్లు అందుకుందని, ఇకపై నీటి కొరతతో అల్లాడిపోవాల్సిందేనని దుయ్యబట్టారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా ఈ ఒప్పందం నిలిపివేత గురించి ప్రస్తావించారు. "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేం. కానీ, సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారత్‌కు ఉంది. అదే చేశాం. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే విషయాన్ని పొందుపరిచారు. కానీ, ఒకసారి దీన్ని ఉల్లంఘిస్తే రక్షించడానికి ఇంకేమీ ఉండదు" అని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. "భారత్‌కు హక్కుగా లభించిన నీటిని సమర్థంగా వినియోగిస్తాం. కెనాల్‌ను నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే నీటిని రాజస్థాన్‌కు మళ్లిస్తాం. ఇన్నాళ్లూ పాక్ అన్యాయంగా నీటిని అందుకుంది. ఇకపై ఆ దేశం గొంతు ఎండాల్సిందే" అని అమిత్ షా దుయ్యబట్టారు.



1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే, పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో దీని అమలును భారత్ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెట్టే అవకాశాలున్నాయి. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపైనే ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు..!

**మహిళా రిజర్వేషన్లతోనే 2029 ఎన్నికలు..**

ఈసందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు తదితర అంశాలపై అమిత్ షా స్పందించారు. "నియోజకవర్గాల పునర్విభజనపై ఫిర్యాదు చేసేందుకు ఎవరి వద్దా ఎలాంటి కారణాలు లేవు. అన్ని అంశాలను సమతుల్యంగా పరిగణనలోకి తీసుకునే దాన్ని చేపట్టబోతున్నాం. ఎవరూ అసంతృప్తికి గురికారు. 2026లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందునే డీఎంకే.. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తోంది" అని హోంమంత్రి అన్నారు. ఇక, 2029లో జరిగే లోక్‌సభ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహిస్తామని తెలిపారు. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# ఇజ్రాయెల్, ఇరాన్ సంఘర్షణపై కేంద్రం మౌనం తగదు

**ఢిల్లీ:** ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య కొనసాగుతున్న యుద్ధంపై భారత్ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తప్పుబట్టారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ మౌనం దౌత్య వైఫల్యంలా కన్పిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి భారత దేశ నైతిక, వ్యూహాత్మక సంప్రదాయం నుంచి దూరంగా జరిగినట్లుగా కనిపిస్తోందని అన్నారు. టెహ్రాన్‌పై, టెల్ అవీవ్ చేస్తున్న దాడులు చట్టవిరుద్ధమైనవిగా.. సార్వభౌమాధికార ఉల్లంఘనగా అభివర్ణించారు. ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడుల వల్ల ప్రాంతీయంగా, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చెలరేగుతున్నాయని సోనియా పేర్కొన్నారు. ఈ ఘర్షణలు అస్థిరతను మరింత తీవ్రతరం చేయడం వల్ల మరిన్ని సంఘర్షణలకు బీజాలు వేస్తాయన్నారు. ఇరాన్, అమెరికాల మధ్య అణు చర్చలకు మార్గం సుగమం అవుతున్న సమయంలో టెల్ అవీవ్ ఒక్కసారిగా టెహ్రాన్‌లోని అణుస్థావరాలపై దాడులకు దిగడం సరైన చర్య కాదని సోనియా అభిప్రాయం వ్యక్తంచేశారు. మరోవైపు ఇజ్రాయెల్ చేస్తున్న మారణహోమంలో గాజాలో 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు



కోల్పోయారన్నారు. ప్రస్తుతం గాజా కరవు అంచున ఉండడంతో అక్కడ మిగిలిఉన్న ప్రజలు తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. గాజాలో జరిగిన విధ్వంసం మళ్లీ ఇరాన్‌లో పునరావృతం అవకుండా మరింత ఆలస్యం అవ్వకముందే భారత్ కల్పించుకోవాలని అన్నారు. ఆ నీళ్లను మళ్లిస్తాం.. పాక్ గొంతు ఎండాల్సిందే: అమిత్ షా

భారత్‌కు ఇరాన్-ఇజ్రాయెల్‌లతో దీర్ఘకాలిక దౌత్య సంబంధాలు ఉన్నాయని సోనియా అన్నారు. ఇటీవల కాలంలో న్యూఢిల్లీ, టెల్‌అవీవ్ మధ్య రక్షణ, వాణిజ్యం, నిఘా సహకారాన్ని విస్తరించినప్పటికీ.. టెహ్రాన్‌తో లోతైన చారిత్రక, నాగరిక, వ్యూహాత్మక సంబంధాలను కూడా కొనసాగిస్తోందని ఆమె పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, యుద్ధ నివారణ విషయంలో ఇరుదేశాలు చర్చలు జరపడానికి భారత్ తనవంతు చర్యలు తీసుకోవాలని సోనియా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయంలో శుక్రవారం ఇరాన్ దౌత్యవేత్త మొహమ్మద్ జావాద్ హొస్సేనీ మాట్లాడుతూ..తమపై ఇజ్రాయెల్ చేపడుతున్న దురాక్రమణను బహిరంగంగా ఖండించాలని భారత్ సహా ప్రపంచ దేశాలను కోరారు. ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ.. తమ దేశంలోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే

**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లలోని ఫుటేజ్ విడుదల చేయాలన్న డిమాండ్‌ను కేంద్ర ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఓటర్ల గోప్యతా హక్కును పరిగణనలోకి తీసుకోవడంతో పాటు చట్టపరమైన ఆటంకాల కారణంగా వాటిని బహిరంగపర్చలేమని తేల్చి చెప్పింది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సీసీ ఫుటేజీలు బహిరంగపర్చాలని ప్రతిపక్షాల డిమాండ్లు చేస్తున్న సంగతి తెలిసిందే. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పదే పదే డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అయితే ఇలా చేయడం ఓటర్ల గోప్యతకు భంగం కలిగించడమే అవుతుందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి.

**ఈసీ వర్గాలు ఏం చెప్పాయంటే..**

ఓటర్ల గోప్యత: సీసీటీవీ ఫుటేజీ ఫుటేజ్ ద్వారా ఓటు వేసినవారిని, వేయని వారిని గుర్తించవచ్చు. తద్వారా వాళ్లపై వివక్ష లేదంటే బెదిరింపులకు పాల్పవచ్చు.

చట్టపరమైన పరిమితులు: ఈ ఫుటేజ్‌ను బయట పెట్టడం ద్వారా.. ప్రజాప్రతినిధుల చట్టం ఉల్లంఘన అవుతుంది. పైగా ఓటు వేయడం.. ఓటు వేయకపోవడం వ్యక్తిగత హక్కు అని సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చింది.

అంతర్గత వినియోగం మాత్రమే: ఈ వీడియోలు కేవలం అంతర్గత పర్యవేక్షణ కోసం మాత్రమే. ఒకవేళ కోర్టు ఆదేశిస్తే మాత్రమే వాటిని పంచుతాం.

ఫుటేజ్ తొలగింపు: ఎన్నికల ఫలితాలపై 45 రోజుల్లోగా కోర్టులో పిటిషన్ దాఖలు కాకపోతే, ఆ తర్వాత వీడియో ఫుటేజ్‌ను తొలగించడం సాధారణ ప్రక్రియనే అని ఈసీ తెలిపింది




కిందటి ఏడాది మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మయూతీ కూటమి ఘన విజయం సాధించింది. అయితే.. ఆ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని విపక్షాలు ఆరోపిస్తూ వస్తున్నాయి. అయితే ఆ ఆరోపణల్లో వాస్తవం లేదని ఈసీ పదే పదే చెబుతూ వస్తోంది.


కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ మధ్యే 2024 లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం కన్సాలిడేటెడ్, డిజిటల్ ఓటర్ రోల్స్‌ను ప్రచురించాలంటూ ఎన్నికల సంఘాన్ని కోరారు. అలాగే, మహారాష్ట్రలో ఎన్నికల రోజు సాయంత్రం 5 గంటల తర్వాత పోలింగ్ బూత్‌లలో రికార్డ్ అయిన అన్ని %జజుఎ% ఫుటేజ్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అయితే ఈసీ తాజాగా చేసిన ప్రకటనపై రాహుల్ గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికల ఫిక్సింగ్ అని.. ప్రజాస్వామ్యానికి ఇదొక విషమని పేర్కొంటూ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు.

## ఆపరేషన్ సింధు.. భారత్‌కు 290 మంది భారతీయులు.. స్వాగతం పలికిన విదేశాంగ శాఖ..!



ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌లో ఉన్న భారతీయులను సురక్షితంగా దేశానికి తిరిగి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఆపరేషన్ సింధు చేపట్టి భారతీయులను ఇరాన్ నుంచి తరలిస్తున్నది. ఇప్పటి వరకు 517 మంది భారత పౌరులను సురక్షితంగా తరలించినట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఇందులో విద్యార్థులతో పాటు ఇతర పౌరులు ఉన్నారని పేర్కొంది. శుక్రవారం రాత్రి 11.30 గంటలకు ఇరాన్ నుంచి 290 మంది భారతీయులతో కూడిన విమానం ఢిల్లీకి చేరిందని విదేశాంగశాఖ ప్రతినిధి రణదీర్ జైస్వాల్ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. ఇందులో పెద్ద సంఖ్యలో విద్యార్థులతో పాటు ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లిన వారు, మహిళలు ఉన్నారు. వారికి విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి (సీపీవీ-వోఐఏ) అరుణ్ ఛటర్జీ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇరాన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆపరేషన్ సింధుకు సహకారం అందించారని.. ఈ కార్యక్రమంలో ఇకపై కొనసాగుతుందని పేర్కొన్నారు. శనివారం ఉదయం తుర్క్మేనిస్తాన్ రాజధాని అష్గాబాత్ నుంచి మరొక విమానం ఢిల్లీకి చేరుకుంది. ఈ విమానంతో ఆపరేషన్ సింధు కింద భారతదేశానికి తిరిగి వచ్చిన మొత్తం పౌరుల సంఖ్య 517 కి చేరుకుంది. అవసరాన్ని బట్టి ఈ ఆపరేషన్ కొనసాగుతుందని.. ఇరాన్‌లో చిక్కుకుపోయిన ప్రతి పౌరుడికి సహాయం అందించనున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. గురువారం మొదటి దశలో 110 మంది పౌరులతో కూడిన విమానం భారత్‌కు చేరిన విషయం తెలిసిందే. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తీవ్రంగానే ఉన్నాయని.. ఈ క్రమంలో భారత ప్రభుత్వం సకాలంలో చర్యలు తీసుకుందని.. పౌరుల భద్రతకు పెద్దపీట వేసి భారతీయులను సురక్షితంగా తీసుకువచ్చేందుకు 'ఆపరేషన్ సింధు' మిషన్ చేపట్టినట్లు విదేశాంగ మంత్రిత్వశాఖ తెలిపింది. ఇరాన్ నుంచి పౌరులను తరలించడం సవాల్‌తో కూడుకున్న పని అని.. దీన్ని భారత ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించిందని చెప్పింది.

## మహిళలకు పెన్షన్ పెంపు.. జూలై నుంచే అమలు




బీహార్‌లో మహిళలకు సామాజిక పెన్షన్‌ను పెంచారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి సర్కారు పెన్షన్‌ల పెంపు నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రూ.400 గా ఉన్న పెన్షన్‌ను ఇప్పుడు రూ.1100 లకు పెంచారు. పెరిగిన పెన్షన్ జూలై నెల నుంచే అమలులోకి వస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ విషయాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సామాజిక భద్రతా పెన్షన్ పథకం కింద వృద్ధ మహిళలు, వికలాంగ మహిళలు, వితంతు మహిళలకు నెలనెలా ఇచ్చే పెన్షన్‌ను రూ.400 నుంచి రూ.1100 కు పెంచుతున్నామని తెలియజేస్తున్నందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని నితీశ్‌కుమార్ పేర్కొన్నారు. అర్హులందరూ జూలై నుంచే పెరిగిన పెన్షన్ అందుకుంటారని సీఎం తెలిపారు. అర్హులందరి బ్యాంకు ఖాతాల్లో జూలై 10న పెన్షన్ డబ్బులు పడుతాయని తాను హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. ఈ పెన్షన్‌ల పెంపుతో రాష్ట్రంలోని 1,09,69,255 మంది లబ్ధిదారులకు మేలు జరుగనుందని సీఎం నితీశ్ కుమార్ వెల్లడించారు.

## 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు.

**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా భవిష్యత్తులో దేశంలో ఏ ఉగ్రదాడి జరిగినా పాకిస్థాన్ అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జమ్మూకశ్మీర్‌లోని ఉదంపూర్‌లో ఆయన యోగాసనాలు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. పాక్ ఇలాగే ఉగ్రవాదానికి మద్దతిస్తూ ఉంటే.. అందుకు ఆ దేశం అత్యంత దారుణమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏ చర్య తీసుకోవడానికైనా మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొన్నారు. 2016లోని సర్జికల్ స్ట్రైక్, 2019లోని వైమానిక దాడులకు కొనసాగింపే ఆపరేషన్ సిందూర్ అని ఆయన పేర్కొన్నారు. తమ 'థౌజండ్ కట్' పాలసీ పనిచేయదని ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు అర్థమైందన్నారు. పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. అందులోభాగంగా పాక్‌లోని ఉగ్రస్థావరాలపై అత్యంత కచ్చితత్వంతో దాడి చేసి వాటిని ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. భారత్ దాడులకు వణికిపోయిన పాక్ చివరకు కాళ్లబేరానికి వచ్చింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేయాలనే లక్ష్యం నెరవేరడంతో కాల్పుల విరమణకు భారత్ సైతం అంగీకరించింది.

## రూ.500 లంచం తీసుకున్నందుకు పదేళ్ల తర్వాత జైలు



**దొడ్డబళ్లాపురం(కర్ణాటక):** రూ.500 లంచం తీసుకున్న పాపానికి రిటైర్డ్ అయిన 10 సంవత్సరాలకు ఒక విలేజ్ అకౌంటెంట్‌కు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. ఈ సంఘటన బెళగావిలో చోటుచేసుకుంది. నాగేశ్ శివంగేకర్ 30 సంవత్సరాల క్రితం విధుల్లో ఉన్న సమయంలో బెళగావి తాలూకా కడోలి గ్రామానికి చెందిన లక్ష్మణ్ ఓ పని కోసం నాగేశ్‌ను ఆశ్రయించగా రూ.500 లంచం డిమాండ్ చేశాడు. దీంతో లక్ష్మణ్ లోకాయుక్తకు ఫిర్యాదు చేశాడు. పథకం ప్రకారం లోకాయుక్త పోలీసులు దాడి చేసి నాగేశ్‌ను అరెస్టు చేశారు. 2006లో నాగేశ్‌కు కోర్టు రూ.వెయ్యి జరిమానా, ఏడాది జైలు శిక్ష విధించింది. తర్వాత ధార్వాడ హైకోర్టును ఆశ్రయించగా శిక్షను రద్దు చేసింది. అయితే అప్పటికే నాగేశ్ రిటైర్ య్యారు. అయితే లోకాయుక్త సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లింది. నాగేశ్‌కు పది సంవత్సరాల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఆయన్ను బెళగావి హిండలగా జైలుకు తరలించారు. కాగా ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతి చెంది 5ఏళ్లు కావడం గమనార్హం.

## బిజినెస్

### ఇక అన్ని ద్విచక్ర వాహనాలకు ఎబిఎస్ సిస్టమ్



ఎబిఎస్ అమర్చడం వల్ల ద్విచక్ర వాహనాల ధర పెరుగుతుంది. చిన్న బైక్‌లు, స్కూటర్ల ధర రూ. 2,500 నుండి రూ. 5,000 వరకు పెరగవచ్చు. గత సంవత్సరం (2024-25), 92.6 లక్షల మోటార్‌సైకిళ్లు, 68.5 లక్షల స్కూటర్లు అమ్ముడయ్యాయి. భారత ప్రభుత్వం వచ్చే ఏడాది నుండి అన్ని ద్విచక్ర వాహనాలలో (మోటార్ సైకిళ్ళు, స్కూటర్లు) యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఏర్పాటును తప్పనిసరి చేయబోతోంది. ప్రభుత్వం త్వరలో ఈ విషయంలో నోటిఫికేషన్ జారీ చేయవచ్చు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, తద్వారా ద్విచక్ర వాహన డ్రైవర్ల భద్రతను పెంచడానికి ఈ నిబంధనను రూపొందిస్తున్నారు. ఇటి నివేదిక ప్రకారం.. ప్రస్తుతం ఈ నియమం 150సిసి కంటే ఎక్కువ సామర్థ్యం ఉన్న బైక్‌లపై మాత్రమే వర్తిస్తుంది. ఇప్పుడు ఇది అన్ని ద్విచక్ర వాహనాలకు, ముఖ్యంగా చిన్న, చౌక మోడళ్లకు కూడా వర్తిస్తుంది. భారతదేశంలో విక్రయించే దాదాపు 75% ద్విచక్ర వాహనాలు చిన్న ఇంజిన్‌లను కలిగి ఉంటాయి (75సిసి నుండి 125సిసి). ఎబిఎస్ అనేది ఆకస్మిక బ్రేకింగ్ వేసినప్పుడు చక్రాలు లాక్ అవ్వకుండా నిరోధించే సాంకేతికత. ఇది వాహనం జారిపోకుండా నిరోధిస్తుంది. అలాగే డ్రైవర్ వాహనాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. వాహనం స్కిడ్ కాకుండా నివారిస్తుంది. ఇది ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 2022 సంవత్సరంలో భారతదేశంలో జరిగిన 1,51,997 రోడ్డు ప్రమాదాలలో దాదాపు 20% ద్విచక్ర వాహనాలకు సంబంధించినవి.

### ఇక ఇలా చేయకుంటే సిమ్‌కార్డు పొందలేరు!



భారత ప్రభుత్వం ఇటీవల ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. మొబైల్ నంబర్లు, వ్యాపార కాల్‌లకు కెవైసి ని తప్పనిసరి చేసింది. టెలికాం రంగంలో పారదర్శకత, భద్రత, చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం ప్రకారం, ఇప్పుడు ప్రీపెయిడ్ లేదా పోస్ట్‌పెయిడ్ అయినా అన్ని మొబైల్ నంబర్‌లకు కెవైసి ప్రక్రియ తప్పనిసరి అవుతుంది. గతంలో ప్రీపెయిడ్ వినియోగదారులకు కేవైసీ సౌలభ్యం ఉండేది. ఇక్కడ వారు పూర్తి కేవైసీ లేకుండా కూడా సిమ్ కార్డులను పొందవచ్చు. కానీ ఇప్పుడు అలా కుదరదు. కొత్త మార్గదర్శకాల ప్రకారం, వినియోగదారులు వారి గుర్తింపు, చిరునామా రుజువుతో కేవైసీని పూర్తి చేయాలి. ఈ ప్రక్రియను ఆఫ్‌లైన్‌లో (టెలికాం స్టోర్లలో) లేదా ఆన్‌లైన్‌లో (టెలికాం కంపెనీల వెబ్‌సైట్‌లు లేదా యాప్‌ల ద్వారా) పూర్తి చేయవచ్చు. భద్రత, పారదర్శకతను పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కేవైసీ లేకుంటే ఉగ్రవాద నిధులు, మనీ లాండరింగ్, మోసం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అణిచివేస్తుంది. దీనితో పాటు, అన్ని మొబైల్ నంబర్లు నమోదిత వినియోగదారులకు అనుసంధానించబడి ఉన్నాయని నిర్ధారిస్తుంది. దీనివల్ల అత్యవసర సేవలు, ప్రభుత్వ పథకాలను సులభంగా యాక్సెస్ చేయవచ్చు. కొత్త విధానం వల్ల అతిపెద్ద ప్రభావం ప్రీపెయిడ్ వినియోగదారులపై ఉంటుంది. వారు ఇకపై కేవైసీ లేకుండా సిమ్ కార్డులను పొందలేరు. ఈ ప్రక్రియ కొంచెం తక్కువ సౌకర్యవంతంగా ఉంటుంది. కానీ దీర్ఘకాలంలో ఇది భద్రత, నమ్మకాన్ని పెంచుతుంది. ఇప్పటికే కెవైసి పూర్తి చేసిన పోస్ట్‌పెయిడ్ వినియోగదారులకు ఇబ్బంది ఉండదు. అయితే, వారు ఎప్పటికప్పుడు కేవైసీ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. కెవైసి ఎలా చేయాలి? కేవైసీని పూర్తి చేయడానికి సిమ్ కార్డు దారులు గుర్తింపు రుజువు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, ఓటరు ఐడి వంటివి) అందించాల్సి ఉంటుంది.

# ఎయిర్ ఇండియాను వెంటాడుతున్న ప్రమాదాలు

గత కొన్ని రోజులుగా ఎయిర్ ఇండియా విమానాలు వరుస ప్రమాదాలను చవి చూస్తున్నాయి. తాజాగా ఎయిర్ ఇండియా విమానం ఇూ× 2470 ఒక పక్షితో ఢీకొట్టింది. దీంతో విమానాన్ని పూణేలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఆ తర్వాత ఈ విషయం బయటపడింది. ఇందుకు సంబంధించి, జూన్ 20న పూణే నుండి ఢిల్లీకి ఎగురుతున్న ఎఐ 2470 విమానం పక్షి ఢీకొనడం వల్ల రద్దు చేయడం జరిగిందని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఇన్‌కమింగ్ విమానం పూణేలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత ఇది బయటపడింది. దర్యాప్తు కోసం విమానాన్ని నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులను ఢిల్లీకి తీసుకెళ్లడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. మరోవైపు తనిఖీల నేపథ్యంలో ఎయిర్ ఇండియా జూన్ 21 మరియు జూలై 15 మధ్య 16 అంతర్జాతీయ విమాన మార్గాల్లో విమానాలను తగ్గిస్తున్నట్లు తెలిపింది. ఈ సమయంలో, 3 విదేశీ మార్గాల్లో విమానాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తర్వాత, ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా పేర్కొంది. ఈ లక్ష్యం ప్రోగ్రామ్ స్థిరత్వాన్ని పునరుద్ధరించడమేనని ఎయిర్‌లైన్ తెలిపింది. అలాగే, ప్రయాణీకులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించాలని నిర్ణయించింది. శుక్రవారం నాడు ఎయిర్ ఇండియా 8 విమానాలను రద్దు చేసింది. వీటిలో 4 అంతర్జాతీయ, 4 దేశీయ విమానాలు ఉన్నాయి. నిర్వహణ, కార్యాచరణ కారణాల వల్ల విమానాలను రద్దు చేసినట్లు ఎయిర్‌లైన్



పేర్కొంది. ఈ విషయంలో అధికారిక ప్రకటనలో ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని పేర్కొంది. వీలైనంత త్వరగా తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయాణీకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రయాణీకులకు రద్దు, పూర్తి వాపసు లేదా రీషెడ్యూల్ సౌకర్యం కల్పించారు. గతంలో, వైడ్-బాడీ విమానాలతో నడిచే విమానాలను తాత్కాలికంగా 15 శాతం తగ్గిస్తున్నట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. ఈ తగ్గింపు జూలై 21 నుండి 15 వరకు కొనసాగుతుంది. ఢిల్లీ-నైరోబి, అమృత్‌సర్-లండన్ (గాట్విక్), గోవా (మోపా)-లండన్ (గాట్విక్) సర్వీసులు జూలై 15 వరకు నిలిపివేయడం జరిగింది. ఉత్తర అమెరికా, యూరప్, ఆస్ట్రేలియా, తూర్పు ప్రాంతాల నగరాలను అనుసంధానించే 16 అంతర్జాతీయ మార్గాల్లో విమానాలు తగ్గించింది.

## అబ్బురపరిచేలా ఎన్ఐఎటి శిక్షణ పొందిన విద్యార్థుల ప్రతిభ

ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్న ఎన్ఐఎటి ఫస్ట్ ఇయర్ విద్యార్థుల బృందం, జాతీయ స్థాయిలో జరిగిన 'ది మ్యాట్రిక్స్ ప్రోటోకాల్' ఏఐ హ్యాకథాన్ ఫైనల్ రౌండ్ కి ఎంపికైన టాప్-10 టీమ్స్ లో ఒకటిగా నిలిచింది. ఈ 48 గంటల ఫిన్టెక్ ఇన్నోవేషన్ స్ప్రింట్ ను భారతదేశంలోనే అగ్రస్థానంలో ఉన్న పియర్-టు-పియర్ లెండింగ్ ప్లాట్‌ఫారమ్ లెన్డెన్ ఆధ్వర్యంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో జూన్ 13. నుంచి 15 వరకు ముంబయిలో నిర్వహించారు. ఈ పోటీలో భాగంగా పాల్గొన్నవారు, నిత్య ఆదాయం లేని వ్యక్తులకోసం ఏఐ ఆధారిత క్రెడిట్ స్కోరింగ్ మోడల్స్ రూపొందించాల్సిన ఛాలెంజ్ ఎదుర్కున్నారు. ఇది ప్రస్తుత ఫిన్టెక్ రంగంలో ఒక పెద్ద సమస్యగా పరిగణించబడుతోంది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్కు భారతదేశం నలుమూలల నుంచే కాదు, ఆస్ట్రేలియా, బ్రెజిల్, జర్మనీ, నేపాల్, పెరూ, సౌదీ అరేబియా లాంటి దేశాల నుంచి కలిపి మొత్తం 1,800 మందికి పైగా పాల్గొన్నారు. ఆన్లైన్ రౌండ్ చాలా కఠినంగా ఉండటంతో, చివరికి టాప్ 150 సమస్య పరిష్కర్తలకు ముంబయిలో జరిగే ఆఫ్లైన్ ఫైనల్లు ఎంపిక చేశారు. వీరిలో ఐఐటీలు, ఎన్ ఐటీ లు, ఐఐఎంలు, ఐఎస్ ఐ లాంటి అగ్ర



విద్యాసంస్థల విద్యార్థులతో పాటు, కాగ్నిజెంట్, మోర్గాన్ స్టాన్లీ, మహీంద్రా, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, ఆదిత్య బిర్లా క్యాపిటల్, ఈఎక్సెల్, వొడాఫోన్ ఐడియా, ఒరాకిల్, జేపీ మోర్గాన్ చేస్, ఎంఎల్ ఎక్సెర్ట్స్ ఏఐ, లాంటి దిగ్గజ సంస్థల టెక్నాలజీ నిపుణులు కూడా ఉన్నారు. ఇండస్ట్రీ రెడీ శిక్షణ పొందుతున్న ఎన్ఐఎటి విద్యార్థులు జాతీయ ఫిన్టెక్ హ్యాకథాన్లో తొలిసారిగా పాల్గొన్నారు. కానీ ఆ మొదటిప్రయత్నమే గొప్ప విజయాన్ని అందించింది. అనుభవజ్ఞులైన ప్రొఫెషనల్స్, ఫ్రీలాన్స్ వలపర్లు, స్టార్టప్ ఫౌండర్ల తో పోటీపడి టాప్-10లో చోటు దక్కించుకున్నారు. ఎన్ఐఎటి ఫ్యాకల్టీ, అలుమ్నీ మెంటర్ల మార్గదర్శకత్వంలో విద్యార్థులు స్థిరమైన ఆదాయం లేని వ్యక్తుల కోసం వారి ఆదాయాన్ని అంచనా వేసే ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మోడల్ తయారు చేశారు. ఇది వారికి రీపేమెంట్ క్రెడిట్ స్కోర్ను జెనరేట్ చేస్తుంది. ఈ సిస్టమ్ ఆధారంగా బ్యాంకులు, సంస్థలు త్వరగా నిర్ణయాలు తీసుకోగలుగుతాయి. "జాతీయ హ్యాకథాన్లో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లకు అసలు అవకాశం ఉంటుందా? అనేదే మాకు మొదట్లో సందేహంగా అనిపించింది. కానీ ఫైనల్ డెమో జరిగే సమయానికి ఇండస్ట్రీ మెంటర్లు మా కోడ్ అడగడం మాకు చాలా చూడాలని కాన్ఫిడెన్స్ ఇచ్చింది," అంటున్నారు ఫస్ట్ ఇయర్ విద్యార్థి వేగా దర్శ.

# భారీ స్కోర్ దిశగా భారత్.. రెండోరోజు లంచ్ సమయానికి స్కోర్ 454/7

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా భారీ స్కోర్ దిశగా సాగుతున్నది. రెండోరోజు తొలి సెషన్‌లో నాలుగు వికెట్లు నష్టపోయింది. లంచ్ బ్రేక్ సమయానికి భారత్ ఏడు వికెట్ల నష్టానికి 454 పరుగులు చేసింది. ప్రస్తుతం రవీంద్ర జడేజా రెండు పరుగులతో క్రీజులో ఉన్నాడు. తొలి రోజు మూడు వికెట్ల నష్టానికి 359 పరుగులు చేసిన విషయం తెలిసిందే. రెండోరోజు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్ బ్యాటింగ్ కొనసాగించారు. తొలిరోజు హాఫ్ సెంచరీ చేసిన పంత్.. రెండోరోజు తన కెరియర్‌లో ఏడో సెంచరీ చేశాడు. ఆ తర్వాత షోయబ్ బషీర్ బౌలింగ్‌లో కెప్టెన్ గిల్ అవుటయ్యాడు. దాంతో వీరిద్దరి భాగస్వామ్యానికి తెరపడింది. గిల్ అవుట్ అయ్యాక కరుణ్ నాయర్ సైతం ఎక్కువసేపు క్రీజులో నిలువ లేకపోయాడు. చాలా రోజుల తర్వాత మళ్లీ టీమిండియాలోకి వచ్చిన నాయర్.. ఖాతా తెరువకుండానే పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఆ తర్వాత పంత్ కూడా టంగ్ బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోయాడు. ఆ తర్వాత స్టోక్స్ శార్దూల్ ఠాకూర్‌ను అవుట్ చేశాడు. శర్దూల్ అవుట్ తర్వాత అంపైర్లు లంచ్ బ్రేక్ ప్రకటించారు. ఇప్పటి వరకు భారత బ్యాట్స్‌మెన్‌లలో జైస్వాల్ (101), కేఎల్ రాహుల్ (42), శుభ్‌మన్ గిల్ (147), రిషబ్



పంత్ (134) పరుగులు చేయగా.. సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ ఇద్దరూ డకౌట్ అయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో బెన్ స్టోక్స్‌కు నాలుగు వికెట్లు దక్కగా.. బ్రైడన్ కార్సే, జోష్ టంగ్, షోయబ్ బషీర్‌కు తలో వికెట్ దక్కింది.

## స్పోర్ట్స్

### యశస్వీ జోరుకు బ్రాడ్‌మన్ రికార్డు బద్దలు.. ధోనీని వెనక్కినెట్టిన పంత్..!



ఇంగ్లండ్ పర్యటనలో రెచ్చిపోయి ఆడుతున్న భారత యువ క్రికెటర్లు రికార్డులు బద్దలు కొడుతున్నారు. హెడింగ్లే టెస్టులో శతకంతో విజృంభించిన యశస్వీ జైస్వాల్ తన బ్యాట్ పవర్ చూపిస్తూ మరోసారి ఇంగ్లండ్‌పై తన ఆధిపత్యాన్ని చెలాయించాడు. ఈ ఏడాది ఆరంభంలో ఆ జట్టుపై విశాఖ టెస్టులోడబుల్ సెంచరీ బాదిన అతడు.. ఈసారి వాళ్ల గడ్డపైనే వంద కొట్టి లెజెండ్ సర్ డాన్ బ్రాడ్‌మన్ రికార్డును బ్రేక్ చేశాడు. ఇదే మ్యాచ్‌లోఅర్ధశతకంతో చెలరేగిన వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ దిగ్గజ ఆటగాడు ఎంఎస్ ధోనీని వెనక్కి నెట్టేశాడు. తొలి రోజు నాటౌట్‌గా నిలిచిన అతడు సేనా దేశాల(దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా)పై అత్యధిక సగటుతో మహీ రికార్డు బద్దలు కొట్టాడు. సీనియర్ల వీడ్కోలుతో నవశకం మొదలైన ఇంగ్లండ్ పర్యటనలో యశస్వీ జైస్వాల్ తన ఫుట్‌వర్క్, టెక్నిక్‌తో క్రీజులో పాతుకుపోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 101 రన్స్ బాదిన ఈ యంగ్‌స్టర్ స్టోక్స్ సేనపై10 ఇన్నింగ్స్‌లో 813 పరుగులు సాధించాడు. ప్రస్తుతానికి అతడి సగటు 90.33 గా ఉంది. తద్వారా అత్యధిక సగటుతో ఆసీస్ దిగ్గజాన్ని దాటేశాడు యశస్వీ. 63 ఇన్నింగ్స్‌ల్లో ఇంగ్లండ్‌పై 5,028 రన్స్ చేసిన బ్రాడ్‌మన్ సగటు 89.78 మాత్రమే. దాంతో, ఇంగ్లండ్‌పై అత్యుత్తమ సగటు కలిగిన బ్యాటర్‌గా యశస్వీ సరికొత్త రికార్డు లిఖించాడు. లంచ్ తర్వాత యశస్వీ ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన రిషభ్ పంత్ తనమార్క్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(127 నాటౌట్) సెంచరీ కొట్టాక రెచ్చిపోయిన పంత్.. వోక్స్, టంగ్ ఓవర్లలో బౌండరీలతో విజృంభించాడు. ఆట ముగిసే సరికి 65 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ఈ డాషింగ్ బ్యాటర్ సేనా దేశాలపై 38.80 సగటు నమోదు చేశాడు. విదేశీ పిచ్‌లపై చెలరేగిపోయే పంత్.. ఈ దేశాలపై 27 మ్యాచుల్లో నాలుగు సెంచరీలు, ఆరు అర్ధ శతకాలు సాధించాడు. హెడింగ్లేలో గిల్, యశస్వీ సెంచరీలు.. పంత్ ఫిఫ్టీతో తొలిరోజే 359 పరుగులు చేసింది టీమిండియా. ఈమైదానంలో 2002లో చివరిసారి గెలుపొందిన భారత జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది. రెండోరోజు కూడా గిల్, పంత్, నాయర్ దంచేస్తే మ్యాచ్‌పై పట్టుబిగించడం ఖాయం.

### ఎనిమిదేళ్ల తర్వాత ఛాన్స్.. కట్ చేస్తే!
## రీఎంట్రీ మ్యాచ్‌లో డకౌట్

టీమిండియా వెటరన్ ఆటగాడు కరుణ్ నాయర్ తన రీ ఎంట్రీలో తీవ్రనిరాశపరిచాడు. ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత భారత జట్టులోకి తిరిగొచ్చిన.. కరుణ్ నాయర్‌కు తన లభించిన అవకాశాన్నిసద్వినియోగం చేసుకోలేకపోయాడు. లీడ్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో కరుణ్ డకౌటయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నాయర్ నాలుగు బంతులు ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో ఓలీ పోప్ సంచలన క్యాచ్ అందుకోవడంతో నాయర్ డకౌట్ అవ్వాల్సి వచ్చింది. అంతకుముందు అరంగేట్ర ఆటగాడు సాయిసుదర్శన్ కూడా తన ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు.



# చక్కని ఆరోగ్యం

## పచ్చి టమోటాలు తింటున్నారా ?



టామోటాలు తినడం చాలా మందికి అలవాటు.. పుల్లగా, కొద్దిగా తియ్యగా ఉండటం తో చాలా మంది వీటిని తినడానికి ఇష్ట పడతారు. అందుకే ఈ మధ్య కూరల్లోకి కొనడం కన్నా తినడానికి ఎక్కువగా కొనేవాళ్లను నిపుణులు అంటున్నారు. టమోటాలను అలానే తీసుకున్నా కూడా మంచి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట.. అవేంటో ఒక్కసారి చుద్దాం.. టమాటోస్ లో విటమిన్ ఎ, సి, కె, బి 1, బి 3, బి 5, బి 6, బి 7 వంటి సహజ విటమిన్లు, ఖనిజాలు నిండి ఉంటాయి. ఇందులో ఫోలేట్, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, క్రోమియం, కోలిన్, జింక్, భాస్వరం కూడా పుష్కలంగా ఉంటాయి. టమోటా అంత శక్తి వంతమైన కాయలు. అందుకే అందానికి మంచి మెడిసిన్ అని చెప్పాలి. మరో ముఖ్యమైన విషయమేంటంటే తొక్క తో సహా వీటిని తినాలి. టమోటాల వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. టమోటాల్లోని లైకోపీన్ ముఖ ప్రక్షాళనగా పనిచేస్తుంది. మీ చర్మాన్ని రిఫ్రెష్ చేస్తుంది. ఈ టమోటాల లో ఎక్కువగా ఏ విటమిన్ ఉంటుంది. దీంతో జుట్టు ను బయుట ప్రపంచం నుంచి కాపాడుతుంది. దుమ్ము, దూళి నుంచి రక్షిస్తుంది. విటమిన్ కె, కాల్షియం, లైకోపీన్ ఎముకల ను సరిచేయడానికి, బలోపేతం చేయడానికి ఎముకల బరువును పెంచడానికి ఉపయోగపడుతుంది. ఈ టమోటాలు క్యాన్సర్, క్యాన్సర్ సంబంధిత వాటిని నిర్మూలించాడానికి ఉపయోగ పడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచడం లో ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. అందుకే టమోటాల ను తీసుకోవడం వల్ల కరోనా లాంటి రోగాలు కూడా రావని తెలుస్తుంది. అంతేకాదు, ఉదర సమస్యలను తగ్గిస్తుంది. దాంతో పాటుగా చర్మ సౌందర్యాన్ని మెరుగు పరుస్తుంది.. ఏదైనా మితంగా తింటే ఆరోగ్యం అనేది గుర్తుంచుకోవాలి.. మీరు కూడా టమోటాలను తినడం మొదలు పెట్టండి.. ఆరోగ్యాన్ని పెంచుకోండి.

## ఈ పండులో ఉన్న ఈ రహస్యం తెలిస్తే..

పియర్ పండును బేరి పండు అని కూడా పిలుస్తారు. ఈ పండు ఒక వైపు సన్నగా అండాకారం తోను మరొక వైపు లావుగా గోళాకారంతోను కన్నీటిబొట్టు ఆకారం వలె వుంటుంది. ఈ పండు తాజాగా ఉన్నప్పుడు మంచి రుచి,సువాసన కలిగి యుంటుంది. ఈ పండు యొక్క మధ్య భాగం చాలా మృదువుగా ఉంటుంది. ఈ పియర్ పండ్లతో జామ్‌లు, జెల్లీలు లేదా జ్యూస్, సలాడ్స్ తయారుచేస్తారు. ఈ పండు యొక్క పై భాగం ఆకుపచ్చగా, ఎర్రగా, పసుపుగా లేదా గోధుమ రంగు వర్ణంలో ఉంటుంది మరియు లోపల భాగం తెల్లగా ఉంటుంది. ఈ పండు యొక్క పైభాగం రుచి వగరుగాను, లోపలి గుజ్జు తీయ్యగా మరియు పుల్లగా కలగలిసిన రుచిని కలిగి వుంటుంది. ఈ పండులో నీటి శాతం 83 శాతం ఉంటుంది. పియర్ పండులో విటమిన్లు ఎ.బి. డి.ఇ. మరియు మినిరల్స్ పొటాషియం, ఫాస్పరస్, మరియు కాపర్,ఫైబర్ సమృద్ధిగా ఉన్నాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఈ పండులో చాలా తక్కువ మొత్తంలో ఐరన్ కూడా ఉంటుంది. ఈ పండ్లు సంవత్సరంలో ఒక్క సీజన్ లో మాత్రమే లభ్యం అవుతాయి.

ఈ పండు గురించి మనలో చాలా మందికి తెలియదు. ఈ పియర్ పండులో ఎన్నో శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇప్పుడు ఈ ప్రయోజనాల గురించి వివరంగా తెలుసుకుందాం. ఈ పండులో ఫైబర్ సమృద్ధిగా ఉండుట వలన జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా చేస్తుంది.అంతేకాక మధుమేహం ఉన్నవారు కూడా ఎటువంటి అనుమానం లేకుండా తినవచ్చు.పియర్స్ లో సోడియం ఉండదు, కొలెస్ట్రాల్ ఉండదు, ఫ్యాట్ ఉండదు, మరియు 190గ్రాముల పొటాషియం ఉంటుంది. పియర్స్ పండును వారంలో ఒక్కసారి తినాలి.



పియర్ పండులో యాంటీ క్యాన్సర్ గుణాలు సమృద్ధిగా ఉండుట వలన ఇవి శరీరంలో కార్సినోజెన్ సెల్స్ ను న్యూట్రలైజ్ చేస్తుంది. దాంతో కోలన్ బ్రెస్ట్ క్యాన్సర్ ను నివారిస్తుంది. ఈ పండులో మినరల్స్ అధికంగా ఉంటాయి. పియర్ లో ఉండే బోరాన్ కాలిష్యం శరీరం బాగా గ్రహించేలా చేస్తుంది. కాలిష్యం ఎముకల ఆరోగ్యానికి మరియు ఎముకల నిర్మాణానికి చాలా అవసరం. బోరాన్ మహిళల్లో ఈస్ట్రోజెన్ ప్రొడక్షన్ ను పెంచి మంత్లీ సైకిల్ ను మెరుగుపచడంలో హార్మోన్స్ ను క్రమబద్ధం చేస్తుంది.పియర్స్ లో ఉండే విటమిన్ సి మరియు విటమిన్ కె, ఇతర మినిరల్స్ ఉండుట వలన ఫ్రీ రాడికల్స్ మీద పోరాటం చేసి వృద్ధాప్య లక్షణాలు త్వరగా రాకుండా ఆలస్యం అయ్యేలా చేస్తుంది. అంతేకాక చర్మంలో కొల్లాజెన్ ను డ్యామేజ్ అవ్వకుండా కాపాడుతుంది.

## మామిడి పండ్లలో రారాజు కుంటి మామిడి..!

1,000 వాణిజ్య రకాలు సహా 1,500 రకాల మామిడి పండ్లు భారతదేశంలో కనిపిస్తాయి. భారతదేశంలో లభించే మామిడి పండ్లలో ప్రత్యేకత ఏంటంటే పేరు, రుచి భిన్నంగా ఉంటాయి. భారతదేశం ప్రతి సంవత్సరం 15 మిలియన్ టన్నుల మామిడిని ఉత్పత్తి చేస్తుంది. దేశంలో మామిడి పండ్లకు విపరీతమైన డిమాండ్ ఉంది కానీ విదేశాలలో కూడా భారతీయ మామిడి పండ్లకు మంచి డిమాండ్ ఉంటుంది. ప్రపంచంలోని 40 దేశాలకు భారతీయ మామిడి ఎగుమతి అవుతుంది. ఈ సందర్భంగా అరుదైన మామిడి గురించి ఈ రోజు తెలుసుకుందాం.దీనిపేరు లాంగ్రా మామిడి. దీనికి కుంటి మామిడి అని పేరు వచ్చింది. ఈ కథ సుమారు 300 సంవత్సరాల పురాతనమైనది. కుంటి మామిడి అద్భుతమైన రుచి కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. కానీ దాని పేరు ఎలా వచ్చింది బహుశా చాలా కొద్ది మందికి తెలుసు. లాంగ్డా మామిడి కథను ప్రారంభించే ముందు దాని సాగు ఉత్తరప్రదేశ్‌లోని బనారస్‌లో ప్రారంభమైందని తెలుసుకోవాలి.

బనారస్ లో ఉన్న శివుడి ఆలయంలో పూజారి ఉండేవాడు. అతడు కుంటివాడు. పూజారి వైకల్యం కారణంగా ప్రజలు అతనిని కుంటి పూజారి పేరుతో పిలుస్తారు. ఒకరోజు ఒక సన్యాసి ఆలయంలో ఉండటానికి వచ్చాడు. అతను అక్కడ రెండు మామిడి మొక్కలను నాటాడు. మొక్క ఒక చెట్టుగా పెరిగి పండ్లు ఇవ్వడం ప్రారంభించినప్పుడు దాని మొదటి ఫలం శివుడికి అర్పించాలని పూజారికి చెప్పాడు. ఇది కాకుండా సన్యాసి



ఈ చెట్టు ఫలాలను ఎవ్వరికి ఇవ్వొద్దని సూచిస్తాడు. చాలా సంవత్సరాల తరువాత చెట్టు పండ్లు ఇవ్వడం ప్రారంభించినప్పుడు పూజారి మొదట ఆ పండ్లను శివుడికి అర్పిస్తాడు. అయితే కొంతకాలం తర్వాత బనారస్ రాజు పూజారి నుంచి మామిడి పండ్లను తీసుకున్నాడు. సన్యాసి ఆ చెట్ల మామిడిని ఇతరులకు ఇవ్వడానికి నిరాకరించాడు. ఆలయం మామిడి రాజుకు చేరిన వెంటనే ఇది క్రమంగా బనారస్ అంతటా ప్రసిద్ధి చెందింది. ప్రజలు దీనిని పూజారి వైకల్యాన్ని చూసి కుంటి మామిడి అని పిలవడం ప్రారంభించారు. అప్పటి నుంచి ఈ మామిడి పేరు కుంటి మామిడిగా మారింది. భారతదేశంలో లాంగ్డా మామిడిని ప్రధానంగా ఉత్తర ప్రదేశ్‌లో పండిస్తారు.

## ఫోన్ వాడితే ఈ చర్మ సమస్యలు తప్పవు..



స్మార్ట్ ఫోన్స్ ఎక్కువగా వాడటం అనేది హెల్త్‌కి మంచిది కాదని తెలిసిన విషయమే. అయితే, ఈ వాడకం స్కిన్ హెల్త్‌కి కూడా అస్సలు మంచిది కాదు.ఇక ఎక్కువ సేపు స్మార్ట్ ఫోన్ వాడడం వల్ల తలనొప్పి, మెడనొప్పి, ఐసైట్ ప్రాబ్లమ్స్ వంటివే కాక యాక్నే, ముడతలు వంటి చర్మ సంబంధిత సమస్యలు కూడా తలెత్తుతాయి.ఇక స్మార్ట్ ఫోన్ వల్ల స్కిన్‌కి సంబంధించిన ఆ సమస్యలేమిటో తెలుసుకోండి. స్మార్ట్ ఫోన్ ఎక్కువగా వాడటం వల్ల డెర్మటైటిస్ వస్తుంది. అంటే మీ చేతులు మీ ఫేస్ డ్రైగా అయిపోయి, దురద పెడుతున్న ప్యాచెస్ వస్తాయి. ఇక అది మొబైల్ రేడియేషన్ వల్ల ఈ సమస్య వస్తుంది. ఇక మొబైల్ రేడియేషన్ అనేది అప్పటికే కొన్ని ఎలర్జీలతో సఫర్ అవుతున్న వారిలో యాంటిగెన్స్‌ని బాగా పెంచుతుంది. ఇక దీనికి మరో కారణం ఏంటంటే, స్మార్ట్ ఫోన్‌లో వాడే నికెల్, కోబాల్ట్. ఈ రెండు మెటల్స్ రేడియేషన్‌తో కలిసి మీ స్కిన్‌ని ఎర్రగా, దురద ఉండేలా బాధిస్తాయి. కాబట్టి స్మార్ట్ ఫోన్ వాడకం తగ్గించండి.

ఇక రాత్రి పడుకునేటప్పుడు లైట్ తీసేసిన తరువాత కూడా కొంతమంది సెల్ ఫోన్స్ వాడుతూ చాట్ చేస్తూ ఉంటారు.లేదా మరి ఏవైనా వీడియోలు చూస్తూ ఉంటారు.ఇక సరైన లైటింగ్ లేదు కాబట్టి, చిన్న ఫాంట్ చూస్తారు కాబట్టి అందుకే స్క్వింట్ చేసి చూడవలసి వస్తుంది.అందువల్ల నెమ్మదిగా కళ్ళ చుట్టూతా ముడతలు వచ్చేస్తాయి. మీ స్మార్ట్ ఫోన్‌లోనే మీరు ఎక్కువ వర్క్ చేసుకునేట్లైతే ఫాంట్స్ అనేవి పెద్దగా ఉంచుకోవడం మంచిది. ఇక చాలాసేపు ఎక్కువగా ఫోన్ మాట్లాడిన తరువాత ఫోన్ చాలా వేడిగా అయిపోతుంది. ఇక ఇలా జరగడం వల్ల మీ స్కిన్ లో మెలనిన్ ప్రొడక్షన్ అనేది ఎక్కువయిపోతుంది. ఇందువల్ల ఏమవుతుందంటే స్కిన్ టోన్ అనేది అన్‌ఈవెన్‌గా మారుతుంది.అందువల్ల ఫేస్ అంతా కూడా డార్క్ స్పాట్స్ అనేవి వస్తాయి.కాబట్టి వీలున్నంత వరకూ హ్యాండ్స్ ఫ్రీ ఆప్షన్ అనేది యూజ్ చేస్తే ఈ సమస్య నుండి త్వరగా తప్పించుకోవచ్చు.

## డయాబెటిస్ ఉన్నవారు గ్రీన్ టీ తాగితే ఏమి అవుతుందో తెలుసా?



డయాబెటిస్ వచ్చిందంటే జీవితకాలం మందులు వాడాల్సిందే అలాగే తీసుకునే ఆహారం విషయంలో కూడా చాలా జాగ్రత్తలు తీసుకోవాలి ఈరోజుల్లో వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ అంటే పది మందిలో 5 నుంచి ఆరుగురికి డయాబెటిస్ వచ్చేస్తోంది. డయాబెటిస్ వచ్చింది అంటే జీవన విధానాన్ని మార్చుకోవాలి. తీసుకునే ఆహారం విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. గ్రీన్ టీ లో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అందుకే మనలో చాలామంది గ్రీన్ టీ తాగుతూ ఉంటారు. గ్రీన్ టీ తాగడం వలన చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది అధిక బరువు సమస్య ఉన్న వారికి చాలా బాగా సహాయపడుతుంది అలాగే మెదడు చురుగ్గా పనిచేయడానికి కూడా సహాయం చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు ప్రతి రోజూ గ్రీన్ టీ తాగితే ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరిగి డయాబెటిస్ నియంత్రణలో ఉండేలా చేస్తుంది. అయితే గ్రీన్ టీ ఎక్కువగా తీసుకోకూడదు కేవలం రోజుకి ఒక కప్పు మాత్రమే తీసుకోవాలి.లిమిట్ గా తీసుకుంటేనే అన్ని రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

## తల్లీ పిల్లలకు అండగా...




ఆర్మాన్ అనే స్వచ్ఛంధ సంస్థ వ్యస్థాపకురాలు, ఛైర్పర్సన్ డాక్టర్ అపర్ణ హెగ్డే.. భారత ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రపంచంలోని ఆరోగ్య కార్యకర్తలకు అతిపెద్ద మొబైల్ ఆధారిత ప్రసూతి సందేశ కార్యక్రమం, శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈమె అంతర్జాతీయంగా ప్రఖ్యాత యూరోజీనాలజిస్ట్, పరిశోధకురాలు. ఆర్మాన్ సంస్థ తల్లులు, పిల్లల ఆరోగ్యం, ప్రసూతి సమయంలో మహిళలకు వచ్చే అనారోగ్యాలకు చికిత్స చేయడం, మరణాలు రేటు తగ్గించడంపై విశేష కృషి చేస్తుంది. ఆమె చేసిన సేవలకుగాను 2021 ఫార్చ్యున్ వరల్డ్‌లో 50 మంది విశిష్ట వ్యక్తులలో ఒకరిగా పేరు పొందారు. ఆరోగ్య సంరక్షణ, హెల్త్‌టెక్ ఈ రెండో ఆమె ప్రపంచం. కోవిడ్-19 విషకౌగిలిలో ప్రపంచం చిక్కుకున్నప్పుడు డాక్టర్ అపర్ణ నాయకత్వంలో ఆర్మాన్ సంస్థ మహిళలు పిల్లల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ కొన్ని కీలక కార్యక్రమాలు చేపట్టారు. ఈ ప్రయత్నమే డాక్టర్ అపర్ణను 2021 ఫార్చ్యున్ వరల్డ్‌లో 50 మంది గొప్ప నాయకుల జాబితాలో చేర్చడానికి దారితీసింది. ఈ జాబితాలో ఆమెది 15వ స్థానం. ఇది ప్రపంచవ్యాప్తంగా స్త్రీ, పురుష తేడా లేకుండా వ్యాపారం, ప్రభుత్వం, సేవ, కళల రంగాల నుండి విశేషమైన కృషి చేసిన వారి జాబితాను విడుదల చేస్తుంది."ఈ గౌరవం దక్కడానికి కారణం ఆర్మాన్ తల్లి-పిల్లల ఆరోగ్య సమస్యపై దృష్టి పెట్టడమే. గర్భిణీ స్త్రీలు, తల్లులు, పిల్లలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ సంస్థ స్థాపించబడింది" అంటున్నారు అపర్ణ. ఈమె ముంబైలోని సియోన్ ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఈ ఆలోచన మొదలయింది. అక్కడ ఆమె మొదట నివసించేవారు తర్వాత అధ్యాపకురాలయ్యారు. "విపరీతమైన ఆరోగ్య సమస్యల వల్ల తల్లులు, పిల్లలు తమ ప్రాణాలను ఎలా కోల్పోతున్నారో చాలా దగ్గరగా చూశాను. దీని పరిష్కారం మన చేతుల్లోనే వుంది" అని అపర్ణ అంటున్నారు. "నేను యుఎస్‌లో నా వైద్య శిక్షణ పూర్తి చేస్తున్నప్పుడే అర్మాన్ ప్రారంభించబడింది. ప్రపంచాన్ని మార్చాలంటే సమాజంలోకి వెళ్లి అట్టడుగు స్థాయిలో పని ప్రారంభించాల్సిన అవసరం ఉందని అప్పుడే నేను గ్రహించాను. మా లక్ష్యం తల్లి-పిల్లల మరణాలు మరియు అనారోగ్యాలను తగ్గించడమే" అంటున్నారు ఆమె.గ్రామీణ భారతంలోకి స్మార్ట్‌ఫోన్‌లు ప్రవేశించడంతో అర్మాన్ సాంకేతిక పరిజ్ఞానంతో అట్టడుగు వర్గాలకు చేరుకోవడానికి ప్రారంభించింది. లాభాపేక్షలేకుండా ప్రభుత్వ భాగస్వామ్యంతో, అతిపెద్ద మొబైల్ ఆధారిత ప్రసూతి సందేశ కార్యక్రమాన్ని, ప్రపంచంలోని ఆరోగ్య కార్యకర్తలకు అతిపెద్ద మొబైల్ ఆధారిత శిక్షణా కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఇప్పటి వరకు ఆర్మాన్ ఆరోగ్య కార్యక్రమాలు 24 మిలియన్ల మంది మహిళలు, పిల్లలకు చేరుకున్నాయి. దీనికోసం 17 రాష్ట్రాలలో 170,000 మందికి పైగా ఫ్రంట్‌లైన్ ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ గురించి అపర్ణ మాట్లాడుతూ "మా లక్ష్యం ప్రతి స్త్రీని శక్తివంతం చేయడం, ఆరోగ్య సమస్యలను పరిష్కారాలను రూపొందించడం. దీనికోసం అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడం ద్వారా ప్రతి బిడ్డను ఆరోగ్యంగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాం" అంటున్నారు.ప్రోగ్రామ్ ఐవీఆర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. దీన్ని హ్యాండ్‌సెట్, ఆడియో, వాయిస్ కాల్ ద్వారా ఉపయోగించవచ్చు. ఈ కోర్సు 33 నెలలు గర్భస్థ శిశువు నుండి రెండేండ్ల పిల్లల వయసు వరకు ఉంటుంది. "మేము తెలంగాణలో సమగ్రమైన కార్యక్రమాన్ని చేస్తున్నాం. ప్రతి కేడర్ స్థాయికి ప్రోటోకాల్లను సృష్టించడమే కాకుండా వారికి శిక్షణ ఇస్తున్నాం. సూపర్ స్పెషలిస్టులు, మెడికల్ ఆఫీసర్లు, నర్సులకు జూమ్ ద్వారా శిక్షణ ఇస్తున్నాం. వీడియోలు, ఇంటరాక్టివ్ క్విజ్‌లతో మల్టీమీడియా కంటెంట్‌తో నేర్చుకునే టెక్నాలజీ త్వరలో తీసుకురాబోతున్నాం. ఇది టెక్, టచ్‌ల కలయిక. ఇది అనుకూలమైన ఫలితాలను ఇచ్చింది. ఆమె జతచేస్తుంది" అంటున్నారు అపర్ణ.గ్రామీణ మహారాష్ట్రలో యుకేఏఐడీ చేత మద్దతు ఇవ్వబడిన క్లస్టర్ ట్రయల్‌లో, మహిళలకు సమాచారం ఇచ్చినప్పుడు వారు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం మాత్రమే కాదు.. వైద్యంపై వారికి అవగాహన కూడా పెరిగింది. ఇది ఆరోగ్యకరమైన ఫలితాలకు దారి తీసింది. మంచి బరువుతో పిల్లలు పుట్టే విధంగా ఇది ఉపయోగపడింది. గతంతో పోలిస్తే 20 శాతం పెరుగుదల ఉంది.ఆర్మాన్ సుమారు 300,000 మంది గర్భిణీ స్త్రీలు, తల్లులకు చేరుకుంది. అల్ట్రాసౌండ్ కోసం ఎక్కడికి వెళ్ళాలి, అంబులెన్స్ సౌకర్యం ఎలా పొందాలి, పని చేసే ఆసుపత్రుల సమాచారం గురించి ఈ కాలంలో 67,000 మంది మహిళలకు సమాచారం ఇచ్చింది. కరోనా సమయంలో అపర్ణ ముంబైలోని కామా హాస్పిటల్‌లో కోవిడ్- వార్డ్‌ను ఏర్పాటు చేయడంలో సహాయపడ్డారు. అక్కడ ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. ఇది నిరుపేద మహిళలు, పిల్లలకు సేవలందించిన మాతృ-పిల్లల ఆసుపత్రి. అపర్ణ ఆలోచనలు ఎప్పుడూ సైన్స్, సేవ పరిశోధనల చుట్టూనే తిరుగుతుంది. ఆమె తన రోజును తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభిస్తుంది. కొంత సమయం వ్యాయామం చేసిన తర్వాత, తన పరిశోధన, పఠనం, ఆర్మాన్ కోసం ఏం చేయాలో ఆలోచిస్తారు. కామా హాస్పిటల్‌లో ఉచితంగా సేవలను అందిస్తూ మధ్యలో సమావేశాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం తన ప్రైవేట్ ప్రాక్టీస్‌కు వెళతారు. సాయంత్రం మళ్ళీ ఆర్మాన్ కార్యక్రమాల కోసం సమావేశమైతే రాత్రి 11 గంటలకు ముగుస్తుంది. ఇది ఆమె రోజువారి దిన్యచర్య. టీకాల విషయంలో కూడా ఆమె ఎంతో ప్రచారం చేశారు. టీకాలు ఇవ్వాల్సిన అవసరం గురించి అనేక సార్లు ప్రస్తావించారు. వాటి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ఆమె తల్లీ-పిల్లల ఆరోగ్యం కోసం లోతైన కార్యక్రమాలను రూపొందించాలని చూస్తున్నారు. ప్రతి సంవత్సరం 15 మిలియన్ల మంది మహిళలు వారికి కావల్సిన వైద్య సమాచారాన్ని పొందగలరని ఆమె భావిస్తున్నారు.

## పిల్లలతో స్నేహం మంచిదే



ఉదయం లేచిన దగ్గరనుంచి పిల్లలు గట్టిగా అరవడం, ప్రతిదీ ఇతరుల మీద కంప్లయింట్ చేయడం చేస్తుంటారు. ఇది చాలా మామూలు విషయమే అని కొట్టిపారేయద్దు. పిల్లల గురించి కాస్త ఆలోచిస్తే వాటికి పరిష్కారం దొరుకుతుంది. పిల్లలంటేనే అల్లరి. వారికి ప్రతి చిన్న విషయం పెద్దగానే అనిపిస్తుంది. వారిది చాలా చిన్న ప్రపంచం. మనకు ఒక విషయం చాలా చిన్నదిగా అనిపించొచ్చు కానీ అది పిల్లలకు మహాద్భుతంగా ఉంటుంది. పిల్లల మానసిక స్థితులను ఆలోచించటంతో పాటు వారికి సమయం ఇవ్వటం పేరెంట్స్ చేయాల్సిన పని. అసలు పిల్లలు గట్టిగా అరవడం, కంప్లయింట్ ఇవ్వటం లాంటివి అమ్మానాన్న దగ్గరనుంచే నేర్చుకుంటారు. ఇంట్లో ప్రతిదీ పిల్లలు గమనిస్తుంటారనే విషయం పెద్దలు మర్చిపోకూడదు. అసలు సమస్య ఏంటో అడిగి తెలుసుకోవాలి. వారికి ధైర్యం చెప్పాలి. ఇలా కాదు... ఇలా ఉండాలని కరెక్ట్ చేయాలి. గట్టిగా అరవడం వల్ల ఇతరులు చెప్పేది అర్థం కాదని చెప్పాలి. అరిచేప్పుడు వీడియో తీసి చూపించి.. ఇలా అరిస్తే ఉపయోగం లేదని చెప్పాలి. పిల్లల వాయిస్ బావుందని మెచ్చుకుంటూనే.. గట్టిగా అరవడం మంచిదికాదని చెప్పాలి. దాని అర్థం పిల్లల మానసికబలాన్ని పెంచడమే. బిగ్గరగా అరుస్తూ. ఏడ్చే పిల్లలను అలా వదిలెయ్యకుండా వారికి ఏవైనా పజిల్స్ ఇవ్వాలి. కొన్ని యాక్టివిటీలు, టాస్కులు ఇవ్వాలి. గేమ్స్ ఆడించాలి. ఛాలెంజింగ్‌గా, స్పోర్టివ్‌గా ఉండేతత్వాన్ని వారికి మాటల్లో తెలియజేయాలి. గంటలపాటు టీవీ, వీడియోగేమ్స్‌తో కాలక్షేపం చేస్తుంటే వారికి మంచి, చెడు చెప్పాలి. క్రమశిక్షణ వారిలో అలవాటు చేయాలి. చెప్పినట్లు పిల్లలు చేస్తుంటే.. వారికి బహుమతులు ఇచ్చి ఆశ్చర్యపడేట్లు చేయాలి. పిల్లల్లో ఉండే మంచితనం, ప్రతిభకు కాంప్లిమెంట్స్ ఇవ్వాలి. వాళ్లతో మాట్లాడటం, వారితో స్నేహం చేయడం అంటే వాళ్ల ఎమోషన్స్ పంచుకోవటమే అని గుర్తుంచుకోవాలి.

## 131 రోజుల ముందే జననం.. వరల్డ్ రికార్డ్ సృష్టించిన బుడ్డోడు



అమెరికాకు చెందిన బెత్, రిక్ హచిన్సన్ దంపతులకు నెలలు నిండకముందే జన్మించి బతికిన శిశువుగా 'విలియం' గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించి చరిత్ర సృష్టించాడు. ప్రపంచంలో అత్యంత తక్కువ రోజులు కేవలం 21 వారాల రెండు రోజులకే పురుడుపోసుకున్న ఈ బాలుడు 2020 జూన్ 5న జన్మించాడు. అయితే నెలలు నిండని 'రిచర్డ్ స్కాట్ విలియం హచిన్సన్'ను వైద్యులు బతకడం కష్టమని తేల్చారు. కానీ మరణంతో పోరాడుతూనే, తన ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకుంటూ ఏడాది పూర్తి చేసుకున్న రిచర్డ్ మృత్యుంజయుడిగా నిలిచి ఫస్ట్ బర్త్‌డే కంప్లీట్ చేసుకున్నాడు. రిచర్డ్ స్కాట్ కేవలం 340 గ్రాముల బరువు.. 26 సెంటీ మీటర్ల పొడవుతో జన్మించాడు. అక్టోబర్‌లో డెలివరీ డేట్ ఇవ్వగా, తల్లి ఆరోగ్య సమస్యల కారణంగా 131 రోజుల ముందే ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీశారు. ఈ క్రమంలో గతంలో కెనడాలోని ఒట్టావాలో బ్రెండా, జేమ్స్ గిల్ దంపతులకు జన్మించిన(1987, మే 20) జేమ్స్ ఎల్గిన్ గిల్ పేరిట ఉన్న గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను రిచర్డ్ బద్దలు కొట్టాడు. జేమ్స్ తల్లి గర్భంలో 21 వారాల 5 రోజులు మాత్రమే ఉండగా, రిచర్డ్ అతడికి కంటే మూడు రోజుల ముందే పుట్టడంతో ప్రిమెచ్యూర్ రికార్డ్ బేబీగా నిలిచాడు. ఈ మేరకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారికంగా ఈ రికార్డ్‌ను గుర్తించింది.

'ఈ నిజాన్ని ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆశ్చర్యంగా ఉంది. మా బాబు పోరాటం నిజంగా ఓ అద్భుతం. దానికి మేము సంతోషంగా ఉన్నాం. ప్రిమెచ్యూర్ జననాల గురించి అవగాహన పెంచడానికి అతడి కథను షేర్ చేసుకోవడం చాలా ముఖ్యం'. 'సాధారణంగా ఓ బిడ్డ తల్లి గర్భం నుంచి బయటలకు రావడానికి 40 వారాల సమయం పడుతుంది. కాని రిచర్డ్ స్కాట్ నెలలు నిండకుండానే జన్మించడంతో అతడి తల్లిదండ్రులకు నియోనాటాలజీ బృందం తరఫున కౌన్సెలింగ్ ఇచ్చి ఆశలు వదిలివేసుకోమని చెప్పాం. ఒకవేళ రిచర్డ్ ఆరోగ్యం సహకరించినా.. తన జీవితంలో మొదటి కొన్ని వారాలు చాలా కష్టమవుతాయని మాకు తెలుసు. కానీ తను ప్రాణాలతో బయటపడతాడని మేము భావించాం. అతన్ని కంటికిరెప్పలా దాచుకున్న తల్లిదండ్రులకు, అందుకు సహకరించిన చిల్డ్రన్స్ మిన్నెసోటాలోని మొత్తం నియోనాటాలజీ బృందానికి నా అభినందనలు

# సినిమా



## ఆసక్తిరంగా "స:కుటుంబానాం" టీజర్

ఈ మధ్యకాలంలో కంటెంట్ ఉన్న సినిమాలు ఏ రేంజ్ లో ప్రేక్షకులని ఆకట్టుకుంటున్నాయో చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కూడా అలాంటి కోవలోకే వెళ్తుంది అని చెప్పచ్చు. ఫ్యామిలీ మ్యాన్ అనిపించుకుంటున్న కథానాయకుడు ఫ్యామిలీనీ హేట్ చేస్తూ కనిపించిన ఈ టీజర్ తో కథ తాలూకు కొత్తదనం చెప్పకనే చెప్పారు దర్శక రచయిత ఉదయ్ శర్మ. మణిశర్మ సంగీతం అందించిన ఈ సరికొత్త కుటుంబ కథా చిత్రంలో రాజేంద్రప్రసాద్, రామ్ కిరణ్, మేఘా ఆకాష్, బ్రహ్మానందం, సత్య, గిరి, భద్రం ముఖ్య తారాగణంగా.. ప్రేక్షకులని అలరించబోతున్నారు. ఈ చిత్ర టీజర్ విషయానికి వస్తే ఒక పక్క నుండి అర్జున్ రెడ్డి లాంటి వైబ్స్ కనిపిస్తూనే మరోపక్క కుటుంబ సమేతంగా చూసే చిత్రం అని అర్థమవుతుంది. టీజర్ లోని ప్రతి డైలాగ్, విజువల్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. అలాగే సత్య, బ్రహ్మానందం గారి హాస్యం చిత్రంలో బాగా పండుతుందని అనిపిస్తుంది. మేఘా ఆకాష్ మంచి క్యారెక్టర్ ప్లే చేసినట్లు అర్థమవుతుంది. రామ్ కిరణ్ ఈ చిత్రం ద్వారా ఇండస్ట్రీలో ఒక మార్క్ సృష్టిస్తారు నడిపించేలా తన ప్రెసెన్స్ %ం% పర్ఫార్మెన్స్ కనిపిస్తుంది. కుటుంబం విషయాలలో హీరో ఉద్దేశం అందరిలా సహజంగా ప్రేమగా కాకుండా కాస్త కొత్తగా ఉంటుందని ఈ చిత్ర టీజర్ అనిపిస్తుంది. టీజర్ లోని సంగీతం చాలా బాగుంది.



## కన్నప్పకు దారి దొరికేసింది

ఇంకో వారం రోజుల్లో విడుదల కాబోతున్న కన్నప్ప మంచు విష్ణుకి చాలా ప్రెస్టీజియస్ మూవీ. ప్రమోషన్ల పరంగా తన శక్తివంచన లేకుండా కష్టపడిన వైనం మీడియాలో కనిపిస్తోంది. దుబాయ్ కెళ్ళి మరీ ఈవెంట్ చేయడం ఎంత కమిట్ మెంట్ ఉందో తేటతెల్లం చేస్తోంది. హైదరాబాద్ లో జరగబోయే ప్రీ రిలీజ్ ఈవెంట్ తో దీన్ని పతాక స్థాయికి తీసుకెళ్లే ప్లాన్ లో ఉన్న విష్ణు దానికి ప్రభాస్ ని గెస్టుగా తీసుకొచ్చే ప్రయత్నాల్లో ఉన్నాడు. ఎంతవరకు సఫలీకృతమవుతాడో వేడుక జరిగే రోజే తెలియనుంది. అయితే ఇప్పుడు టాపిక్ ఇది కాదు. కుబేరకొస్తున్న స్పందన కన్నప్పకు కొత్త ఉత్సహాన్ని ఇచ్చేలా ఉంది.ఎందుకంటే గత కొన్ని వారాలుగా థియేటర్ల దగ్గర వాతావరణం చూసి బయ్యర్లు, నిర్మాతలు టెన్షన్ పడ్డారు. ప్రేక్షకులు సినిమాలు చూసే మూడ్ లో లేరని, ఇప్పట్లో మార్పు వచ్చేలా లేదని ఏవేవో విశ్లేషణలు చేసుకున్నారు. కొందరు ఏకంగా రివ్యూలే దెబ్బ కొడుతున్నాయని స్టేట్ మెంట్ ఇచ్చారు. అవన్నీ తప్పని కుబేర నిరూపించింది. రెగ్యులర్ మాస్ సినిమా కాకపోయినా జనం ఆదరిస్తున్న తీరు కళ్ళముందు కనిపిస్తోంది. ఏపీలోని ప్రధాన కేంద్రాల్లో 75 రూపాయల హైక్ ఇచ్చినా హౌస్ ఫుల్స్ పడటమే దానికి నిదర్శనం. పాజిటివ్ టాక్ వస్తే చాలు జనాలు మధ్యాన్నం షోల నుంచే పెరగడం ప్రారంభమవుతుందని ప్రూవ్ చేసింది. జూన్ 27న కన్నప్పకు కావాల్సింది ఇలాంటి టాకే. ప్రభాస్ ఇమేజ్ ఓపెనింగ్స్ తీసుకొచ్చినా తర్వాత లాంగ్ రన్ లో నిలబెట్టాల్సింది మాత్రం మంచు విష్ణునే. అది తెలిసే తన వంతుగా ఆడియన్స్ లోకి ఎక్కువ తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.

## రావిపూడి స్పీడుని పాఠంగా చదవాల్సిందే



మెగా 157ని దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న తీరు చూసి ఇండస్ట్రీ వర్గాలు ఆశ్చర్యపోతున్నాయి. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసి మూడో దానికి రంగం సిద్ధం చేస్తున్న ఈ మెట్రో స్పీడ్ డైరెక్టర్ అనుకున్న దానికన్నా చాలా ముందుగా గుమ్మడికాయ కొట్టేలా ఉన్నాడు. ఇటీవలే చిరంజీవి, నయనతార, క్యాథరిన్ త్రెస్సా, బుల్లిరాజు తదితరుల మీద కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు పూర్తి చేసిన రావిపూడి అసలైన భాగం కోసం రంగం సిద్ధం చేస్తున్నాడు. చిరు, వెంకటేష్ కాంబోలో వచ్చే సీన్లు, ఎపిసోడ్లకు వచ్చే నెల నుంచి శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలిసింది. డేట్లు ఫైనలయ్యాయి కానీ బయటికి రాలేదు.అతను తీసేవి కామెడీ కమర్షియల్ ఎంటర్ టైనర్లే కావొచ్చు. కానీ క్వాలిటీ తగ్గకుండా, వేగం మిస్ కాకుండా మైంటైన్ చేస్తున్న స్థిరత్వం ఖచ్చితంగా ఒక పాఠం లాంటిది. ప్యాన్ ఇండియా ట్రాప్ లో పడి సంవత్సరాల తరబడి విలువైన కాలాన్ని వృథా చేస్తున్న కొత్త దర్శకులు తన నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. 2023లో ఒక చిన్న సినిమాతో తొంభై కోట్ల గ్రాసర్ ఖాతాలో వేసుకున్న డెబ్యూ డైరెక్టర్ ఇప్పటిదాకా ఇంకో మూవీ మొదలుపెట్టలేదు. హిందీ రీమేక్ అంటూ టైం వేస్ట్ చేసుకున్నాడు. అంతకు ముందు కరోనా టైంలో జాతీయ అవార్డు సాధించిన కల్ట్ మూవీ తీసిన ఇంకో కుర్ర దర్శకుడు పద్దెనిమిది నెలల తర్వాత మెగా ఫోన్ పట్టుకున్నాడు. ఇంత గ్యాప్ లో చాలా సినిమాల్లో నటుడిగా కనిపించాడు తప్ప డైరెక్టర్ గా ఎలాంటి దూకుడు చూపించలేదు. మొన్నటి ఏడాది ఎమోషనల్ మూవీతో సూపర్ హిట్ కొట్టిన మరో సెన్సిటివ్ దర్శకుడు వేరే టయర్ 1 స్టార్ కోసం రెండేళ్లు ఎదురు చూసి తిరిగి తన డెబ్యూ హీరో దగ్గరికే చేరుకున్నాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ లిస్టుకు అంతం ఉండదు. అందుకే అనిల్ రావిపూడి టాలీవుడ్ లీగ్ లో చాలా స్పెషల్ గా నిలుస్తున్నాడు.

## నా కూతురి జోలికి వస్తే అస్సలు ఊరుకోను..

### కారుతో తొక్కించేస్తానంటూ కాజోల్ వార్నింగ్

అలనాటి అందాల ముద్దుగుమ్మ కాజోల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఎన్నో సినిమాలలో, కమర్షియల్ యాడ్స్ లో నటించి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. ఈమెకు బాలీవుడ్ తో పాటు టాలీవుడ్ లో కూడా విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఈ మధ్య కాజోల్ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. ప్రపంచంలోనే అత్యంత విస్తీర్ణం కలిగిన ఫిల్మ్ స్టూడియోగా గిన్నిస్ బుక్ అవార్డును అందుకున్న రామోజీ ఫిల్మ్ స్టూడియో లో తనకు నెగిటివ్ వైబ్స్ వచ్చాయని, అక్కడ దెయ్యాలు ఉన్నాయన్నట్లు రీసెంట్ గా చెప్పుకొచ్చింది. కొన్ని ప్రదేశాలు చాలా భయపెడతాయి, వెంటనే ఆ ప్రదేశం నుంచి బయటకు వచ్చేసి ఆ తరువాత ఎప్పుడు అక్కడకు వెళ్లాలనిపించదు. అందులో ఒకటి హైదరాబాద్ లో ఉన్న రామోజీ ఫిల్మ్ స్టూడియో అని కాజోల్ కామెంట్ చేసింది. దీనిపై నెట్టింట పలు రకాల కామెంట్స్ చేశారు. ఇక ఇదిలా ఉంటే తన కూతురిని ట్రోల్స్ చేసే వారికి తాజాగా సీరియస్ వార్నింగ్ ఇచ్చింది కాజోల్. నా కూతుర్ని విమర్శించే వాళ్ళు ఎవరూ కూడా నా కారు ముందుకు రావద్దు. ఒకవేళ వచ్చారే అనుకోండి.. నా కారుతో మిమ్మల్ని ఢీ కొట్టి మీ శరీరంపై నుండి నా కారుని పోనిస్తాను. సోషల్ మీడియాలో వెయ్యి మెసేజ్‌లు వస్తే అందులో 999 కామెంట్స్ తను అందంగా ఉంది, అమేజింగ్, ఇలాంటి కామెంట్స్ ఉంటాయి. కాని ఏదో ఒక్క కామెంట్ మాత్రం బ్యాడ్‌గా ఉంటుంది. అలా చెత్త వాగుడు వాగేవారు ఎందుకున్నారో అర్థం కాదు. అయినా నేను మంచి గురించే ఎక్కువగా పట్టించుకుంటాను. చెడుని లెక్క చేయను అని ఘాటు కామెంట్స్ చేసింది. కాగా, కాజోల్ బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ ని 1999 లో పెళ్లి చేసుకున్నారు. 2003లో వీరికి కూతురు నైసా జన్మించింది. 2010లో కుమారుడు యుగ్ పుట్టాడు. ప్రస్తుతం తన ఫ్యామిలీకి సమయం కేటాయిస్తూనే అడపాదడపా సినిమాలలో నటిస్తూ అలరిస్తుంది.



# జూలై నాటికి అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలి

**ఆయిల్ పామ్ పంట విస్తరణ కు కట్టుదిట్టమైన చర్యలు**

**రాబోయే 3.5 సంవత్సరాలలో శాచురేషన్ పద్దతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**

**ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించాలి**

**శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను వెంటనే ఇతర భవనాలకు తరలించాలి**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్, పంచాయతీ రాజ్, పని తీరు పై సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల**





కరీంనగర్, జూన్ 22(వుదయం ప్రతినిధి): ప్రతి ఒక్కరి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, హౌసింగ్, పంచాయతీ రాజ్ పని తీరు పై రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ %ు% పబ్లిక్ రిలేషన్స్) హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు కోయ శ్రీ హర్ష, సందీప్ కుమార్ ఝ, సత్య ప్రసాద్, పామేలా సత్పత్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరెందర్ రెడ్డి, ఎమ్మెల్యే లు గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్, మేడిపల్లి సత్యం, చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, డాక్టర్ సంజయ్ కుమార్, కవ్వంపల్లి సత్య నారాయణ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో వర్షా భావ పరిస్థితులు, క్రాప్ బుకింగ్, సాగు వివరాలు, విత్తనాలు, ఎరువుల లభ్యత, రైతు భరోసా, ఆయిల్ పామ్ సాగు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, గ్రౌండింగ్ జరిగిన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, బడి బాట, మధ్యాహ్న భోజనం, తదితర అంశాల ను ఉమ్మడి కరీంనగర్ జిల్లాల వారీగా సంబంధిత జిల్లా కలెక్టర్ లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, గత ఏడాదిన్నర కాలంగా గత పాలకుల హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అస్తవ్యస్త పరిస్థితులను సరి చేస్తూ ఆర్థికపరమైన వెసులుబాటు చేసుకొని పాలన సాగిస్తున్నామని అన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా పని చేయాలని అన్నారు. ప్రజలకు మేలైన పాలన అందించాలని, ఎక్కడా ఎటువంటి అవినీతి ఆస్కారం లేకుండా పాలన చేయాలని అన్నారు. జూలై వరకు అవసరమైన విత్తనాలు, ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. యూరియా వాడకం తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తక్కువ సరఫరా చేస్తుందని, అవసరమైన మేర మాత్రమే యూరియా వాడాలని, అధికంగా వాడటం వల్ల భూ సారం తగ్గిపోతుందని, భూమికి నష్టం జరుగుతుందని, దీని పై రైతులకు రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఆయిల్ పామ్ సాగు పై మరింత శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలకు మించి ఆయిల్ పామ్ విస్తరణ చేపట్టాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట చేతికి వచ్చిన రైతుల అనుభవాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేయాలని అన్నారు.హార్టికల్చర్ అధికారులతో పాటు వ్యవసాయ శాఖలోని ఏ.ఈ.ఓ, ఏ.ఓ లు కూడా లక్ష్యాలు నిర్దేశించుకోని పని చేయాలని మంత్రి ఆదేశించారు.నగరం పరిసర ప్రాంతాల్లో కూరగాయల సాగు పెద్ద ఎత్తున చేయాలని మంత్రి తెలిపారు.విద్యా శాఖ పట్ల జిల్లా కలెక్టర్ లు శ్రద్ధ వహించాలని, ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగ్గా మన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్య అందాలని, ప్రభుత్వ బడులలో విద్యార్థుల నమోదు పెంచాలని, మన ప్రభుత్వ పాఠశాలలో వస్తున్న మార్కులను ప్రజలకు వివరించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్%ు%బీ శాఖ, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని, ఎక్కడైనా శిథిలావస్తలో పాఠశాలలు ఉంటే వెంటనే అక్కడి నుంచి తరలించాలని, వర్షా కాలంలో ఎట్టి పరిస్థితుల్లో కొనసాగించవద్దని అన్నారు.ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సహాకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటామని, గతంలో జరిగిన అస్త్యవ్యస్థ పాలన ను సరిదిద్దాల్సిన అవసరం ప్రస్తుతం మన పై ఉందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రివ్యూ లకు జిల్లా అధికారులు మాత్రమే ఆహ్వానించాలని, కింది స్థాయిలో ఫీల్డ్ అధికారులను డిస్టర్బ్ చేయవద్దని అన్నారు. జిల్లాల పరిధి తగ్గిపోయిందని కలెక్టర్లు మరింత క్షేత్ర స్థాయిలో పనిచేసే అవకాశం లభించిందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, పాలనపై దృష్టి సారించి మంచి ఫలితాలను సాధించాలని అన్నారు.ఐటి పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాబోయే 3.5 సంవత్సరాల వ్యవధిలో సాచురేషన్ పద్ధతిలో నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. ఎమ్మెల్యేల దృష్టిలో ఉన్న నిరుపేదల జాబితాను కలెక్టర్ లకు అందిస్తే ఇందిరమ్మ కమిటీ లో ద్వారా స్క్రూటినీ చేయించి, అర్హులైన నిరు పేదలైతే పార్టీలకతీతంగా తప్పనిసరిగా మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరికంటే రెండింతల ఆదాయం వచ్చే పంటలను రైతులకు సూచించాలని, రైతులను ఒప్పిస్తూ కూరగాయల పంట విస్తరణ చేయాలని అన్నారు. కల్తీ విత్తనాలు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు.విద్యా, వైద్యం, వ్యవసాయం ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ పెంచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన శిక్షణ కూడా అందించడం జరుగుతుందని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, మౌలిక సదుపాయాల కల్పన పట్ల స్థానిక ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులతో కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలో రివ్యూ నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్ లో ఉన్న జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి అక్కడ పరిస్థితుల పై నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. లిమంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు పూర్తిస్థాయిలో కాకపోయినా తమకు ఉన్న పొలంలో కొంతమేర వరి నుంచి ఆయిల్ పామ్ వంటి పంటలకు విస్తరించాలని అన్నారు. మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, పెద్ద రైతులను గుర్తించి వారిచే ముందు కన్వెర్ట్ చేయాలని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక గుంట భూమి కూడా పడావు పడకుండా వ్యవసాయ సాగు జరగాలని అన్నారు. వరి మాత్రమే కాకుండా క్యాష్ క్రాప్స్, హార్టికల్చర్ పంటలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని అన్నారు. బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని అన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల మొదటి రోజులోనే పంపిణీ చేయాలని అన్నారు. రాజకీయాల కతీతంగా గ్రామం మొత్తం ఐక్యంగా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత పెంచేందుకు కృషి చేయాలని అన్నారు.పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని, ఎక్కడ అనర్హులకు ఇండ్లు రావద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నామని, పేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణాలు అందించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యేలా చూస్తున్నామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, మొదటి ఏడాది 62 వేల కోట్ల రూపాయల రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. ఎరువుల కొరత ఎక్కడా లేదని, ప్రతి మండలం వద్ద అవసరమైన స్టాక్ అందుబాటులో పెడ్తున్నామని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేశామని, రైతు భరోసా నిధులు కూడా రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయని అన్నారు. వేములవాడ లో సూరమ్మ ప్రాజెక్టు, శ్రీపాద నారాయణ పురం ప్రాజెక్టు అవసరమైన భూ సేకరణ చేసేందుకు నిధులు విడుదల చేయాలని అన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, భారత దేశం అవసరాల కోసం పెద్ద ఎత్తున ఎడిబుల్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నామని, దీనిని తగ్గించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ ప్రోత్సహించడం చాలా మంచి పరిణామమని అన్నారు. ప్రతి రైతుకు వరి పంట సాగు చేయడం వల్ల సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది, ఆయిల్ పామ్ పంటతో ఎంత ఆదాయం వస్తుందో స్పష్టంగా తేడా తెలిసేలా అధికారులు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. తాను వేసిన 48 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట నేడు చాలా బాగా దిగుబడి వస్తుందని అన్నారు.ఆయిల్ పామ్ సాగు కట్టింగ్ కు నైపుణ్య శిక్షణ పెంచాలని, ఆయిల్ పామ్ కంపెనీలను స్థానికంగా చిగురు మామిడిలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. కరీంనగర్ నగరంలో ఆర్%ు%బీ రోడ్లు గతంలో తుమ్మల హయాంలో బాగా అభివృద్ధి చెందాయని, కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేసి అప్పటి ముఖ్యమంత్రిని ఒప్పించిన ఘనత తుమ్మల నాగేశ్వరరావు కు చెందుతుందని అన్నారు.

గతంలో సీఎం స్పెషల్ ఫండ్ క్రింద 350 కోట్ల నిధులతో 120 రోడ్ల నిర్మాణ పనులు స్టార్ట్ చేశామని, గత ఏడాదిన్నర కాలంగా ఆ పనులు ఆగిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని, ఉమ్మడి కరీంనగర్ ఇంచార్జి మంత్రి వర్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆ రోడ్ల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కేబుల్ బ్రిడ్జి డైనమిక్ లైటింగ్ వ్యవస్థ పని తీరు పర్యవేక్షించాలని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ,. సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ తమ ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. లికోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లను పేదలకు త్వరితగతిన మంజూరు చేయాలని అన్నారు. మన విద్యార్థుల నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. మెట్టపల్లి హై స్కూల్ శిథిలావస్థలో ఉందని, పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం 80% పూర్తయిందని, దానిని వేగవంతంగా పూర్తి చేసి ఈ పిల్లలను ఆ భవనానికి తరలించాలని అన్నారు.


మెట్టపల్లి ప్రాంతంలో ఉర్దూ ప్రభుత్వ పాఠశాల పెండింగ్ పనులు త్వరగా పూర్తిచేయాలని కోరారు.లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయ సాగు పై గ్రామాలలో సదస్సులు పెట్టి అవసరమైన సలహాలు, సూచనలు ఆదర్శ రైతులు, శాస్త్రవేత్తల ద్వారా అవగాహన కల్పించామని అన్నారు. పంట మార్పిడి విధానం పట్ల విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో చాలా మంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పత్తి పంట తగ్గిపోతుందని, వరి సాగు విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో శాస్త్రవేత్తలను పంపి రైతులను చైతన్యవంతం చేయాలని, వివిధ రకాల పంటల సాగు, భూ సారం పెంచడం, తప్పుడు పద్దతుల వల్ల కలిగే నష్టాల పట్ల రెగ్యులర్ గా అవగాహన కల్పించాలని అన్నారు. లిరామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, తమ ప్రాంతంలో చేపట్టిన ఎత్తిపోతల పథకం పూర్తి చేయడం వల్ల అంతర్గం పాలకుర్తి మండలాలు తొలిసారి సాగునీరు వచ్చిందని అన్నారు. గతం కంటే రైతులకు రెండింతల పంట పండిస్తున్నారని, పూర్తి స్థాయిలో గానే మద్దతు ధరతో కొనుగోలు చేశామని, రైతులకు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ జరిగిందని అన్నారు. విద్యారంగంలో మంచి అభివృద్ధి పెద్దపల్లి జిల్లాలో జరుగుతుందని, పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన , నూతన ఉపాధ్యాయుల నియామకం జరిగిందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో పేదలకు ఇండ్ల పట్టాల పంపిణీ పై ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అన్నారు. సింగరేణి, ఎన్టిపిసి, ఆర్.ఎఫ్.సి.ఎల్ , కేశోరాం సిమెంట్ వంటి సంస్థల డి.ఎం.ఎఫ్.టి నిధులు జిల్లాకు రావడం లేదని అన్నారు.సింగరేణి, ఎన్టిపిసి యాజమాన్యాల ద్వారా రామగుండం మంథని ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు మౌలిక వస్తువుల కల్పన, అదనపు ఉపాధ్యాయుల ఏర్పాటు చేయాలని అన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, పాఠశాలలోని విద్యార్థులకు చదవడం రాయడం, సామాన్య గణితం వంటి విద్యా ప్రమాణాలు వచ్చే విధంగా చూడాలని అన్నారు.

లిచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, 9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం వల్ల రైతులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు క్రింద నారాయణ పురం రిజర్వాయర్ క్రింద 43 కోట్లు భూ సేకరణ కోసం పెండింగ్ ఉందని, వీటిని విడుదల చేస్తే చొప్పదండి, వేములవాడ ప్రాంతానికి ఉపయోగపడుతుందని అన్నారు.

చొప్పదండి ప్రాంతంలో ఉన్న చేనేత కార్మికుల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకోవాలని, గంగాధర మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతనంగా మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. నాణ్యతతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలలలో అందేలా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా ల అదనపు కలెక్టర్ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు,, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో రెండు కాళ్లు పోయిన ఆశావత్ బాలోజీ నీ పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ...



పర్వతగిరి,జూన్ 22(వుదయం ప్రతినిధి): వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు ఆదివారం పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు ఎన్ జీ తండాకు చెందిన ఆశావత్ బాలోజీ ఎలక్ట్రికల్ ఆర్మెన్ గా ట్రాన్స్ఫార్మర్ రిపేర్ చేస్తున్న క్రమంలో షాక్ గురై రెండు కాళ్లు చచ్చు పడిపోగా ఆదివారం అతన్ని హైదరాబాద్ సోమాజిగూడ హాస్పటల్ లో పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చినారు.

## రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్దే చంద్రబాబు ధ్యేయం

**తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కాని నర్సింలు.**




కోదాడ టౌన్ జూన్ 22(వుదయం) రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎక్కడున్నా బాగుండాలనే చంద్రబాబు కోరుకుంటారని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ మిత్రుడు జగన్మోహన్ రెడ్డి ప్రగతిభవన్ లో నాడు రాయలసీమను రతనాల సీమ గా చేసేందుకు గోదావరి నీళ్లు అవసరమని అన్నాడని నేడు అల్లుడు హరీష్ రావు బనకచర్ల ప్రాజెక్టు పట్ల అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. రెండు తెలుగు రాష్ట్రాలు చంద్రబాబు నాయుడుకి రెండు కళ్ళలాంటివాని తెలంగాణకు అన్యాయం చేసే పని చంద్రబాబు నాయుడు చేయబోరని అన్నారు. 2014 రాష్ట్ర విభజన అనంతరం జరిగిన ఎన్నికల్లో కూడా 15 మంది టిడిపి ఎమ్మెల్యేలను గెలిపించి ప్రజలు ఆదరించారని ఆంధ్ర తెలంగాణ ప్రాంతీయ విభేదాల వల్ల ఆంధ్ర పార్టీ అని ముద్ర వేయడం వల్ల పార్టీకి నష్టం జరిగిందన్నారు. ప్రాంతీయ విభేదాలు బలహీనపరిచిన ప్రజల్లో నేటికీ పార్టీ పట్ల విశ్వాసం ఉందన్నారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన 200 మంది కార్యకర్తలకు పార్టీ కండువలు కాపీ తెదేపాలోకి ఆహ్వానించారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అన్నారు. కోదాడ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి ముత్తినేని సైదేశ్వర రావు, కోదాడ నియోజకవర్గ పరిశీలకులు నాతాల రామిరెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ కృష్ణమాచారి, గుండ్లపల్లి ఆనంద్, మండవ వెంకటేశ్వర్లు, కోదాడ పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణ, భయ్యా నారాయణ, వేమూరి సత్యనారాయణ,

కోడె వాసు కీసర నాగయ్య, కొమ్మ గాని వెంకటేశ్వర్లు, కొల్లు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కోండ్రు పాపయ్య ఆకస్మిక మృతి

**మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను**



పాలేరు జూన్ 22(వుదయం ప్రతినిధి): తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భీమిరెడ్డి నరసింహారెడ్డి ల అనుచరుడు వెంకయ్య మృతి చెందడం జరిగింది అతని బృదేహాన్ని కొమ్ము శ్రీను సందర్శించి మృతదేహం పై ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు అనంతరం కొమ్ము శ్రీను మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం సాగిన రైతాంగ పోరాటంలో సుందరయ్య అనుచరుడుగా భీమ్ రెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ పుట్టిన దగ్గరి నుంచి ఎత్తిన ఎర్ర జెండా దించకుండా పనిచేసిన మహా నాయకుడని ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని ఆయన ఆశయాలు సాధించటం కోసం కార్యకర్తలందరూ ముందుకు కదిలి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎత్తిన ఎర్రజెండా దించకుండా చనిపోయేంతవరకు తన మృతదేహంపై ఎర్రజండా జెండాని కప్పటం ఆయన గొప్పతనానికి నిదర్శనం అని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలోఅతని కుమారులు బంధువులు,సిపిఎం మండల నాయకులు అంగిరేకుల నరసయ్య వర్షపొంగు వీరన్న అల్లి యశోద తుల్లూరి నాగేశ్వరరావు సిద్దుల వెంకన్న ఇందుర్తి కృష్ణారెడ్డి పాల్గొన్నారు

## పోషణ ఇలా పొందొచ్చు...!



జగిత్యాల జూన్ 22 (శ్రీనివాస్ వుదయం ప్రతినిధి) తమను తాము పోషించుకోలేని పరిస్థితులు ఉండి పోషించాల్సిన వ్యక్తులు నిర్లక్ష్యం వహించినప్పుడు భార్య తమ భర్త నుంచి తల్లిదండ్రులు తమ సంతానం నుంచి పిల్లలు వారి తండ్రి దగ్గర నుంచి భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) 2023 సెక్షన్ 144 ప్రకారం పోషణ (మనోవర్తి) పొందవచ్చునని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ తెలిపారు భర్త ఉండగా మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకున్న భార్య కారణం లేకుండా భర్తతో జీవించకుంటే ఇష్టపూర్వకంగా విడాకులు తీసుకున్నవారు అనర్హులు

దరఖాస్తు ఇలాలి..

సెక్షన్ 144 బీఎన్ఎస్ఎస్ ప్రకారం ఫ్యామిలీ కోర్టులో కానీ సంబంధించిన మేజిస్ట్రేట్ కోర్టులో కానీ న్యాయవాది సహాయంతో పిటిషన్ దాఖలు చేసుకోవాలి ఫిర్యాదు పరిశీలించిన న్యాయస్థానం అవసరమున్నవారికి తగిన పోషణ నిర్ణయించి నెలనెలా మనోవర్తి ఇవ్వాలిందిగా తీర్పు ఇవ్వొచ్చు తీర్పు అమలు చేయని వారికి జైలు శిక్ష విధించవచ్చు ఆర్థికావసరాల కోసం పోషణ కోరడం మహిళలు పిల్లలు తల్లిదండ్రులకు ఉన్న చట్టపరమైన హక్కు అని హరి అశోక్ కుమార్ సమాచారార్థం వివరించారు

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.